REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 21-3-40 గురువారము MADRAS, THURSDAY MARCH 21, 1940 { No. 308

314659

అమృతాంజనం ట్రేడు మార్కు ఉల్లంఘనము

29-1-1940 నేడిన నాగపూరు సెషన్సు జడ్జిగారొసగిన తీర్పునుండి:— "...అమృతాంజను తయారుచేయు నిందితుడను పండిత రామబహాదరుగారు, సివిలు కేసు విచారణ సమయమునందే, కొద్ది నూర్పులను (అనగా త్రేపునూర్కు పైభాగమున క్రిందిభాగమున సింహపు తలను చిత్రించుటను) గావించి, మందును తయారుచేయుటను బట్టి, వారి దురుద్దేశము స్పష్టమగుచున్నది. ఫిర్యాది తయారు చేయుచున్నమందు అని పామరులను నమ్మించి, వారిని మోసపుచ్చవలయునను ఉద్దేశముతో, నిందితుడు ఫిర్యాది మందుబుడ్లను పోలియుండునట్లు తన మందుబుడ్లను కూడ తయారుచేసెను. చట్టములవల్ల తనకు ముప్పువాటిల్లకుండునట్లు నిందితుడు అప్రాముఖ్యమగు నూర్పులను గావించెనని గాని అమృతాంజనమునకు యున్న పేరు వ్యాప్తివల్ల లాభము పొందుటకు అనుకూలమగు విధమునపోలిక యుండునట్లు తనజాగ్రత వహించెను. ఇండియను పీనలుకోడు 482 సెక్షను క్రింద వీరికి విధింపబడిన శిక్ష యుక్తమైనదే. క్రింది కోర్టువారు విధించిన జరిమాన కఠినముగనున్నదని అప్పీలుకు ఒక కారణముగ సూచింపబడెను. ఒక్కొక్క నేరమునకు 250 రూప్యములచొప్పున నిందితునకు జరిమాన విధింపబడెను. ట్రేడ్ మార్కు నంగు స్వల్పమగు నూర్పులు గావించి చట్టముబారినుండి తప్పించుకొనుటకై ప్రయత్నించి నందువల్లను, తన వ్యాపారస్థులయందు నాగపూరునకు మార్చి ఆ కోర్టులో మరల పిటీషను పెట్టుకొనవలసిన శ్రమను ఫిర్యాదికి కలుగచేసినందువల్లను, ఈ విధింపబడిన జరిమాన కఠినమైనది కాదని నేను అభిప్రాయ పడుచున్నాను. పై పెద్ద విచారణ జరిపిన మాజిస్ట్రేటుగారు నిందితునివిషయమై కొంత దయచూపిరని తలచుచున్నను. కావున ఈ జరిమాన మొత్తమును తగ్గించుటకు ఎట్టి కారణము కనుబడుట లేదు."

రు. 8,68,000
1939 లో భీమా వ్యాపారమును చేసి
హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
మచిలీపట్టణము.
వారు మరొక అడుగు ముందంజ వైచిరి!!

శ్రీ దుర్గా కళామందిరము,
16 3-40 శనివారము
మొదలు
వాల్టు డిస్నీ తయారుచేసిన సమగ్రమైన మొదటి బొమ్మల చిత్రం.
రు 40,00,000 లు విలువగల
అద్భుత చిత్రం
స్నో వైట్
Walt Disney's
First full length production
SNOW WHITE
And the Seven Dwarfs
All in Multiplane TECHNICOLOR

ఏజంట్లు కావలెను
9 గజములు 54 అంగుళముల క్రీకోలెట్టులను అమ్ముటకు ఏజంట్లు కావలెను. వైనాలెట్టు వలెనుండి ఆగు వస్త్రములకు సరిపోవు ముక్క ఒక్కొకటి రూ. 6/- శాంపిల్సు ఉచితము.
Golden Eagle Knitting, Ludhiana.

కేరళ రోజ్ సోప్
అందమును చేకూర్చును


రు. 2/3 మాత్రమే.
త్వరపడుడు! కొద్ది స్టాకు ఉన్నది! విదేశ దిగుమతులు నిలిచిపోయినను యుద్ధమునకు పూర్వమున్న ధరలకే ఇంకా అమ్మబడుచున్నవి. 3 సంll గ్యారంటీ. చదరం లేక సంప్రదాయ నికెల్ రు 2/6, మేలురకం రు 3/- గోల్డన్ కేసు రు 4/8; రెక్టాంగులర్ లేక అబ్లాంగ (బొమ్మలో ఉన్నమాదిరి) నికెల్ రు 6/12, మంచి క్రోమియం కేసు రు 7/8, 18 క్యారటు గోల్డు ప్లేటు కేసు రు 8/- పోస్టేజి 10 అణాలు అదనము.
YOUNG INDIA WATCH CO., (A/2)
Post Box No. 6711, Calcutta.

బాక్సు మరియు ముడత కెమెరా

ఎక్కువ శక్తిగల లెన్సు. అనుభవములేనివారు గూడ సెకండులో దివ్యమైన చిత్రములను తీయవచ్చును. నిరుద్యోగులు రోజుకు రు. 5/- సంపాదించుకొనవచ్చును. అవసరమైన పరికరములు ఫిల్ము, చట్టము, కాగ్జ, కెమికల్సు, పాత్రలు, వాడే విధానము అన్ని ఉచితము. ధరలు బాక్సుకెమేరా నెం. 2 రు. 2-12; నెం. 1 రు. 3-12; సుడెపడునది నెం 2 రు. 4/-: నెం. 1 రు. 5/- పోస్టేజి అదనము.
NATIONAL TRADINC CO (A)
P. O. Beadon Street, Calcutta.

పాలసుగంధి లేహ్యము

రక్తశుద్ధికి శ్రేష్ఠమయినది. సహ మేహము, మేహపొడలు, మచ్చలు, తర్మరోగములు, మలబద్ధము, కీళ్లకొప్పులు, మొదలగు వానిని ఖండించుటలో అమోఘమయినది.
20 తులl డబ్బి రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకము.
(వై) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదమహాలం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

మహాసూరాసవర్తి
స్త్రీరోగాలకుసంబంధిది
కుటీరుక-
ఆర్థరసాయనశాల,ముక్త్యాల

ANNOUNCEMENT

Candidates desiring to learn Radio Courses should note that the fresh session commences from Tuesday 2nd April 1940.

Radio Engineering
Wireless Telegraphy
A. M. I. E. E. (London)
Radio Mechanics, etc.

Admissions to the first two courses is given to Matriculate students. Candidates for A.M.I.E.E. must have studied upto Intermediate in Science. Radio Mechanics course is meant for under-Matric Students who can follow lectures in simple English.

Institute Laboratories are equipped with all necessary modern testing apparatus. The staff consists of qualified experienced persons and individual attention is paid to students' progress. Hostel accommodation is available.

Applications must reach before 28th instant:
RADIO ELECTRIC INSTITUTE
Lamington Road,
Lamington Chambers, Bombay 4.

THOMAS STEAPHEN & CO. LTD.,
QUILON.
(స్థాపితము 1910 సంll
1915 సంll ఇన్‌కార్పొరేటైనది)
ఇంటి పైకప్పుకు, ఇంటిలో నేలమట్టమునకు వినియోగపడు "డబుల్ ఎలిఫెంటు" (రెండు ఏనుగుల) బ్రాండు పెంకు పరికరములను, మట్టితో తయారగు తదితర పరికరములను ఈ కంపెనీవారు తయారుచేయుదురు.
ప్రభుత్వములకు, జిల్లాబోర్డులకు, రైల్వేలకు మున్నగు సంస్థలకు సప్లయి దారులు.
ఆంధ్రదేశమున వివిధ ప్రాంతములందు ఏజంట్లు కావలెను.
టైల్ వ్యాపారము సాగించు పెద్ద వర్తకులు ఇందులకు దరఖాస్తులను పంపదగును.

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన ఫ్లెజు కాగితములమీద ముచ్చటగా ముద్రింపబడియున్నది. 650పుటల గ్రంథము. ఖద్దరుగుడ్డబైండు గీతాధ్యయనము చేయు పూరికి మహదోపకరమైన పుస్తకము.
వెల పోస్టేజితోసహా 1-8-0 మాత్రమే.
కలయువారు— మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

కావలెను

పట్టుబట్టలు, చీరలు అమ్ముటకు రు 100 లు రితముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చులు చేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, శాంపిల్సు పంపబడును.
Alfred Palace, Ludhiana.

ఇన్ ఫెన్ టోన్

ఇన్ ఫెన్ టోన్ యే పాలలో కలిపి యిచ్చినను, త్వరితముగా అరుగునట్లు చేయును. చంటి బిడ్డలకు జబ్బులను రానీయదు.
ఏజెంట్లు: ది బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ.

భద్రాచలంలో శ్రీరామనవమి మహోత్సవము

16-వ తేది ఏప్రిల్ 1940

రైలు, బస్సులకు కలసిన మూడవ తరగతి కన్సెషన్ టికెట్లు

1940-వ సం॥ ఏప్రిల్ 5-వ తేది నుండి 16-వ తేది వరకు యీ రైల్వేయందలి అన్నిస్టేషన్లనుండియు, ఎం. ఎస్. ఎస్. రైల్వే మద్రాసు-నాల్తేరు, గుంటకల్లు-బందరు పెన్షన్ల (వాటి శాఖలతో సహా) మీద అన్నిస్టేషన్లనుండియు గోదావరీ తీరాన నున్న సుబ్బారావునకు భద్రాచలంరోడ్డు ద్వారా క్రింది రేట్ల కివ్వబడును.

భద్రాచలం రోడ్డునకు తిరుగు రైలు చార్జి	భద్రాచలం రోడ్డునుండి సుబ్బారావు పేటకు బస్సు చార్జి పెద్దలకు	పిల్లలకు
ఒకటిన్నర సాధారణ చార్జి	రు. 1—4—0	రు. 0—12—0

అదేకాలములో భద్రాచలం రోడ్డునకు నూరు మైళ్ళపై నున్న అన్నిస్టేషన్లనుండి ఒకటిన్నర సాధారణ ఛార్జికి తిరుగు టికెట్లు ఏ సంధి ద్వారానైనా ఇవ్వబడును.

రైలు ప్రయాణములో పిల్లలకు కన్సెషన్ చార్జిలలో సగం వసూలు చేయబడును.

తిరుగు ప్రయాణమునకు టికెట్లు 1940 సంll ఏప్రిల్ 26 వ తేది అర్ధ రాత్రితో ముగియును.

మిగతా వివరములకు:— మా స్టేషన్ మాస్టరుకు లేక,
ది చీఫ్ కమెర్షియల్ మేనేజరు,
హెచ్. ఇ. హెచ్. ది నైజాం స్టేట్ రైల్వే, సికింద్రాబాదు వ్రాయుడు.

ఓమ్ తత్ సత్ శ్రీ రామచంద్రపరబ్రహ్మణే నమః

శ్రీ రామకోటి ఉత్తర యాత్రా స్పెషల్ ట్రెయిన్

ఏలూరునుండి 28—3—1940 తేది గురువారము బయలుదేరును.

30 క్షేత్రములు, 50 రోజులు.

గంగా పుష్కరములకు, హరిద్వారము, ప్రయాగ, కాశీ క్షేత్రములయందు స్నానములు.

ఏలూరునుండి తిరిగి ఏలూరు చేరుటకు రైలు చార్జీ, భోజనము, యాత్రికుల పన్నుతోసహా 3-వ తరగతి టిక్కెట్టు 1-కి రు. 86—8—0

పూర్తి వివరములకు:— శ్రీ రామకోటి సమాజం, ఏలూరు.



బోదజ్వర నివారిణి (రిజిష్టర్డు)
(FILARIAL CURE)
(ఈ జ్వరరోగులకు కాళ్లుగాని, చేతులుగాని వాచుట, అండములు వృద్ధియగుట, గజ్జలలో బిళ్లలుకట్టుట మొదలయిన లక్షణములు కలిగియుండును.)
ఈ బౌషధము సేవించినచో చలలివిధములయిన బోదజ్వరములు (Filarial Fevers) అమోఘముగా నివారణ మగును. అనేకమంది ఇంగ్లీషు డాక్టర్లచే కుదర్చబడని జ్వరములు మామందు సేవించుటచే పూర్తిగా కుదిరెను. ఎంతకాలమునుంచి వున్న జ్వరమైనను యీ బోదజ్వరనివారిణి (Filarial Cure) వాడినచో తప్పక నివారించి తిరిగి యీ జ్వర మెన్నడు రాదని ఘంటాపథముగ చెప్పుటకంతయో సంతసించుచున్నాము. ఈ బోదజ్వరములచే అనేకులు పడుబాధ అమితము. దీనినుండి తప్పించుకొని సుఖపడుట కిదియే బ్రహ్మప్రత్యుని చెప్పుటకు పందియములేదు. అనేకులు దీనిని సేవించి సుఖపడిరి.
20 రోజులకు మందు రు 3-0-0
40 రోజులకు మందు రు 5-0-0
ధన్వంతరీ ఔషధాలయం, కాకినాడ.

నోటీసు

ఇందువల్ల సకలమైన బాకీదార్లకు తెలియచేయడ మేమనగా:-నా కుమారుడైన మైలాపూర్ మహమ్మద్ ఖాసింసాబు నాకు తెలియకనే నేను యిచ్చినట్టు అబద్ధపు టెలిగ్రాములు పంపుచు అబద్ధపు జాబులు వ్రాయుచు నాకు రానలసిన బాకీలు వసూలు చేయుచున్నట్టు తెలియవచ్చుచున్నది. నా ఆస్తియందు గాని, నా బాకీలు రాబట్టుకొనుటకు గాని నా కొమారునికి యే విధమైన హక్కు, సంబంధం, బాధ్యతయున్ను యుండేది లేదు. అతను చేసిన బాకీలకు గాని, చేయబోయే బాకీలకు గాని నేను జవాబుదారుడను గాను. కనుక నా సమ్మతిలేకనే నా బాకీదార్లు నా కొమారునికి యే లాటి పైకము గాని, సరుకులు గాని యిచ్చిన యెడల నేను జవాబుదారుడను గాను. అతనికి బాకీ యిచ్చినను నేను జవాబుదారుడను కాను.

తాడిపత్రి, 1 3-40. } ఇట్లు, మైలాపూర్
డోంగ్రీ సాహెబ్.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు

Suit No. 408 of 1940.

వాది:—డైరెక్టరీస్ & ఏజన్సీస్ లిమిటెడ్, వారి ఆఫీసులో లిక్విడేటర్ ద్వారా.

ప్రతివాది:—వి. వి. నరసింహారావు, పుస్తకములవ్యాపారి, దేవాలయంవీధి, కాకినాడ.

ప్రతివాది పద్దునుండి యా 1200/-న్నూ అందుకు గాను కోర్టు ఖర్చులు, వడ్డీ, రాబట్టుకొనుటకు నేయబడిన దావా చీఫ్ జడ్జిగారి సమక్షమున కడపారి పరిష్కారమునకై 27-8-40 తేది ఉదయం 11 సంll హాయిదా చేయబడెనని ప్రతివాదికి తెలియబరచడమయినది.

(సం) సుబ్రహ్మణ్యం & రాజగోపాల్,
వాది తరఫు అడ్వొకేట్లు.

ఇండియన్ బ్యాంక్
లిమిటెడ్.
ఫిక్సెడ్ డిపాజిట్లు ఈ దిగువ రేట్లకు ప్రస్తుతము తీసుకొనబడుచున్నవి
ఒక సంll సంll నకు 2½%
రెండు సంll సంll నకు 3%
ఒక సంll కంటె తక్కువ గడువుకు యొసంగు డిపాజిట్లు గూడ తీసుకొనబడును. దరఖాస్తుపంపిన వీటి రేట్లు తెలుసుకొనవచ్చును.

మెండరులు

చిత్తూరు జిల్లా బోర్డువారు కావలసిన స్టేషనరీ సప్లయి చేయు నిమిత్తము 6-4-1940 నేడవరకు సీలుచేసిన టెండరు అంగుకొనబడును.

2. పై స్టేషనరీ సప్లయికి సంబంధించిన వివరములు చిత్తూరు జిల్లా బోర్డు కార్యాలయమునుండి లభింపగలవు.

జిల్లాబోర్డు ఆఫీసు, చిత్తూరు. 16 మార్చి 1940. } టి. ఎస్. రామకృష్ణారెడ్డి, అధ్యక్షుడు.

మెండరులు

పశ్చిమగోదావరి జిల్లా బోర్డువారు 1940-41-వ సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులకు టెండర్లు జిల్లాబోర్డు ఆఫీసులో 1940-వ సంవత్సరము ఏప్రియల్ నెల 15-వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు నమూనాలు కావలెనంటే దరఖాస్తు పెట్టుకొన్నచో, జిల్లా బోర్డు ఆఫీసునుండి టెండరు ఫారములు బడెయగలరు.

(సం) ము. రంగయ్య,
అధ్యక్షులు.

మూడు సైజులలో దొరకును.

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-5-0

చిన్నసైజు, యంత్రములు బలిష్టమైనవి. సరియైన గంటలను చూపించును. 12 సంllలు గ్యారంటీ. సుందరమైన రకము, చదరము లేక రెక్టాంగులర్ ఖరీదు రు 2/10. మేలురకము రు 3. శ్రేష్ఠమైనది రు 3/4. బంగారు వర్ణముగలది రు 3/14. శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలోవున్నమాదిరి లేడీవాచ్ రు 5/4. రాళ్లతోకూడ రోల్డ్‌గోల్డ్ వాచ్ రు 7/4 శ్రేష్ఠమైనది 10సంll గ్యారంటీ రు 12/-తపాలా ఖర్చు ప్రత్యేకము. జాబులు యింగ్లీషులో వ్రాయుడు. EASTERN TRADING COY. P. B. No. 12204, Calcutta (Sec. 5A)

రైళ్లరాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

ఇండ్లుపేరు		ఇయలు దేరుటేళ		చ్చు టేళ
కలకత్తా మెయిలు	రా.	7 45	ఉ.	8 0
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ.	8 0	రా.	6 40
గారీ పాసింజరు	రా.	8 25	ఉ.	10 40
కొచిలి పాసింజరు	మ.	12 40	మ.	2 50
బొంబాయి మెయిలు	రా.	8 55	ఉ.	5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 40	సా.	5 25
రాయచూరు పాసింజరు	ఉ.	9 25	సా.	3 35
కడపంట పాసింజరు		—	ఉ.	9 45
కడపంట పాసింజరు		—	రా.	9 30
బెంగుళూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ.	2 10
బెంగుళూరు పాసింజరు	ఉ.	6 25	రా.	8 5
బెంగుళూరు పాసింజరు	రా.	9 40	ఉ.	5 30
జోలార్పేట పాసింజరు	మ.	12 50	మ.	2 0
కాట్పాడి పాసింజరు	సా.	5 30	—	
ఆర్కోణం పాసింజరు	సా.	5 25	—	

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	8 5	ఉ.	7 25
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	7 5	ఉ.	8 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రెస్	రా.	9 0	ఉ.	6 30
మెస్కోట పాసింజరు	ఉ.	7 30	రా.	7 5
కడలూరు పాసింజరు	మ.	3 45	ఉ.	11 5
తిరువేండ్రం ఫాసీ పాసll	రా.	9 40	ఉ.	6 5
తిరుచినాపల్లి ఎక్స్‌ప్రెస్	రా.	10 15	ఉ.	—
తిరుచినాపల్లి ఫాసీ పాసll	—	—	మ.	2 55

(శాస్త్రులైను మీదుగ)

తిరువేండ్రం ఎక్స్‌ప్రెస్	రా.	8 15	ఉ.	7 5
పమ్బన్ ఫాసీ పాసll	ఉ.	11 35	మ.	—
,, (నెం 25) ,,		—	ఉ.	7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కాణిపరం పాసింజరు	ఉ.	6 17	ఉ.	9 1
,, ,,	మ.	1 30	సా.	1 38
,, ,,	సా.	5 55	రా.	8 44

లాహోరు పోలీస్ కాల్పులు

మరణములు 29 అరెస్టులు 217

ఇతర స్థలములందు ముందుజాగ్రత్తయత్నములు

ఖాళ్సర్లు పైబడకపూర్వము లాఠీఛార్జీ జరుగలేదని ప్రభుత్వప్రకటన

లాహోరు, మార్చి 20:— ప్రభుత్వప్రకటన యిట్లు ప్రకటించుచున్నది.— పోలీసువారు గత మంగళవారము ఖాళ్సర్లపై లాఠీచార్జి జేయుటబట్టి వా రాగ్రహము జెంది దౌర్జన్యమునకు గడంగిరని కొన్నిచోట్ల ఆరోపణలు గావింపబడినవి. ఇది కేవలము సత్యము కాదు. నిజమైనవృత్తాంతి మేమనగా ఖాళ్సరులు ఒక చిన్నసంగునుండి హైకోర్టు బజారులోకి సైన్యము వారులు దీర్చినట్లు ఊరేగుటకు యత్నించగా అట్లు చేయుట ప్రభుత్వ ఉత్తరువును అతిక్రమించినట్లుసనని లాహోరు జిల్లా మేజిస్ట్రేటు ఖాళ్సర్లకు వివరించి చెప్పినను వారు తమ యత్నమును మాని చెదరిపోలేదు. ఊరేగి పును మానుటకు ఖాళ్సర్లు నిరాకరించిరి. అంతట జిల్లా మేజిస్ట్రేటు సీనియరు పోలీసు సూపర్నెంటు పోలీసు బంట్రోతులతో ఊరేగింపు మార్గమున అడ్డుగా నిలిచిరి. పోలీసులు రోడుకు అడ్డుగా యిట్లు నిలవగనే దాదాపు 150 లేక 200 మంది ఖాళ్సర్లు గంటకు 3 లేక 4 మైళ్ల వేగముతో వచ్చిరి. రాగానే వారు పోలీసులపైబడి పారలతో తీవ్రముగా గాయములు కలుగజేసిరి. ఇద్దరు పోలీసు బంట్రోతులు కత్తులతో పొడువబడిరి. ఇతరులకు తీవ్రగాయములు కలిగెను. సీనియరు పోలీసుసూపర్నెంటుకే తీవ్రముగా గాయములు తగిలెను.

నిషేధ ఉత్తరువు సవరింపబడుట

5 మందికంటె ఎక్కువమంది సమావేశము కూడరాదని జిల్లా మేజిస్ట్రేటు నిన్నటి రోజు గావించిన ఉత్తరువు, పోలీసులనుండి లైసెన్సు పొంది జరుపబడు అఖిలభారత ముస్లిములీగు సభలకు ఊరేగింపులకు వర్తింపకుండునట్లు పై ఉత్తరువును జిల్లా మేజిస్ట్రేటు సవరించెను. ఆయుధములు వెంట తీసుకొని పోకూడదని గావింపబడ్డ నిషేధఉత్తరువులో కిర్పాన్లమినహాయింపబడెను.

అసెంబ్లీలో అడ్జర్నమోటు ప్రతిపాదన

లాహోరులో గత మంగళవారము జరిగిన పోలీసు కాల్పులను చర్చించుటకు పంజాబు అసెంబ్లీ స్వతంత్రపక్షసభ్యుడు శ్రీ కే. యల్. గౌబాగారు ఒక అడ్జర్నమెంటు ప్రతిపాదనకై నోటీసు అందజేసియున్నారు. యూనియనిస్టు సభ్యుడు ఖాన్ మహ్మద్ యూసఫ్ ఖాన్ గారు కూడా పైవిధమగు ప్రతిపాదనకై నోటీసు యిచ్చియున్నారు.

ఈ రెండు ప్రతిపాదనలను, యీస్టరు సెలవుల అనంతరము పంజాబు అసెంబ్లీ మార్చి 26 వ తేదీని సమావేశమగునపుడు చర్చింపబడునని ఎంచబడుచున్నది.

ఇప్పటికి 217 మంది అరెస్టు చేయబడుట

నిన్న పోలీసు కాల్పులలో చనిపోయిన ఖాళ్సర్లు నేటి మధ్యాహ్నం స్థానికస్మశానములో పాతిపెట్టబడిరి. ఇస్లాము మత సిద్ధాంతముల ప్రకారము పోలీసువారు శవముల అత్యక్రియలకు తగు యేర్పాట్లు చేసిరి. చనిపోయినవారందరి ఛాయాపటములు తీసుకోబడెనని తెలుపబడుచున్నది. వారిలో చాలా మంది పరిహద్దు రాష్ట్రమునకు చేరినవారని తెలియుచున్నది.

ఇప్పటివరకు జరిగిన అరెస్టుల సంఖ్య 217. మరణించినవారి సంఖ్య యిద్దరు పోలీసులతో సహా, 29 వరకు వచ్చినది.

సాయం. 5 గంటలకు ఆసుపత్రిలో విచారణజేయగా, సీనియరు పోలీసు సూపర్నెంటు గెయిన్సుఫోర్డుగారిస్థితి కొంతనయముగానున్నట్లు తెలిసెను.

రావల్పిండీలో ఖాళ్సర్ల కార్యాలయములు అక్రమసంఘములుగా ప్రకటింపబడుట

లాహోరు, మార్చి 20:— అంజుమానిఖాళ్సరన్ సంఘము కార్యాలయంగా వాడబడుచున్నదని యెంచబడిన రెండు ఆంగ్లో రెండు యిండ్లను గవర్నరుగారు అక్రమ సంఘములుగా క్రిమినలు లా సవరణ చట్టము క్రింద నిషేధించి వాటిని జిల్లామేజిస్ట్రేటు వశపరచుకొనుటకు అధికార మొసగిరి. ఈఉత్తరువు నేటి సాయంకాలము ప్రభుత్వ అసాధారణ గెజెటులో ప్రకటింపబడెను.

ప్రధాన కార్యాలయమున ఖాళ్సర్లను పట్టుకొన్నవిధము

లాహోరు, మార్చి 20:— లాహోరు సమీపమున ఇఛ్రా గ్రామమునందు "ఇఛ్రా-ఇ-అలీయా" అను ఖాళ్సర్ల ప్రధాన కార్యాలయమున నుండిన ఖాళ్సర్లను పోలీసులు కన్నీరు కలిగించే వాయువును ప్రయోగించి పట్టుకొనిరి. ఈవాయువు ప్రజలపై వాడుటకు పంజాబులో యిదియే మొదటి పర్యాయము. ఈ పద్ధతిని పోలీసులు అవలంబించక యుండవలెనని ప్రధాన కార్యాలయమున నుండిన ఖాళ్సర్లు పోలీసులకు ఉపద్రవము కలుగజేసి వారు తుపాకులు ప్రేల్చవలసినట్లుజేసే వైఖరిని కలిగియుండిరి. కన్నీటివాయువును ప్రయోగించే దళము ప్రధానకార్యాలయము చుట్టుకొని వాయువును ప్రయోగించిరి. అపుడు ఖాళ్సర్లు శక్తిమైపోయి తమ ఆయుధములను పోలీసులకు ఒప్పగించిరి. కొందరుమాత్రము విముఖత జూపిరి. కాని ప్రయోజనము లేకపోయెను. మొత్తము మీద యిక్కడ 60 మంది పట్టుకోబడిరి. వారందరిని లారీలలో నిర్బంధస్థానములకు పంపిరి.

ఇతరస్థలములలో యిండ్ల సోదాలు

లయాల్పూరు, మార్చి 20:— లయాల్పూరుజిల్లాలో ప్రముఖ ఖాళ్సరు వర్కర్ల కొన్నియిండ్లను పోలీసులు సోదా చేసిరి. అక్రమవాఙ్మయము, దుస్తులు పారలు పట్టుకొనిరి. ఖాళ్సరు ఉద్యమముతో తమకేదగైన సంబంధములేదని కొందరు ఖాళ్సర్లు పోలీసులకు లేఖలు వ్రాసికొనిరి.

అంబాలాలో అరెస్టులు

అంబాలా, మార్చి 20:— అంబాలానగరము కంటోన్మెంటులో నేడు సుమారు 15 మంది ఖాళ్సర్లు అరెస్టు చేయబడిరి. అనేకయిండ్లను పోలీసులు సోదాజేసి, ఖాళ్సరు ఉద్యమవాఙ్మయమును వశపరచుకొనిరి. అనేక ఖాళ్సర్లు ఉద్యమముతో తమకు సంబంధములేదని చెప్పి అరెస్టుల తప్పించుకొనిరి.

ముల్తానులో సోదా

ముల్తాన్, మార్చి 20:— నేడు ముల్తానులో పాయింగులను పోలీసులు ఖాళ్సర్ల ఆఫీసును దాడిగావించిరి. అనేకపారలు, ఢక్కాలు, లాఠీలు, ఒక పెద్దకత్తి కొన్ని పత్రములు పట్టుకోబడెను. పోలీసులు రాకపూర్వమే ఖాళ్సర్లు పారిపోయియుండిరి. ముల్తానులో పరిస్థితి శాంతముగా నున్నది.

అంజుమాని ఖాళ్సరన్ అక్రమసంఘముగా ప్రకటింపబడుట

న్యూఢిల్లీ, మార్చి 20:— క్రిమినలు లా సవరణ చట్టముక్రింద అంజుమాని ఖాళ్సరన్ సంఘమును అక్రమసంఘముగా ఢిల్లీ చీఫ్ కమిషనరు ప్రకటించిరి. ఆ సంఘ కార్యాలయము పైజ్ గోడులో నెం 16/267, కారాల్ బాగ్ అనే గృహము అక్రమసంఘస్థలముగా ప్రకటింపబడెను.

ఈ స్థలమును పోలీసులు దాడిగావించి దానిలోనుండి సామానువంతటిని వశపరచుకొనిరి. అక్కడ పోలీసులు కాపలా కాయుచున్నారు. (అ. ప్రె.)

భారత శాసనసభ:

యుద్ధలాభముల బిల్లు

మూడవ ప్రతిపాదన నెగ్గుట

ఆర్థికసభ్యుని ఓదార్పు

"ఇప్పుడు పన్ను విధించుటే మంచిది"

న్యూఢిల్లీ, మార్చి 20:— యుద్ధలాభములమీద పన్ను విధించుబిల్లు భారత శాసనసభలో నెగ్గినది.

నేడు ప్రథమమున బిల్లుకుసంబంధించిన పత్రికలపైన చర్చజరిగెను. చర్చసమయమున ఆంగ్ల సభ్యులగు ఎఫ్. ఈ. జేమ్సుగారు ఉద్యోగము నుండి విరమించి స్వదేశమునకు పోవుచున్న ప్రభుత్వప్రతినిధి చేంబర్సుగారి సామర్థ్యమును ప్రశంసించిరి.

వాటాలపైపన్ను-ప్రభుత్వవాగ్దానము

వాటాదార్లకు కంపెనీ ఇచ్చు లాభపంపిణీల మీద కంపెనీదగ్గర ఒకమారును, మరల వాటాదారులదగ్గర ఒక్కమారును రెండుమార్లు పన్ను వసూలు చేయబడదనియు, ఒకకంపెనీ ఇంకొక కంపెనీవద్దనుండి లాభపంపిణీపొందినచో మొదటి కంపెనీయే ఈ బిల్లు ప్రకారం చెల్లించవలసిన పన్ను చెల్లించినచో రెండవకంపెనీమీద పన్ను విధించుటలో కొంతదాక్షిణ్యము కనబడుతుందనియు, ఎంతదాక్షిణ్యము కనబరచుటో తాము ఇప్పుడు చెప్పజాలమనియు ఛేంబర్సుగారు చెప్పిరి.

మొదటిపట్టికలోని 5 వ నిబంధనను సవరించు ప్రయత్నము విఫలమయ్యెను. వ్యవహారములో పెట్టిన పెట్టుబడినిలెక్కకట్టునపుడు బ్యాంకులవద్ద తీసికొన్న ఋణములను, ఋణపత్రములను ప్రకటించి కంపెనీ సంపాదించిన ఋణములను అట్టిపెట్టుబడిలో చేర్చుటతోపాటు, ఋణములిచ్చు వ్యాపారము చేయుచున్న వ్యక్తులవద్ద గైకొన్న ఋణములను గూడ చేర్చవలెనని జియాయుద్దీను అనే బఖోరియాగార్లు సవరణ తెచ్చిరి. కాని ఓడిపోయెను. అట్లుచేర్చకపోయినచో, వ్యక్తులకు ఋణదాతలవద్ద కంపెనీలు ఋణము గైకొనుట మానివేయుననియు, ఆ వ్యక్తుల వడ్డీవ్యాపారము మూలబడునననియు వీరలవాదము. అట్లుచేర్చుచో బిల్లును అమలుపరచుట నాలాకష్టమగునని ఆర్థికసభ్యుని భయము.

మొదటిపట్టికలోని 8 వ నిబంధన జేమ్సుగారి ప్రతిపాదనపై ఇట్లు మార్పుటకు అంగీకరింపబడెను:—

"మేనేజింగు ఏజెంటుకు కంపెనీ ఇచ్చుడబ్బుపైన పన్ను మేనేజింగు ఏజెంటువద్దనే వసూలు చేయు సందర్భములలో తప్ప, అతనికి ప్రమాణ వత్సరముకన్న పన్ను విధింపబడు సంవత్సరములో ఇచ్చు ఎక్కువడబ్బును, ప్రమాణపు లాభమును బట్టి అదనపు లాభమును లెక్కకట్టునపుడు, లెక్కించగూడదు."

ఘజ్నవీగారి ప్రతిపాదనపైన రెండవపట్టికలో ఈ క్రింది నిబంధన చేర్చబడెను:—

"ఓడ కంపెనీలు వ్యవహారములో పెట్టిన పెట్టుబడిని లెక్కకట్టునప్పుడు, నిలువనిధులలో చేర్చియుంచిన డబ్బును, ఓడలను అమ్మివేయుట వల్ల వచ్చిన డబ్బును, ఓడలు నష్టమైనందుకు పొందిన పరిహారమును లెక్కలోనికి తీసికొనవలెను. నిలువనిధులలోఉన్న డబ్బు, డబ్బుగానున్నను, ప్రభుత్వపత్రములు మొదలగు లాభకరమగు విధముల పెట్టుబడిపెట్టినను, లెక్కలోనికి తీసికొనవలెను." ఇట్లు పెట్టుబడి పెట్టుటవల్ల వచ్చిన లాభమునను, లాభములో కలిపి పన్నువిధించుట కీ సవరణ అడ్డు చెప్పుట లేదు. అట్లు కలుపవలెనని గూడ స్పష్టముగా తెలుపుచున్నది.

నెగ్గించిన సవరణలతోసహా బిల్లును ఆమోదించవలసినదని ఆర్థికసభ్యులగు రెయిస్మెనుగారు అనంతరము ప్రతిపాదించిరి.

మూడవ ప్రతిపాదనపై చర్చ

36 వేల లోపు లాభములకు పన్ను లేకుండ చేయుటయు, సెంట్రలు రెవిన్యూబోర్డు దాక్షిణ్యముచూపు సందర్భములను 26 వ క్లాజుకు నెగ్గించిన సవరణలమూలముగా ఎక్కువ చేయుటయు సభవారు బిల్లులో చేసిన చాలా ముఖ్యమైన మార్పులని రెయిస్మెనుగారు వివరించి ఈ మార్పులమూలంగా, బిల్లుబల్ల నిజముగా కష్టము కలిగియుండునట్టి వారి కష్టములు తొలగెననిరి. పన్ను చెల్లించువారు కోరదగిన కోరికలన్నియు పెరవేరెననిరి. ఆర్థికసభ్యుని తెలివితేటలు, బిల్లులో మార్పులుచేయుటకు ఛేంబర్సుగారి అనుమతి, చట్టసభ్యుని ఆసామాన్య, వాణిజ్యాగ సభ్యుని తీవ్రాలోచన, దత్తాగారి గాంభీర్యము, ఎయిర్కెమెనుగారి సమాధానభావము, జేమ్సుగారి ఇంద్రజాలము, జియా యుద్దీనుగారి లెక్కల తప్పులు ఇవన్నియు బిల్లులో దోషకరమగునని అన్నారని మోడీగారు నుడువుచు ఆర్థికసభ్యుని ఉన్నతగుణములను ప్రశంసించిరి.

దేశీయపరిశ్రమలు నాశనమగునను భయము

యుద్ధసమయమున బయటినుండిదిగుమతి వచ్చు వస్తువులు తగ్గి దేశీయ పరిశ్రమలు బలపడినచో ఇంగ్లండు వస్తువులకు అనంతరం ఇండియాలో అమ్మకము లేకుండ పోవునను భయముతో, దేశీయ పరిశ్రమలు యుద్ధసమయమున వృద్ధి కాకుండ ఈ బిల్లును తీసికొనివచ్చిరని కృష్ణకాంత మాళవ్యాగారన్నమాటపై రెయిస్మెనుగారికి కోపము రాగా కృష్ణకాంత మాళవ్యాగారు, తమ మాటలకు కష్టము కలిగినందుకు విచారించుచున్నామనియు, వ్యక్తిపరంగా రెయిస్మెనుగారిని తా మేమియు అనలేదనియు బదులు చెప్పిరి.

సెంట్రలు రెవిన్యూబోర్డు ఈబిల్లును అమలుపరచునపుడు చర్చ సమయమున సభ్యులు చేసిన సూచనలను జ్ఞప్తిలో నుంచుకొనవలెనని నవ్వలాయిగారును, ప్రమాణ సంవత్సరమును పన్నువిధించు సంవత్సరమును పోల్చుపద్ధతులమీద నీసర్వము ఆధారపడియుండునని ఎయిర్కెమెనుగారును రక్షణ పొందు దేశీయపరిశ్రమలు కోటిపైగా వచ్చు లాభము యావత్తును పన్నుగా చెల్లించవలెనని యు తమ అభిప్రాయములను ఎరిగించిన అనంతరము దేశీయ పరిశ్రమలకు నష్టము కలుగునను భయమును ఆనేగారిట్లు వెలిబుచ్చిరి:—

"బిల్లులో చేసిన మార్పులను నేను మెచ్చుకొనుచున్నానుగాని దేశీయ పరిశ్రమల వృద్ధికి బిల్లు ఆటంకమను నాభయము తొలగలేదు. ఇట్టి బిల్లుకు మాపార్టీ సమ్మతి తెలుపజాలదు. దీనుమతులు తగ్గు ఈసమయము క్రొత్తదేశీయ పరిశ్రమలుపుట్టి వృద్ధి పొందుటకు మంచిసమయము. పారిశ్రామికాభివృద్ధి యొక్క చరిత్రలో క్రొత్త శకము ప్రారంభమునని ఆశించితిమి. ఈబిల్లు ఆ ఆశకు గొడ్డలిపెట్టువలెనున్నది."

ఓడ కంపెనీలకు సంబంధించిన తమ సవరణ ఒప్పుకున్నందుకు ఘజ్నవీగారు రెయిస్మెనుగారికి కృతజ్ఞత తెలిపిరి.

ఆర్థికసభ్యుని ప్రత్యుత్తరము

సభ్యుల విమర్శలకు ఆర్థికసభ్యుని సమాధానము:—

"సభ్యులు ఆదరముగా ప్రశంసలు కురిపించిరి. ఈ బిల్లు యొక్క సిద్ధాంతము ననుసరించి ప్రభుత్వ సభ్యుడనను నేను వాటిలో సగపాలు మాత్రమే స్వీకరింప దగుదును. బిల్లు సహేతుకమగు విధమున సవరింప బడుటకు, నేనెంత కారణమో సభ్యులు కనబరచిన సహేతుక భావము కూడ అంత కారణము. బిల్లు యొక్క సిద్ధాంతమును నీడి, పన్నువిషయమున దాక్షిణ్యము చూపుట వంకను, సెలెక్టు కమిటీ సభ్యులందరి దృష్టి తిరిగినప్పుడు ఈ జియా యుద్దీను గారు బిల్లు యొక్క సిద్ధాంతమును మాకు జ్ఞాపకము చేసి తగు హెచ్చరిక చేయుచుండిరి. ఇందుకు వారికి నేను చాలా కృతజ్ఞుడను.

రెవిన్యూశాఖలో చేంబర్సుగారి ఉద్యోగసమర్థత నిరుపమానము. దుష్కరమగు సమస్యలను పరిష్కరించుటలో వీరు చాలా ఓర్పుకనబరచు చుందురు.

"మేనేజింగు ఏజెంటుకు కంపెనీ ఇచ్చుడబ్బుపైన పన్ను మేనేజింగు ఏజెంటువద్దనే వసూలు చేయు సందర్భములలో తప్ప, అతనికి ప్రమాణ వత్సరముకన్న పన్ను విధింపబడు సంవత్సరములో ఇచ్చు ఎక్కువడబ్బును, ప్రమాణపు లాభమును బట్టి అదనపు లాభమును లెక్కకట్టునపుడు, లెక్కించగూడదు."

ఘజ్నవీగారి ప్రతిపాదనపైన రెండవపట్టికలో ఈ క్రింది నిబంధన చేర్చబడెను:—

"ఓడ కంపెనీలు వ్యవహారములో పెట్టిన పెట్టుబడిని లెక్కకట్టునప్పుడు, నిలువనిధులలో చేర్చియుంచిన డబ్బును, ఓడలను అమ్మివేయుట వల్ల వచ్చిన డబ్బును, ఓడలు నష్టమైనందుకు పొందిన పరిహారమును లెక్కలోనికి తీసికొనవలెను. నిలువనిధులలోఉన్న డబ్బు, డబ్బుగానున్నను, ప్రభుత్వపత్రములు మొదలగు లాభకరమగు విధముల పెట్టుబడిపెట్టినను, లెక్కలోనికి తీసికొనవలెను." ఇట్లు పెట్టుబడి పెట్టుటవల్ల వచ్చిన లాభమునను, లాభములో కలిపి పన్నువిధించుట కీ సవరణ అడ్డు చెప్పుట లేదు. అట్లు కలుపవలెనని గూడ స్పష్టముగా తెలుపుచున్నది.

నెగ్గించిన సవరణలతోసహా బిల్లును ఆమోదించవలసినదని ఆర్థికసభ్యులగు రెయిస్మెనుగారు అనంతరము ప్రతిపాదించిరి.

మూడవ ప్రతిపాదనపై చర్చ

36 వేల లోపు లాభములకు పన్ను లేకుండ చేయుటయు, సెంట్రలు రెవిన్యూబోర్డు దాక్షిణ్యముచూపు సందర్భములను 26 వ క్లాజుకు నెగ్గించిన సవరణలమూలముగా ఎక్కువ చేయుటయు సభవారు బిల్లులో చేసిన చాలా ముఖ్యమైన మార్పులని రెయిస్మెనుగారు వివరించి ఈ మార్పులమూలంగా, బిల్లుబల్ల నిజముగా కష్టము కలిగియుండునట్టి వారి కష్టములు తొలగెననిరి. పన్ను చెల్లించువారు కోరదగిన కోరికలన్నియు పెరవేరెననిరి. ఆర్థికసభ్యుని తెలివితేటలు, బిల్లులో మార్పులుచేయుటకు ఛేంబర్సుగారి అనుమతి, చట్టసభ్యుని ఆసామాన్య, వాణిజ్యాగ సభ్యుని తీవ్రాలోచన, దత్తాగారి గాంభీర్యము, ఎయిర్కెమెనుగారి సమాధానభావము, జేమ్సుగారి ఇంద్రజాలము, జియా యుద్దీనుగారి లెక్కల తప్పులు ఇవన్నియు బిల్లులో దోషకరమగునని అన్నారని మోడీగారు నుడువుచు ఆర్థికసభ్యుని ఉన్నతగుణములను ప్రశంసించిరి.

దేశీయపరిశ్రమలు నాశనమగునను భయము

యుద్ధసమయమున బయటినుండిదిగుమతి వచ్చు వస్తువులు తగ్గి దేశీయ పరిశ్రమలు బలపడినచో ఇంగ్లండు వస్తువులకు అనంతరం ఇండియాలో అమ్మకము లేకుండ పోవునను భయముతో, దేశీయ పరిశ్రమలు యుద్ధసమయమున వృద్ధి కాకుండ ఈ బిల్లును తీసికొనివచ్చిరని కృష్ణకాంత మాళవ్యాగారన్నమాటపై రెయిస్మెనుగారికి కోపము రాగా కృష్ణకాంత మాళవ్యాగారు, తమ మాటలకు కష్టము కలిగినందుకు విచారించుచున్నామనియు, వ్యక్తిపరంగా రెయిస్మెనుగారిని తా మేమియు అనలేదనియు బదులు చెప్పిరి.

సెంట్రలు రెవిన్యూబోర్డు ఈబిల్లును అమలుపరచునపుడు చర్చ సమయమున సభ్యులు చేసిన సూచనలను జ్ఞప్తిలో నుంచుకొనవలెనని నవ్వలాయిగారును, ప్రమాణ సంవత్సరమును పన్నువిధించు సంవత్సరమును పోల్చుపద్ధతులమీద నీసర్వము ఆధారపడియుండునని ఎయిర్కెమెనుగారును రక్షణ పొందు దేశీయపరిశ్రమలు కోటిపైగా వచ్చు లాభము యావత్తును పన్నుగా చెల్లించవలెనని యు తమ అభిప్రాయములను ఎరిగించిన అనంతరము దేశీయ పరిశ్రమలకు నష్టము కలుగనను భయమును ఆనేగారిట్లు వెలిబుచ్చిరి:—

"బిల్లులో చేసిన మార్పులను నేను మెచ్చుకొనుచున్నానుగాని దేశీయ పరిశ్రమల వృద్ధికి బిల్లు ఆటంకమను నాభయము తొలగలేదు. ఇట్టి బిల్లుకు మాపార్టీ సమ్మతి తెలుపజాలదు. దిగుమతులు తగ్గు ఈసమయము క్రొత్తదేశీయ పరిశ్రమలుపుట్టి వృద్ధి పొందుటకు మంచిసమయము. పారిశ్రామికాభివృద్ధి యొక్క చరిత్రలో క్రొత్త శకము ప్రారంభమునని ఆశించితిమి. ఈబిల్లు ఆ ఆశకు గొడ్డలిపెట్టువలెనున్నది."

ఓడ కంపెనీలకు సంబంధించిన తమ సవరణ ఒప్పుకున్నందుకు ఘజ్నవీగారు రెయిస్మెనుగారికి కృతజ్ఞత తెలిపిరి.

ఆర్థికసభ్యుని ప్రత్యుత్తరము

సభ్యుల విమర్శలకు ఆర్థికసభ్యుని సమాధానము:—

"సభ్యులు ఆదరముగా ప్రశంసలు కురిపించిరి. ఈ బిల్లు యొక్క సిద్ధాంతము ననుసరించి ప్రభుత్వ సభ్యుడనను నేను వాటిలో సగపాలు మాత్రమే స్వీకరింప దగుదును. బిల్లు సహేతుకమగు విధమున సవరింప బడుటకు, నేనెంత కారణమో సభ్యులు కనబరచిన సహేతుక భావము కూడ అంత కారణము. బిల్లు యొక్క సిద్ధాంతమును నీడి, పన్నువిషయమున దాక్షిణ్యము చూపుట వంకను, సెలెక్టు కమిటీ సభ్యులందరి దృష్టి తిరిగినప్పుడు ఈ జియా యుద్దీను గారు బిల్లు యొక్క సిద్ధాంతమును మాకు జ్ఞాపకము చేసి తగు హెచ్చరిక చేయుచుండిరి. ఇందుకు వారికి నేను చాలా కృతజ్ఞుడను.

రెవిన్యూశాఖలో చేంబర్సుగారి ఉద్యోగసమర్థత నిరుపమానము. దుష్కరమగు సమస్యలను పరిష్కరించుటలో వీరు చాలా ఓర్పుకనబరచు చుందురు.

సరిహద్దుదొంగజాతుల దాడి

ఒకహిందూస్త్రీని ఎత్తుకపోవుట

బన్ను, మార్చి 20:— బన్ను నుండి మూడుమైళ్లదూరమునందు సాయిఖేల్ ఘుటక్ అను గ్రామమును సరిహద్దు దొంగలసంపు దాడిగావించి ఒక హిందూస్త్రీని ఎత్తుకపోయిరని వార్త తెలియవచ్చెను. దొంగలు రాత్రిసమయమున సాంటోకుసింగు యింటిలో దూరి ఆయనతల్లిని ఎత్తుకొనిపోయిరి. సాంటోకుసింగుయొక్క యువకురాలగు సోదరినికూడా ఎత్తుకొనిపోవలెనని గ్రామస్థులలో కొందరు దుండగీండ్రుగ్యాంగికి తోడ్పడిరని తెలియుచున్నది. కాని ఆమెతల్లి బాలికను ముందుజాగ్రత్తగా దాచివేసియుండెను. పోలీసువారు దొంగలను వెంబడించుచున్నారు.

గతవారము షేక్ బాడిన్, బాహరంఖేల్ వద్ద పోలీసులు దొంగలకు కలుగజేసిన ఉపద్రవములను కసిదీర్చుకొనునిమిత్తము దొంగజాతులు హరోబాన్లహిన్ వద్ద సమావేశమగుచున్నట్లు వార్త దెలియుచున్నది.

ఇపిఫకీరు గోర్కెటునుండి మిసాటిల్బారుకు వచ్చెను. అతనికు డిచేయి వంటినాయకుడు మెహర్డిల్ కూడా అక్కడ చేరియున్నాడు.

వెనుక ఎత్తుకపోబడిన నిక్ డ్రైవరు తాల్ గ్రామమున పోలీసులచే విడిపింపబడెను.

గవర్నరుగారు జిర్గా ప్రతినిధితో మాటలాడుట

పెషావరు, మార్చి 20:— సరిహద్దు రాష్ట్రగవర్నరు జాన్రుడ్ లాయిడ్ ఏజెన్సీ జాతుల జిర్గా ప్రతినిధితో సంప్రదించిరి.

గత వేసవిలో ఆఫ్రిడీలపై విధింపబడిన జరిమానాలను తగ్గించవలెనని కోరబడెను. ప్రస్తుత యుద్ధమున తమకు సాధ్యమయినంత సహాయము బ్రిటిషుప్రభుత్వమునకు చేయు నుద్దేశ్యము తమకున్నట్లు మలిక్ అబ్దుల్ లతీఫ్ మలికుదిన్ ఖేల్ గారు ఉపన్యాసమున పలికిరి. బ్రిటిషువారిలో శత్రుత్వము మానునట్లుజేయుటకు వాజిరిస్థాన్ జిర్గాతో కలిసి మాట్లాడుటకు యీజిర్గా సంసిద్ధతదెలిపెను. జిర్గా తెలిపిన విషయములకు గవర్నరుగారు తగు ప్రత్యుత్తరమొసగి బ్రిటిషు ప్రభుత్వమున యుద్ధకార్యమున జిర్గాసహాయమొసగునట్లు తెలిపినందుకు వందనము తెలిపిరి. (అ. ప్రె.)

బందిపోటు

ఝాన్సీ, మార్చి 19— లలితపూర్ ప్రాంత గ్రామము ఘాధియాలో 12 గురు బందిపోటు దొంగలు సాయుధ పాణులై ఒక ఇంటిలోనివారల బిరగదీసి చెట్టుకుకట్టి ఇద్దరిని బంపి 5 వేల రూపాయలు ఎత్తుకొని పారిపోయిరి. (అ. ప్రె.)

కాకినాడవద్ద బస్సుప్రమాదము

ఒక మరణము

కాకినాడ, మార్చి 20:— నిన్నరాత్రి 8 గంటలకు చామర్లకోటనుండి కాకినాడకు చేరుచున్న ఒక మోటారుబస్సు కాకినాడకు రెండుమైళ్ల దూరములో సర్వవరం రైల్వేస్టేషనుకు సమీపమున ఒకచెట్టునకు గ్రుద్దుకొనెను. ప్రయాణికులకు దెబ్బలు తగిలెను. ఒకరు చనిపోయెను. ఎనమండుమందికు బలమైన గాయములై ఆస్పత్రిలో చికిత్సకొందుచున్నారు. డ్రైవరునకు కన్నుపోయినదనియు చాల ప్రమాదావస్థలోనున్నట్లును తెలియుచున్నది. (స్వ. వి.)

ముందోవెనుకో ఇటువంటిపన్ను విధించక తప్పదు. ముందు విధించుటే మంచిదనినా అభిప్రాయము. ఇట్టిపన్నుపడను గదా అను ధైర్యముతో కాలము గడుపు చుండగా మధ్యకాలమున ఎప్పుడో హఠాత్తుగా పన్ను విధించిన ఇప్పటికన్న ఇంకను చాలా ఎక్కువకష్టము కలుగును. తమలాభములో కొంతభాగము ప్రభుత్వంవారికి ఈయవలెనను సంగతి ఇప్పటి నుండియు తెలిసియుండిన అందుకు తగిన ఏర్పాట్లు గావించుకొన వీలగును. దేశీయ పరిశ్రమలను విధ్వంస మొనరించునంత హెచ్చుగా ఈపన్నులేదు. క్రొత్తగా స్థాపించు పరిశ్రమలు గాని, ఇదివరకు నుండి వేరూనిన పరిశ్రమలుగాని యుద్ధాదకాశము మూలంగా హెచ్చులాభము పొందకపోవు. దేశీయపరిశ్రమలకు అందులో క్రొత్త పరిశ్రమలకు నష్టముకలుగని విధముగా సానుభూతితో ఈ బిల్లులు జరుపబడునని వాగ్దానము చేయుచున్నాను.

ఆర్థికసభ్యుని వాగ్దానం

యుద్ధసమయమున దేశీయపరిశ్రమలను వృద్ధిలోనికి తెచ్చుట ఎట్లని పరిశోధనజరిపించుటకు గాను వాణిజ్యాంగ సభ్యునికి కొన్ని లక్షలిచ్చితిని. 26-వ క్లాజుప్రకారము దాక్షిణ్యము చూపదగిన సందర్భములలో దాక్షిణ్యము చూపబడుచున్నదా లేదా అని స్వయముగా పరిశీలించగలనని వాగ్దానపూర్వకముగా చెప్పుచున్నాను. క్రొత్త పరిశ్రమలకు అపకారము కలుగనియ్యను. ఎట్టి పరిశ్రమలకైనను అపకారము కలిగెననితోచునో ఈ బిల్లు తగినరీతిగా సవరించు బిల్లుమ ప్రవేశపెట్టెదను."

బిల్లు నెగ్గెను. రేపు ఆర్థిక బిల్లుమీద చర్చ జరుగును. (అ. ప్రె.)

'బొంబాయి కార్మికసమ్మె

పనివారికి సాహాయ్యము

బొంబాయి, మార్చి 20:— సమ్మె జేయుచున్న కార్మికులకు సాహాయపడుటకు బొంబాయిపౌరుల సాహాయ్యసంఘము ఏర్పడెను. సమ్మెజేయుచున్న ఒకలక్ష 60 వేల వేల పనివారలసాహాయ్యమునకై దేశమునలనుండే ప్రజలందరు తమకోలిచినసాహాయ్య మొసగవలెనని విజ్ఞప్తి ప్రకటించుటకు శ్రీ యన్. యం. జోషిగారి అధ్యక్షతను భారతసేవాసంఘ భవనమున జరిగినసభలో తీర్మానింపబడెను.

కార్మికులు వేతనములు పుచ్చుకొనుట

ఫిబ్రవరిమాసము జీతములను పనివారు 105000 మందికైగా పుచ్చుకొనిరని మిల్లుయజమానుల సంఘకార్యదర్శి చెలుపుచున్నాడు. వారిలో నూటికి 95 మంది తమ హెచ్చువరల భత్యమును కూడా పుచ్చుకొనిరి. ఇతరులకు యింకా జీతములు బట్వాడాచేయబడుచున్నది. బొంబాయిలో మైత్రియునీద 160000 మంది నేతమిల్లు కార్మికులు గలరు. (అ. ప్రె.)

బొంబాయిసమ్మె శిక్షలు

బొంబాయి, మార్చి 20:— సమ్మెకట్టిన ఒకమిల్లు పనివాడు కొబ్బరిచెట్టు ఎక్కి కమిషనర్ ఉత్తర్వులనల్లంఘించి లోపలివారిని పనిమాని రమ్మనినందుకు మేజిస్ట్రేటు నిందితుడు 15 రూ జరిమానానుగాని, వారం కఠిన శిక్షగాని అనుభవించవలెనని తీర్పుఇచ్చెను. (అ. ప్రె.)

గోరఖ్పూరు చక్కెరమిల్లుల సమ్మె

లాఠీఛార్జిలో 25 మంది గాయపడుట

గోరఖ్పూరు, మార్చి 20:— గూగ్లిలో నిన్నటిరోజున సమ్మెదార్లు ఒక మిల్లును, పికెటింగుజేయగా వారిని చెదరగొట్టుటకు పోలీసులు లాఠీచార్జి జేసిరి. అందు 25 మందికి గాయములు తగిలెను. ఒకని స్థితిమాత్రము ప్రమాదకరముగా నున్నదని తెలియుచున్నది. పికెటింగు సందర్భమున ఫరేందాలో 13 మంది అరెస్టు చేయబడిరి. కాప్టెన్ గ్యాంగిలో పికెటింగుకుగాను 11 మంది అరెస్టుచేయబడిరి. ఒక నెల శిక్షింపబడిరి. (అ. ప్రె.)

కలకత్తా విద్యార్థుల సమ్మె

కలకత్తా, మార్చి 20:— విద్యార్థుల సమ్మె యింకా ఎక్కువగా వ్యాపించినది. మూడు కాలేజీలలో మాత్రము సమ్మె బోరుగా సాగుచున్నది. ఈ కళాశాలల యొక్క విద్యార్థులెల్లరు తరగతులను వదలి బయట తిరుగుచూ కేకలుచేయుచుండిరి

మరి రెండు కాలేజీలందు కొద్దిమంది హాజరైయథాప్రకారముగా తరగతులు జరిగెను. ఎట్టి ఉపద్రవకరమగు సంభవము జరుగలేదు. విద్యార్థులు ఒక ఊరేగింపును నేడుదయమున జరిపి, తరువాత సభజేసి, విద్యార్థుల అరెస్టులను నిరసించుచూ ఉపన్యాసము లొసగిరి. (అ. ప్రె.)

నౌకా విఘాతములు

—(*)—

గతవారమున 9 నౌకలు

నిన్న ఒక పరాసు నౌకమునిగెను

లండను, మార్చి 19:—

"ఆఫ్రికెస్ అగస్టిన్" అను పరాసు నౌక (8137 టన్నులు) ఇంగ్లాండు తూర్పు తీరమునందు గనికితగిలి మునిగిపోయెను. నావికులలో ఇద్దరు మరణించిరి. మిగిలినవారల సురక్షితముగ సముద్ర తీరమునకు చేర్చబడిరి. సముద్రతీరమునందలి ప్రజలు దూరముండగనే నౌక మునిగిపోయెను.

(రూటరు)

"గ్రాఫ్ స్పీ" నావికుల ప్రవాసము

బూనస్ ఎయిర్సు, మార్చి 19:—

"గ్రావ్ స్పీ" నౌకకు సంబంధించిన జర్మను నావికులలో 100 మంది ఎండోజాకు చేరిరి. వారనలు యుద్ధానంతరమువరకు ప్రవాసమునందుండబడుదురు. మిగిలినవారితరరాష్ట్రీయులకు పంపబడుదురు. (రూటరు)

గతవారమున 9 నౌకలు

లండను, మార్చి 19:—

బ్రిటిషునౌకాదళశాఖవారి టులు ప్రకటించుచున్నారు:—గత ఆదివారముర్రాత్రి 12 గంటలతో ముగిసిన వారమునందు, బ్రిటిషు, పరాసు నౌకలు ఇతర దేశములనౌకలు అన్నియు కలిపి 9 నౌకలు శత్రువులచే మునుచబడెను. వీని పరిమాణము 23992 టన్నులు. వానిలో మూడునౌకలు బ్రిటిషువారివి (5499 టన్నులు) రెండు, పరాసువారివి (3171 టన్నులు) నాల్గు నౌకలు (15821 టన్నులు) తటస్థదేశములవి. బ్రిటిషు యుద్ధనౌకల రక్షణతో ప్రయాణమొనర్చు నౌకలు ఏవియును మునుచబడలేదు యుద్ధము ప్రారంభమైన 27 వారములలో దామాషాయైని చూచినచో, ఈ వారము మునుచబడిన నౌకల పరిమాణము చాల తక్కువ. వీనిలో అధికభాగము మందుగనులవలన మునిగినవి. ఫిబ్రవరి 24 నుండి నేటివరకు జలాంతర్గాములచే రెండు నౌకలు మాత్రమే ముంచబడెను. శత్రు జలాంతర్గాములలో చాలభాగము ధ్వంసమొనర్చబడెను. ఇంకను మిగిలియున్న జలాంతర్గాములు, భయపడి నేదదేరుటకు సురక్షితముగ నితర ప్రాంతములకు పారిపోయినటులు గన్పించుచున్నది.

జర్మనులు మూడు నౌకలను గోల్పోయిరి. ఇవిగాక 33003 టన్నుల పరిమాణము గల నౌకలు, జట్లాండు తీరమున భగ్నమయ్యెను.

"స్కాపాఫ్లో" పై జర్మను దాడి

విపులమైనది

లండను, మార్చి 19:—

"స్కాపాఫ్లో" వద్దనున్న బ్రిటిషు యుద్ధనౌకా నిలయముపై జర్మను విమానములు నిన్న జరిపిన దాడినిగురించి హాలీఫాక్స్ ప్రభువు నేడు ప్రభువుల సభలయందు ప్రకటనగావించుచు శత్రువులదాడి పూర్తిగవిఫలమైనదనెను. తనకు దెలియవచ్చిన వివరముల బట్టి చూడగా, శత్రువిమానములు యుద్ధముతో సంబంధముకాని సాధారణ ప్రజలపై బాంబులవేయుటకు ద్దేశించినటుల గన్పించుచున్నది. కాని, ఆ విమానముల బాంబులు బ్రిటిషుపౌరులపైబడినవి గనుక ముందు ముందు దనుబట్టి బ్రిటిషువారుగూడ అట్టిపద్ధతులనే అవలంబింపదగునను వాదముతో నేను ఏకీభవించుటలేదు.

రష్యా - ఫిన్లాండు యుద్ధమునుగురించి హాలీఫాక్సుప్రభువు మాటలాడుచు నిటులనుడిచెను. జర్మనీని ఓడించుటయే బ్రిటిషు ప్రభుత్వమువారి స్థిరసంకల్పము. రష్యాతో మనకుగలసంబంధములకు భంగముగలుగునను కారణముచే జర్మనీనోడించుట కవసరమగుసర్యలలో జేనినిగాని ప్రభుత్వమువారేగాత్రమును వదలరని సభవారు నమ్మవచ్చును. బ్రిటిషు ప్రభుత్వము వారి విధానమును ప్రస్తుత మంతకంటె స్పష్టముగ వివరింపజాలను.

జెన్నరు కనుమవద్ద హిట్లరు మస్సులోనీల సమావేశమునందేమి జరిగెనో నేను చెప్పజాలను. గాని అనంట నేమి జరిగినను ఎట్టిపరిస్థితులు సంభవించినను గూడ యెదుర్కొనుటకు బ్రిటిషుప్రభుత్వమువారు సిద్ధముగనున్నారు. కాలము బ్రిటిషు దేశమునకనుకూలముగ నున్నది. సంగతి సందర్భములను ప్రమాదములను ఆలోచింపకుండ పోరాటమును సాగింపవలెనని చెప్పుట కంటె సాహసముండజాలదు. జర్మనీని ఎటులపైనను శిథిలమొనరించుటకుమరతుల విధించి కసిదీర్చుకొనుట నభిలాష బ్రిటిషుప్రభుత్వమువారికేమాత్రమునులేదు. స్వాతంత్ర్యము అపహరింపబడిన జాతులకు తిరిగి స్వాతంత్ర్యము సమకూర్చుటయు, ప్రపంచశాంతిని సుస్థిరమొనర్చుటయు మాత్రమే బ్రిటిషు ప్రభుత్వమువారి యుద్దేశము. అని హాలీఫాక్సు ప్రభువుపలికెను. (రూటరు)

తటస్థ రాజ్యముల నావలపై బాంబులు

హాలండునావ గనితగిలి మునిగిపోవుట

లండను, మార్చి 20:—

నేటిదినము స్కాట్లాండు ప్రాంతము బ్రిటిషు యుద్ధనావల కాపలాతో కొన్ని వర్తకనావలు ప్రయాణ మొనర్చుచుండ, జర్మని విమానములు వీటి నెదరించి బాంబులను వేసినవనియు రెండు తటస్థ రాజ్యముల నావలకు దెబ్బలు తగిలినవనియు బ్రిటను నావికాశాఖవారు ఒక ప్రకటన గావించిరి. జర్మని విమానములను బ్రిటను విమానములు ఎదరించి తరిమివేసినవి. ఈ రెండు నావలలో ఒకటి నార్వే నావ. రెండవది స్వీడను నావ. స్వెంట అను నార్వే నావ 1267 టన్నుల ప్రమాణముగల నావ. ఈ నావకు బలమగు దెబ్బలు తగులుటనే నావికులు ఈ నావను వదలివేసిరి. ఉట్లెక్కప్పన అను 1599 టన్నుల ప్రమాణము గల స్వీడను నావకు కూడ దెబ్బలుతగిలినవి. 721 టన్నుల ప్రమాణముగల టోరావిల్సి అను మరియొక నార్వేనావకు దెబ్బలు తగిలినట్లు తెలియుచున్నది.

జర్మని అధికారుల ప్రకటన

బర్లిను, మార్చి 20:—

స్కాపఫ్లో ప్రాంతమున బ్రిటిషు యుద్ధనావలచే సంరక్షింపబడి ప్రయాణ మొనర్చుచున్న నావలను జర్మని వైమానికులు ఎదరించి దెదరగొట్టిరనియు కొన్ని నావలమునిగిపోయినవనియు మిగిలిన వాటికి బలముగ దెబ్బలు తగిలినవనియు జర్మని అధికారులు ప్రకటించుచున్నారు.

హాలండునావ మునిగిపోవుట

ఆంస్టరుడాం, మార్చి 20:—

పెట్రోలు తీసికొనిపోవుట కుపయోగపడు పోబాస్ అను 7412 టన్నుల ప్రమాణము గల హాలండునావ నేటిదినము బ్రిటను సముద్ర ప్రాంతమున మందుగనితగిలి మునిగిపోయినదని వార్త వచ్చినది. నావయందున్నవారిలో 30 మంది సంరక్షింపబడిరనియు 5 మంది జాడలు తెలియుట లేదనియు ఒక ప్రకటన గావింపబడినది. యుద్ధము ప్రారంభమైన పిమ్మట పోబాస్ నావతో కలసి మొత్తము 25 హాలండు నావలు మునిగిపోయినవనియు, మునిగిపోయిన నావల ప్రమాణపు మొత్తము 95598 టన్నులనియు 276 మంది హాలండు నావికులు మరణించిరనియు తెలియుచున్నది.

నిషిద్ధ సరకుల కంట్రోలు

ఇటలీ ఆక్షేపణకు

బ్రిటను సమాధానము

రోము, మార్చి 20:—

బ్రిటిష్ ప్రభుత్వమువారు అనుసరించుచున్న నిషిద్ధ పదార్థముల కంట్రోలు విధానము ననుసరించి జర్మని నుండి ఇటలీకి ఎగుమతియగుచున్న బొగ్గును స్వాధీనపరచుకొనినందులకు ఆక్షేపణ తెలుపుచు ఇటలీ ప్రభుత్వమువారు మార్చి 8-వ తేదిన బ్రిటిష్ ప్రభుత్వము వారికి ఒక సందేశమంపియుండిరి. ఈ సందేశమునకు బ్రిటిష్ ప్రభుత్వమువారు పంపిన ప్రత్యుత్తరమును నేటిదినము రోమునగరమునందలి బ్రిటను రాయబారి కాంటు కెయినోగారి కందజేసిరి.

బ్రిటను ప్రత్యుత్తరము

బ్రిటిష్ ప్రభుత్వమువారి ప్రత్యుత్తరము ఈ క్రింది ధోరణియందున్నది:—

నిషిద్ధ సరకుల కంట్రోలు విషయమై అంతర్జాతీయ నియమములను పాటించుసందర్భమున శత్రువులు అంతర్జాతీయ నియమములనేగాక మానవకారుణ్య సూత్రములనుకూడ పాటించుటలేదను విషయమును మరువకూడదు. జర్మనివారు అంతర్జాతీయ నియమముల నుల్లంఘింప వచ్చుననియు బ్రిటిష్ వారు మాత్రము తూచాతప్పక పాటింపవలయుననియు వాదించుట ఉచితముకాదు. జర్మనీ వారివలెనే అంతర్జాతీయ నియమములను మంటగలిపి తటస్థరాజ్యముల నావలను ముంచవలయునను ఉద్దేశము బ్రిటనుకు లేదు. కాని యుద్ధస్వత్వములను బ్రిటిషువారు చలాయింపక తప్పదు. అయినను ఈకంట్రోలు విధానమున ఇటలీకిని ఇతర తటస్థరాజ్యములకును అనవసరమగు ఇబ్బంది కలుగని విధమున బ్రిటిషు ప్రభుత్వమువారు జాగ్రతపడుచున్నారు. ఇటలీ ప్రభుత్వముతో సంప్రదించి, ఇటలీనౌకల రాక పోకల కెట్టి ఆలస్యము కలుగని విధమున పశ్చిమ మధ్యధరాసముద్రమున కంట్రోలు విధానము అమలుజరుపబడుచున్నది సాధ్యమైనంతవరకు తటస్థ రాజ్యములకు ఇబ్బంది కలుగనివిధమున బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ హక్కులను చలాయించెదరు.

పోలెండుపై దురాక్రమణ

జాతిసమితిలో ప్రస్తావించుటకు

తరుణముకాదు

లండను, మార్చి 20:—

పోలెండుపై జర్మనీ సాగించిన దురాక్రమణ గురించి జాతిసమితిలో ప్రస్తావించి, 17వ నిబంధనక్రింద చర్య తీసుకొనుట ప్రభుత్వము కోరునా యన్న ప్రశ్నకు సమాధాన మిస్తూ, ఈఘట్టములో ఆసంగతి జాతిసమితిలో ప్రస్తావించుటకు సమయముగాదని ప్రభుత్వమువారిభావమని బట్లరుగారు తెలిపిరి. (రూటరు)

బ్రిటిషు ప్రభుత్వపు యుద్ధ నిర్వహణ

విమర్శలకు స్టాన్లీగారి సమాధానము

తటస్థుల చర్యవలన నేర్చుకొన్న పాఠములు

(రూటరు)

లండను, మార్చి 20:—

జేశరక్షణ ప్రజాహిత చింతన ఉపన్యసిస్తు ఫిన్లండు వ్యవహారమున బ్రిటిషుప్రభుత్వపు పిరికితనము, సాహసరాహిత్యము గురించి విదేశపత్రికల విమర్శలను యుద్ధమంత్రి ఆలివరు స్టాన్లీగారు ప్రస్తావించి, ఇట్లనిరి:—

"ఈ విమర్శలు ఎందుకు? తటస్థుల హక్కుల విషయమున మేము అర్ధాత్మ్యాదయము కలిగియున్నందున, అవి భంగమొనర్పక వదలినందునకేకదా. మాకు తటస్థులనేర్పు ప్రారంభించినది చాలా ప్రమాదకరమైన పాఠము. అది నేర్చుకొనడానికి మేము చాలా యిష్టపడవచ్చునుకూడ. తటస్థుల హక్కులను సరకుగానని వారికి లాభముపొందుచుండెనని ఇంతకుపూర్వము తెలుసుకొంటిమి. తటస్థులహక్కులను సరకుగానని వానినే వారు మెచ్చుకొంటూరనే సంగతి ఇప్పుడు నేర్చుకొంటున్నాము. ఆ పాఠము నేర్చుకొన ఈదేశములో యిష్టపడుతగినశిష్యులు ఉంటారు.

రాజీకి తావులేదు

నాజీ సవాలు ఫ్రాన్సుకు, బ్రిటనుకు మాత్రమేగాక, బ్రిటనులాంటి జీవితము భావస్థితికల అన్ని దేశములకు సవాలుగా నున్నంత మూల ప్రధానముగానున్నదని స్టాన్లీగారు పల్కిరి.

ప్రపంచములో అనేక లక్షలమంది "దానిలోకి చేరక బయటనుండు శ్రేయస్సు?" అని ఆలోచించేవారు ఉన్నారు. నిజముగా వారు అందులోదిగే ఉన్నారు.

వారందులో ప్రత్యక్షంగాపాల్గొనకపోవచ్చును. లేదా, పిరికితనము, స్వార్థపరత్వమువలన ప్రతిపక్షమునకు సహాయపడుచుండవచ్చును. అయినా, ప్రారంభమైన ఈపోరాటఫలితముగురించి తాము ఉదాసీనంగానుండగలమని వారుభావించకూడదు. విమానమునకు ఒకమహాసముద్రము అడ్డుగానుండవచ్చును. కాని, భారమున కది ఆటంకముగా నుండజాలదు."

ఈయుద్ధములో రాజీమార్గమున ఏమి తేలజాలదన్నవిధముగా నాజీసవాలు మూలాధారములకు చెందియున్నది. "మనకు కావలసినది ఒక్కటే గారంటీ. అదియేమనగా, తమ దొంగలపద్ధతి ప్రభుత్వము లాభముగానుండజాలదు, ఉండదు, అని జర్మనులు నేర్చుకొనవలెను. అని స్టాన్లీగారనిరి.

"ఫోనీ" యుద్ధము

ఇది "ఫోనీయుద్ధమన్న విదేశవిమర్శగురించి ప్రస్తావించి స్టాన్లీగారిట్లనిరి. "ఈ మాటముట్టి యుద్ధమునుండి గ్రహించబడినది. అక్కడప్రజలు బాగాభోంచేసి ఇతరులు ఒకరినొకరు కొట్టుకొనుచుండగాచూస్తూ, తమకేమి ఉపద్రవము లేకుండ వారినిమరింత కొట్టుకొనండి యని ప్రోత్సహిస్తారు.

ఓర్పుకావాలి

ఇంకా ఎక్కువశక్తి, ఊహ, ఉపక్రమణశక్తి అవసరమని చెప్పి విమర్శనుగురించి ప్రస్తావిస్తూ స్టాన్లీగారిట్లనిరి: "సాహసములేనందున పోగొట్టుకొన్న యుద్ధములలో మిలిటరీ చరిత్ర సగము నిండియున్న మాట నిజమే కాని, తక్కిన సగము ఓర్పులేనందువలన పోగొట్టుకొనబడినవన్న మాటగూడ తథ్యమే. మేము ఈ యుద్ధమున దిగివప్పుడు విజయము కల్గునని నాకు నమ్మకముండినది. ఇవాళకూడ ఆనమ్మకముతోనే ఉన్నాను. అకారణ ఆశ్యాశ, అకారణ నిరాశ అనే రెండు మాయలకు మధ్యమార్గముల నడవ వలసిన వనుట కంటె ఎక్కువ మంచిపలహా ఈదేశప్రజలకు నాకు కనపడుటలేదు." జర్మనీ మిలిటరీ యంత్రాంగ పరిశోధన అవసరములేకుండా జర్మనీ కూలిపోతుందనే భావన విపరీత ఆశాపూరిత భ్రమ యని స్టాన్లీగారనిరి.

సమ్నరువెల్సుగారి రాక

కామన్సులో ప్రశ్న

లండను, మార్చి 20:—

సమ్నరువెల్సుగారి రాక ప్రాముఖ్యతగురించి యూనైటెడువ్టేట్సు ప్రభుత్వమునుండి భోగట్టా సంపాదించుటకు బ్రిటిషుప్రభుత్వము ఏమైనా ఏర్పాటుచేసారాయని కామన్సులో ప్రశ్నవేయగా, "ఈ ముఖ్యమైనరాక"వల్ల తేలినభోగట్టాను తెలుపుటకు యునైటెడువ్టేట్సుప్రభుత్వమువారి మర్యాదపై ఆధారపడియుండెదనని బట్లరుగారు తెలిపిరి. (రూటరు)

పెట్సమో నికిల్‌గనులు

వశపరచుకొనుటకు

రష్యాప్రయత్నము

స్టాక్‌హోం, మార్చి 19:—

ప్రసిద్ధిగాంచిన పెట్సమో నికిల్ గనులలో బ్రిటిషువారి పలుకుబడి లేకుండ చేయుటకు రష్యావారు ప్రయత్నించుచున్నటులు ఆఫ్టన్ బ్లాడెటుపత్రిక వ్రాయుచున్నది. ఫిన్లండుతో రష్యాకు జరుగనున్న వర్తకరాయబారముల సమయమున పెట్సమో నికిల్‌గనులను, ఇతరలోహములను వశపరచుకొనుటకు రష్యావారు ప్రయత్నింతురని పత్రికావిలేఖరి వ్రాయుచున్నాడు. (రూటరు)

స్కాండినేవియా రాజ్యముల ఒడంబడిక

—(*)—

ప్రతికూలాభిప్రాయమును రష్యా ప్రకటించుట

రష్యా ఫిన్లాండు ఒడంబడికను రెండు రాజ్యములు ఆమోదించుట

మాస్కో, మార్చి 20:—

మూడు రాజ్యముల సరిహద్దులను స్వాతంత్ర్యమును సంరక్షించుకొనుటకై ఫిన్లాండు నార్వే స్వీడనులు ఒడంబడిక గావించుకొను విషయమై రష్యా ప్రభుత్వమువారికి ఆక్షేపణలేదని కొన్ని దినములక్రితము ప్రకటింపబడినవార్త నిరాధారమైనదనియు' ఇట్టి ఒడంబడిక రష్యానుద్దేశించియే జరుగును కావున ఇది రష్యా ఫిన్లాండు ఒడంబడికకు విరుద్ధకార్యమని రష్యా అధికారులుఅభిప్రాయపడుచున్నట్లు టాస్ ఏజెన్సీ ఒక ప్రకటన గావించినది.

లండను, మార్చి 20:—

టాస్ ఏజన్సి ప్రకటన ఫిన్లండు స్వీడను ప్రభుత్వములకు ఆశ్చర్యము కలుగజేసినది. కేవలము ఆత్మ సంరక్షణకై ఈ ఒడంబడిక జరుగుననియు, ఒక రాజ్యము నుద్దేశించి ఒడంబడిక కుదుర్చుకొన వలయునను అభిప్రాయము ఎవరికిని లేదని ఫిన్లండు స్వీడను విదేశాంగ మంత్రులు ప్రకటనలు గావించిరి. రష్యా అంగీకరింప గల ఒడంబడిక కుదర గలదనియే స్వీడను ప్రభుత్వమువారు అభిప్రాయ పడుచున్నారు.

రష్యా ఫిన్లండు ఒడంబడిక

మాస్కో, మార్చి 20:—

రష్యా ఫిన్లండు ఒడంబడికను రెండు దేశముల పార్లమెంటు సభలు ఆమోదించుటచే సంతకములు చేయబడిన సంధి పత్రములను ఉభయ రాజ్యములప్రతినిధులు మాస్కోలోమార్చుకొనిరి.

ఫిన్లాండు రాజ్యభాగములను రష్యా స్వాధీనపరచుకొనుట

హెలిసింకి, మార్చి 20:—

రష్యా ఫిన్లాండు ఒడంబడికననుసరించి కెరలియను ఇస్తుమస్‌లో రష్యాకిచ్చబడిన రాజ్యభాగమును రష్యావారు స్వాధీనపరచుకొనుచున్నారు. వీబర్గు పనిమాపమున ఏర్పరచుకొనిన నూతన సరిహద్దులవరకు రష్యా సేనలు చేరినవి. ఈ ప్రదేశమునందున్న ఫిన్లాండు ప్రజలుఅందరు తమ నివాసములను ఖాళీచేసి ఫిన్లాండుచేరి యున్నారు.

బ్రిటిషు రక్షణ సన్నాహములు

కామన్సులో ప్రశ్నలు

లండను, మార్చి 20:—

ఇటీవల స్కాపాఫ్లోమీద విమానదాడి జరుగుటబట్టి రక్షణల పునర్నిర్మించుట గురించి ఆలోచిస్తున్నారా యని కామన్సుసభలో అడుగగా, చర్చిల్‌గారిట్లు జవాబిచ్చిరి:—

"స్కాపాఫ్లోయొక్కయు, అన్ని నౌకాదళ స్థానములయొక్కయు రక్షణలగురించి, ముఖ్యముగా శత్రుదాడి ఫలితములబట్టి, అప్పుడప్పుడు పునర్విమర్శింపబడుచున్నది. వచ్చే మాసములలో జరిగే యుద్ధములలో ఇలాంటి దాడులు వరుసగా జరుగగలవని మనము అనుకోవచ్చును. వాటిని ప్రతిఘటించడానికి, బదులియ్యడానికి మా శక్తి కొద్ది ప్రయత్నిస్తాము. (హర్షధ్వనులు) స్కాపాఫ్లోమీద అవకతవకగా నడిపింపబడిన దాడిని చాలా ముఖ్యమైన మిలిటరీచర్యగా వర్ణించడానికి శత్రువుచేసే ప్రయత్నము అర్థవంతములుగన, ఆశాకరములుగ నున్నది."

అమెరికను విమానములను ఇంకా కొనుటకు మాటలు చాలించలేదనిన్నీ, అవి మామూలుగా నడుస్తున్నవనిన్నీ సర్ కింగ్స్లీవుడ్‌గారు కామన్సు సభలో ఇవాళ సాయంత్రం తెలిపారు.

యూదులు సైన్యములో చేరుట

యుద్ధము ప్రారంభమైన తర్వాత, సముద్రాంతరమున సైనికసేవ యొనర్చుటకుగాను 1709 మంది యూదులు, 892 మంది అరబ్బులు పాలస్తీనాలో చేరిరని మాల్కాం మాక్డనాల్డుగారు కామన్సుసభలో తెలిపిరి. 742 మంది యూదులు, 306 మంది అరబ్బులు కలిగి, ఈ వరకే ఫ్రాన్సులోనున్న అస్లిలియరీ మిలిటరీకోరు ఈ లెక్కలలో చేరుచున్నది. (రూటరు)

వార్సాలో అమెరికా రాయబారి కార్యాలయం

తీసివేయవలయునని జర్మనిప్రభుత్వపు కోరిక

వాషింగుటను, మార్చి 20:—

వార్సాలోనున్న అమెరికా రాయబారి కార్యాలయమును తీసివేయవలయునని జర్మనీ ప్రభుత్వమువారు అమెరికా ప్రభుత్వమువారిని కోరిరి. మార్చి 20 వ తేదిలోపుగ ఈ పని జరుగవలయుననికూడ సూచింపబడెను. ఈ విషయమున తమకుగల హక్కులను వదలుకోకుండ జర్మన ప్రభుత్వము వారి కోరికను అంగీకరించినట్లు అమెరికా ప్రభుత్వము వారొక ప్రకటన గావించిరి.

జర్మని విమానాశ్రయముపై బ్రిటిషువైమానికులదాడి

శత్రువిమానములు రైలుమార్గం ధ్వంసము చేయబడుట

కొన్ని బాంబులు

డెన్మార్కు రాజ్యభాగముపై బడుట

లండను, మార్చి 20:—

జర్మని రాజ్యభాగములలోచేరిన సిల్టుద్వీపము ఉత్తరసముద్రములో జర్మనికి పడమటిదిక్కున డెన్మార్కుకు సమీపమున నున్నది. ఈద్వీపపు దక్షిణపుదిక్కునున్న హార్నుమునగరము జర్మనీ వైమానికకేంద్రమై యున్నది. స్కాట్లాండుపై దాడులు సలుపుచున్న శత్రువిమానములు ఈకేంద్రముల నుండియే బయలుదేరుచున్నవని తెలియుచున్నది.

60 విమానములు దాడిసలుపుట

హార్నము విమానాశ్రయము నెదిరించుటకై 60 బ్రిటనువిమానములు నిన్నటిదినం దాడిపెడలినవి. రాత్రి 10 గంటలకు ఈదాడి ప్రారంభమయ్యెననియు, ఉదయము 2-40 గంటలవరకు బ్రిటిషు విమానములు ఈ ప్రాంత్యములందే తిరుగుచూ బాంబులువేయుచుండెనని తెలియుచున్నది. యుద్ధము ప్రారంభమైన పిమ్మట ఇన్ని విమానములు ఒకటేపర్యాయము ఏశత్రువుల కేంద్రము నెదిరింపపంపబడలేదని తెలియుచున్నది.

విమానాశ్రయమునకు కలిగిననష్టము

లండను, మార్చి 20:—

ఉదయమసురికి ఈదాడియందు పాల్గొనిన విమానములన్నియు ఒకటివెనుక ఒటిక ఇంగ్లండు చేరెను. ఉదయము 5-30గంటలకు కడపటివిమానము ఇంగ్లండుచేరెను. ఈదాడివల్ల శత్రువిమానాశ్రయమునకు కలిగిన నష్టముగురించి బ్రిటను వైమానికులు ఈక్రింది వివరములను తెలిపిరి. బ్రిటను విమానములనుండి వేయబడిన బాంబులు కొన్ని సూటిగ విమానాశ్రయమునందున్న శత్రువిమానములపై పడెను. రెండు విమానములు పూర్తిగ తగులబడిపోయినవి. కొన్ని బాంబులు రయిలుమార్గమును ధ్వంసముచేసినవి. ఈకారణమువల్ల నేటిదినమంతయు రయిలు నడవలేదు. జర్మనిసైనికులు నేలనుండియే బ్రిటిషు విమానములపై తుపాకులను కాల్చిరిగాని బ్రిటిషువిమానములనెదరించుటకు శత్రువిమానములు పంపబడలేదు. బాంబులప్రేలుడువల్ల విమానాశ్రయము చుట్టుప్రక్కలనున్న భవనములు కొన్ని తగులబడెననియు, సిల్టుప్రక్కనున్న డెన్మార్కుకు చేరిన రోమిడ్వీపమునందున్నవారికి నేటిదినము ఉదయము మంటలు కనుపడెననియు రోపెను హేగెనునుండి వార్తవచ్చినది. నేటిదినము ఉదయము 8 గంటలకు రెండు బ్రిటిష్ విమానములు సిల్టుద్వీపముపై తిరిగి నిన్నరాత్రి జరిగిన దాడివిల్ల కలిగిన నష్టమును చూచి వచ్చినవనియు శత్రువిమానములు పిటి నెదరించినను ఎట్టినష్టము లేక వైమానికులు తిరిగి వచ్చిరని ఒక అధికార ప్రకటన గావింపబడినది.

జర్మని అధికారుల ప్రకటన

బర్లిను, మార్చి 20:—

బ్రిటను వైమానికులు హార్నుముపై దాడిజరిపిరనియు, కొన్ని బాంబులు వేయబడెననియు, ఈ బాంబులు సురిక్షిప్తీటిలోపడుటచే విమానాశ్రయమునకు అత్యల్పమగునష్టము కలిగినదనియు, సౌష్టవమగు జర్మని సంరక్షణపుటేర్పాటుల ఫలితముగ బ్రిటిష్‌వైమానికులు దాడివల్ల ఎట్టినష్టము కలుగలేదనియు, ఒక బ్రిటనువిమానము ధ్వంసముచేయబడెననియు జర్మని అధికారులు ఒక ప్రకటన గావించిరి.

డెన్మార్కు రాజ్యభాగముపై బాంబులు పడుట

కోపెన్హాగెన్, మార్చి 20:—

బ్రిటిష్‌వైమానికులు సిల్టుపై జరిపిన దాడిసందర్భమునకొన్ని బాంబులు జర్మనీరాజ్యభాగమునకు చేరిన హెలిక్ ద్వీపముపై పడెననియు, ఒకఇల్లు పూర్తిగ ధ్వంసమైన దనియు వార్త వచ్చినది. పానోద్వీపముపై 4 బాంబులు పడినవి. డెన్మార్కుపై ప్రయాణమొనర్చి డెన్మార్కు రాజ్యభాగముపైబాంబులువేసిడెన్మార్కు తాటస్థ్యము భంగపరచినందులకు ఆక్షేపణతెలుపుచు డెన్మార్కుప్రభుత్వమువారి పక్షమున లండను నగరమునందలి డెన్మార్కు రాయబారి ఒకసందేశమును బ్రిటిషు ప్రభుత్వమువారికి అందజేసిరి.

ఇటలీ రుమేనియా వర్తకపు టాడంబడిక

రోము, మార్చి 20:—

ఇటలీ రుమేనియా ప్రభుత్వములు ఒకవర్తకపు టాడంబడిక గావించుకొనిన వనియు, బుకారెస్టులో రెండు రాజ్యముల ప్రతినిధులు ఒడంబడికయందు సంతకములు చేసిరనియు ఒక ప్రకటన గావింపబడినది.

బల్గేరియా తాటస్థ్యము-ప్రధానిప్రకటన

సోఫియా, మార్చి 20:—

నేటిదినము బల్గేరియా పార్లమెంటుసభలో బల్గేరియా ప్రధానమంత్రిగా రుపన్యసించుచు బల్గేరియా ప్రభుత్వము తటస్థముగనున్నను అవసరం ఏర్పడినచో స్వాతంత్ర్యసంరక్షణకు పోరాటముసలుప బల్గేరియావేన సిద్ధముగనున్నదని నూటించిరి.

ఎప్పుడు నీరసమే

అందువల్ల ఆమెకు చికాకుదనము హెచ్చెను

ఇతరులతో కలిసిమెలిసి యుండలేకపోయెను

క్రూశ్చెన్ సాల్ట్సు ఆమె కష్టములను తొలగించెను.

"నా వయస్సు 39 సంవత్సరములు" అని ఒక స్త్రీ వ్రాయుచున్నది. "ఒకొక్కప్పుడు నూరేండ్లమనిషిగా మారిపోవుచుండును. కారణము లేకుండగనే ఎల్లప్పుడు నీరసముగా నుండెడిది. అందువల్ల మనసుకు చికాకువేసి ప్రతివారితోను గొడవపడుచుండెడిదానను. ఇతరులతో కలిసిమెలిసి నివసించుటకు అవస్థపడవలసెడిది. పనిచేయుటకు బొత్తిగా ఓపికలేదు. ఈ బ్రతుకు బ్రతుకుటకన్న మరణించుటయే మేలని అనుకొనుచుండెడిదానను. ఇదంతయు బలహీనత వలన యేర్పడిన దని, మా డాక్టరు చెప్పెను. తగువాత క్రూశ్చెన్ సాల్ట్సు వాడ మొదలిడితిని. అద్భుతమగు ఫలితము గోచరించెను. కొన్నాళ్లకు మనిషి మారిపోతిని. ఇపుడు నాకు జీవితము ఆనందమయముగా నున్నది. ఎటువంటి పనినైనను సులభముగాచేయగలను. మంచిబలము పటుత్వము గూడ చేకూరినది." శ్రీమతి జి. యం.

చాలమందికి, ఆహారోగ్యమువలననే మనసుకు చికాకుదనము యేర్పడును. శరీరములో పలిభాగము శుభ్రముగా నుంచుకొననియెడల యిటువంటి జబ్బులు కలుగుచుండును. లోపల మలినము యావత్తు బైటికి వెడలగొట్టినచో నీరసము గూడ తగ్గి మంచి ఉత్సాహము యేర్పడును.

ప్రతిరోజు కొంచెము మోతాదు క్రూశ్చెన్ సాల్ట్సు తీసుకొనుచున్నయెడల దేహములోని విషపదార్థ మంతయు సమసిపోవును. రక్తమును శుభ్రపరచును. ప్రతి అవయవమునకు మంచి బలము శక్తికలుగును.

క్రూశ్చెన్ సాల్ట్సు ప్రతి మందుల దుకాణములోను స్టోరులోను బజారులోను దొరకును.

పశ్చిమరంగం

సార్ ప్రాంతమున సంఘర్షణము

మెట్లండు దీవులపై జర్మని విమానము

పారిస్, మార్చి 20:—

నిన్నరాత్రి సార్ ప్రాంతమున బ్రిటిష్ సైనికులు జర్మని సైనికులకు సంఘర్షణము జరిగినదనియు, బ్రిటిష్ సైనికులలో ఎవరికి గాయములు తగులలేదనియు జర్మని సైనికులు 5 మంది మరణించి రనియు ఒక ప్రకటన గావింపబడినది. మరియొక ప్రదేశమున గస్సీతిరుగుచున్న ఫ్రాన్సు సైనికులకు జర్మని సైనికులకు సంఘర్షణము జరిగినదనియు జర్మని సైనికులు పెక్కుమంది మరణించిరనియు ఒకవార్త వచ్చినది. వాసెజెన్ ప్రాంతమున జరిగిన సంఘర్షణమున పెక్కుమంది శత్రుసైనికులు బైదీలుగ పట్టబడిరి.

మెట్లండుపై జర్మని విమానము

లండను, మార్చి 20:—

మెట్లండు ద్వీపములపై నేటిదినము ఉదయము ఒక జర్మని విమానము తిరుగుచుండెననియు బ్రిటిషు విమానములు దీనిని ఎదరించి తరిమివైచినవనియు వార్త వచ్చినది.

జర్మని యుద్ధసామగ్రి మంత్రి

బర్లిను, మార్చి 20:—

సీజిఫ్రీడ్‌లైను నిర్మించినవారిలో ప్రధానులైన హెర్ టాడ్‌గారిని యుద్ధసామగ్రి మంత్రిగ హిట్లరుగారు నియమించిరి.

జర్మనీ వాటికను ప్రతినిధుల సంప్రదింపులు

లండను, మార్చి 20:—

బర్లిను లో పోపు ప్రతినిధిగనున్న అర్చిబిషప్ రోన్కాలి జర్మనీ ప్రభుత్వపు ప్రతినిధి నిన్నటిదినము బర్లిను లో సంభాషణలు ప్రారంభించిరనియు, ఈ సంభాషణల ఫలితముగ జర్మనివారికి పోపుగారికి స్నేహసంబంధము లేర్పడవచ్చుననియు, ఆస్ట్రియా పోలాండు దేశములలో తన అధికారములకు మినహాయింపు కలుగగూడదని పోపుగారిఉద్దేశ మనియు రోము రేడియోద్వారా ఒక వార్త ప్రకటింపబడినది.

ఆకుపీడు చందాదారుల కొక మనవి

మా ఆంధ్ర దైనిక పత్రిక - పవిత్ర వారపత్రిక మరి భారతి మాసపత్రికలను పై స్థలమున వారి స్వంత బాగ్యతపై అమ్ముటకు మా గణపవరం న్యూస్ వెంకటరమ శ్రీయుత మారెళ్ల కామేశ్వరరావుగారినే 20-3-40 తేదీ వెంపలు నియమించినారు మని తెలియుగోరెదము.

మేనేజరు

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ మార్చి నెల 21-వ తేదీ గురువారము

ప్రాచ్యపండితపరిషత్తు

అఖిలభారత ప్రాచ్యపండిత పరిషన్మహాసభ నేడు తిరుపతిలో సమావేశమైనది. ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ టి. ఏ. రామలింగంచెట్టియారుగారు ప్రతినిధులకు స్వాగతమొసంగుచు స్థలమాహాత్మ్యమును దెల్పిరి. అధ్యక్షులు పండిత మదనమోహన మాళవ్యాగారు తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర సన్నిధిని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య మహావిద్యాలయ యాజమాన్యమున నీ మహాసభ జరుగుటను గొనియాడిరి. మేమును ఆంధ్రమండలమున కీ గౌరవము గల్గినందులకు సంతోషించుచు తిరుపతిలో నూత్నముగ స్థాపింపబడిన విద్యాసంస్థ ఆంధ్రవిజ్ఞానమునుగూర్చి ప్రత్యేకపరిశోధనలజేయించుటకు దోడ్పడునని ఆశించుచున్నాము.

ఈ మహాసభకు అధ్యక్షులుగ నుండుట కంగీకరించిన పండిత మాళవ్యాగారు అస్వస్థతచేత రాలేకపోయినను తమ యుపన్యాసమును బంపి సభాసదులు ఆలోచించి తీర్మానించవలసిన యంశములనేకముగూర్చి ముఖ్యమగు సూచనల జేసి మహోత్కృష్టమగు సహాయమును జేసిరి. ప్రాచ్యవిజ్ఞానమునుగూర్చి పాశ్చాత్యులు పరిశోధించినంతగా మనదేశీయులు పరిశోధించలేదు. అందుకు దగిన అవకాశములు సాధనములును లేవు సుప్రశస్తగ్రంథాలయములు లేవు. కలకత్తాలో నున్న ఇంపీరియలు లైబ్రరీలో బ్రిటిషు మ్యూజియము లైబ్రరీలోనున్న పుస్తకములలో పదవవంతు లేవు. పరిశోధనకు గావలసిన వ్రాతప్రతులు, శాసనములు, నాణెములు, చారిత్రకపత్రము లెన్నో బ్రిటిషు మ్యూజియములో నున్నవి. ఈ దేశమున విశ్వవిద్యాలయములందును పరిశోధన లోన పద్ధతిని జరుగుటలేదు. ఈ పరిస్థితు లన్నింటిని వివరించుచు పండిత మాళవ్యాగారు ఒక సమాలోచనను జేసిరి. పరిశోధన కార్యములను అన్ని శాఖలలోను ప్రతి విశ్వ విద్యాలయమును ప్రతి పరిశోధన సంస్థయు జేయజాలవు. ఈ కార్యములను విచారించుకొనిఒక్కొక్కటిఒక్కొక్క విషయమున శ్రద్ధ వహించినయెడల పని జరుగునని వారియుద్దేశము. కొన్ని సంస్థలు పురాతనపు వ్రాతప్రతులను సమకూర్చి వానిని ముద్రించ వచ్చును. కొన్ని ఇస్లాము సారస్వతమును, కొన్ని ఇరేనియను సారస్వతమును, కొన్ని వేదాంతమును, కొన్ని భాషాశాస్త్రమును, కొన్ని పురాతనశాసనములను భారతదేశ చరిత్రను పరిశోధించవచ్చును. విశ్వవిద్యాలయములు యీ యంశము లన్నింటిని పోస్టు గ్రాడ్యుయేటు చదువునందు జేర్చవలెననియు వీరి సలహాయై యున్నది. వివిధ సంస్థలును యిటుల సహకారముతో పనిజేసినపుడే ధనవ్యయము యొక్కువై నను వివిధశాస్త్ర పరిశోధనలకును కార్యసాఫల్యమునకును అవకాశముండగలదు.

పరిశోధన మీ విధముగా జరుగుటకాలోచనల నెన్ని జేసినను అందుకు సాధనములవసరము. గ్రంథాలయములను నిర్మింపవలెననియు, పుస్తకములను ప్రచురించుచా రందరును ఒక్కొక్కగ్రంథమును యీ దేశములోని కేంద్రగ్రంథాలయమునకు బంపునటుల కాపీరైటు ఆక్టును సవరించవలెననియు, గ్రేటుబ్రిటనులోనున్న ఈ దేశమునకుసంబంధించినపరిశోధనా పరికరము లన్నింటిని యీ దేశమునకు యిచ్చివేయవలెననియు పండిత మాళవ్యాగారు చేసిన సూచనలు ఆచరణలోనికి వచ్చునటుల భారతప్రభుత్వముపై ఒత్తిడి కలుగజేయవలెను.

ఇకను మాళవ్యాగారు ఏయేయంశముల పరిశోధనలు జరుగవలెనో సూచించిరి. పురాతన యుగమును గూర్చియే గాక ఆధునిక యుగమునందలి విశేషములనుగూర్చియు జేయవలసిన పరిశ్రమ యెంతయో గలదు. దేశభాషలయందెంతయో వాఙ్మయము పెరిగినది. ఆ భాగములను హిందీలోను ఇంగ్లీషులోను ప్రచురించవలెననియు, అందువలన వివిధ రాష్ట్రములును ఆయావిజ్ఞాన వికాసములనెరిగి ప్రత్యేకరాష్ట్రాభిమానము పోయి విశాలభావముల గలిగి యుందురనియు పండిత మాళవ్యాగారు చేసినసూచన అనుసరణీయమైనది. దేవనాగరి అక్షరాలలో ఆ గ్రంథములను అచ్చువేయవలె నని వీరుదెల్పిన అభిప్రాయమును గమనార్హమైనది.

ఈ పరిశోధనల విషయమున ప్రభుత్వ బాధ్యతను పండిత మాళవ్యాగారు వివరించిరి. ఈ దేశమున నింకను చారిత్రక సుప్రసిద్ధ స్థలముల నెన్నింటినో త్రవ్విన యెడల నూత్న విషయము లెన్నియో తేలును. హరప్ప, మొహెంజోదారోలతో చరిత్రకారకునకు నూతనాంశము లెన్నో బైటబడి పరిశోధనకు దోడ్పడుచున్నవి. అట్టి మన్నో యింకను భూఖననము ప్రారంభించినయెడల బైటబడగలవు. ఇందుకు మన ప్రభుత్వము పూనుకొనక, యీ దేశమునందలి ధనవంతులు జమీందారులు పూనుకొనక విదేశసంస్థలు పూనుకొనుట విచారకరమని పండిత మాళవ్యాగారు చెప్పుచున్నారు. ప్రైవేటుగా ఎవరు పట్టిన వారు భూఖననము జేయుట కాటంకము లేకున్నను ఆ పనుల నీ దేశమువారే చేయునట్లును, ఈ దేశమున దొరకిన వస్తువులు విదేశములకు దీసికొని పోకుండునట్లును కట్టుదిట్టములజేసినయెడల యీ దేశపువారే యీ పనులను ప్రారంభించెదరనియు, యిచటనే పరిశోధనావకాశము లుండునని యు తలంచెదము. అందుకు భారతశాసన సభయందు దగినశాసనము గావలెను. భారతప్రభుత్వ మిందెక్కువగ దోడ్పడవలెను.

ఈ ప్రాచ్య పండిత మహాసభవలన భారతదేశమును ప్రపంచమును పొందగల్గిన లాభములను పండిత మాళవ్యాగారు చక్కగ వివరించిరి:

"భారతదేశము మరల యేకత్వమును ప్రదర్శింపవలెనన్న హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్శీలు,మహమ్మదీయులు, క్రైస్తవులు ఒకరి చరిత్ర నింకొకరు దెలుసుకొని ఒకరి విజ్ఞానము నింకొకరు గ్రహింపవలెను. అందు కీసభయందు సమావేశమైన వివిధ మతములవారును ఆయా విషయముల ప్రమాణ గ్రంథముల బ్రకటింపవలెను. ప్రాచ్యవిజ్ఞాన మతసారమును అందలి సందేశమును ప్రపంచమున కంతకును అందజేయుట గూడ యీ సభ ధర్మమై యున్నది." అని పండిత మాళవ్యాగారు చెప్పుచు మన పురాతన మత వేదాంత విజ్ఞానములకు భిన్నముగ శ్రేయస్సును చిడనాడి ప్రేయస్సుకు లోబడి అసహనముతో, స్వార్థముతో లోకమంతయును అంధత్వమున బడియున్న సమయమున ప్రాచ్యవిజ్ఞానము ఆ అంధకారమునుండి లోకము నుద్ధరించునను నమ్మకమును దెల్పుచున్నారు. గాంధిమహాత్ముడును యీ తత్వమునే బోధించుచుండెను. ఈ ప్రాచ్య విద్వన్మహాసభయు భారతదేశైక్యమునకు దోడ్పడునని నమ్ముచున్నాము.

"ఆంధ్ర మెడికలు కాలేజి"

విశాఖపట్నంలోని మెడికలు కాలేజిని "ఆంధ్ర మెడికలు కాలేజి" అనుటకు మద్రాసు ప్రభుత్వమువా రంగీకరించినట్లు ప్రకటించిరి. ఈ మార్పు ఆంధ్ర వ్యక్తిత్వాన్ని నిరూపించుటకు దోడ్పడుతుందని నమ్మవచ్చును. ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఆంధ్ర మెడికలు కాలేజి ఉన్నప్పటికి ఆంధ్రరాష్ట్రం లేకపోతే రాణించవు. అది యెప్పుడు వస్తుందో యెవరున్ను చెప్పలేకున్నారు. అయితే ఆంధ్ర విశ్వ విద్యాలయములోను, ఆంధ్ర మెడికలు కాలేజిలోను ఆంధ్రత్వం సంపూర్ణంగా వికసించేట్లైతే ఆంధ్రరాష్ట్రం రావచ్చు. ఆ సంస్థలందుకు దారితీయునని మావిశ్వాసము. కళాశాలలలో చదువు తెలుగులో చెప్పుట కిది సమయంకాదని, తెలుగు నిఘంటువును ప్రత్యేకంగా తయారు చేయించ నక్కరలేదని తీర్మానించిన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంధ్రరాష్ట్రానికి తోడ్పడుతుందాయని సందేహము కలుగును. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత యీ విషయములగూర్చి ఆలోచించ వచ్చునని వైసు ఛాన్సలరుగారి అభిప్రాయం. ఆ అభిప్రాయం యెంత త్వరలో మారితే అంత మంచిది. మేమును ఆంధ్ర విశ్వవిద్యాలయమని ఆంధ్ర మెడికలు కాలేజి అని పెట్టుకున్నంత మాత్రాన చాలదు. తెలుగులో సర్వ కళలు, వైద్యశాస్త్రం గూడా బోధించవలెను. అప్పుడే ఆ పేర్లు సార్థకమవును.

వర్కింగుకమిటీ

కాంగ్రెసు వర్కింగుకమిటీలో ఆంధ్రరాష్ట్రానికి ప్రాతినిధ్యంలేదు. మద్రాసురాష్ట్రమంతా ఒకటే అని శ్రీ రాజగోపాలాచార్యులుగారున్నారు గదా యని అధ్యక్షు లనుకొనియుండవచ్చు. ప్రభుత్వంవారు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణాని కొప్పుకొనక పోయినప్పటికి కాంగ్రెసు రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రం ప్రధానంగా ఉండటంచేత ఆంధ్రరాష్ట్రానికి కూడ ప్రాతినిధ్యం ఇచ్చి ఉండవలసినది. డా॥ పట్టాభిగారివంటివారి సలహాను వర్కింగుకమిటీ సమావేశానికి ప్రత్యేకాహ్వానముమీద పిలిచి పొందవచ్చునని అధ్యక్షులు తలచిరేమో కాని, వర్కింగు కమిటీ ఆంధ్రుడు లేనిదే పూర్ణముగనుండజాలదు. కాంగ్రెసు భవిష్యత్కార్యక్రమములో ఆంధ్రరాష్ట్రము ప్రాముఖ్యమును వహింపగలదు. మిగిలిన స్థానమునకు ఆంధ్రుని నియమించెదరని ఆశించుచున్నాము.

తిరువాంకూరు ప్రభుత్వము

దివాన్ సర్ సి. పి. ప్రశంస

ఆల్వే, మార్చి 21:—

తిరువాంకూరు దివాన్ సర్ సి. పి. రామస్వామిఅయ్యరుగారు కోదమంగళములోని సెంటు జార్జి హైస్కూలులో తిరువాంకూరు మహారాజావారి ప్రతిమను ఆవిష్కరించుచు భారతదేశమునను సంస్థానములందును రాజ్యాధికారము పురాతనపు జాతీయ రాజ్యాధికారమును బోలినటుల జెప్పిరి. భారత సంస్థానములలో జాతీయత ప్రచారమున నుండవలె నన్న, భారతీయులను భారతీయులే పాలించవలెను స్వపరిపాలనా స్వరాజ్య సంప్రదాయముల ననుసరించి యుండవలెననిరి. రాజభక్తి అనగా, రాజవ్యక్తి యెడల భక్తి మాత్రమే కాదనియు, జాతీయదర్శనుల యెడలను, భారతీయాదర్శనుల యెడలను, భారత సంప్రదాయములయెడలను, విశ్వమానవాదర్శములయెడలను భక్తి యనిరి. తిరువాంకూరు మహారాజును గౌరవించుటలో ఆమహావ్యక్తిసేగాక ప్రజలకోసం పాటుపడే మహాపురుషుని గౌరవించుచుండి రనిరి.

పహారులో నిన్న యీయబడిన న్యూసిపిలు సన్మానమునకు ప్రత్యుత్తర మిచ్చుచు తిరువాంకూరు సంస్థానాధీశులు హరిజన దేవాలయ ప్రవేశమును సాధ్యముజేసియా విశ్వ విద్యాలయమును స్థాపించియు, మృణ్మయవస్తు నిర్మాణశాలను, పల్లెవలపక్కిమును స్థాపించియు చేసిన దేవసేవను గొనియాడిరి.

సహకారశాఖవా రిచ్చిన సన్మానమునకు జబాబిచ్చుచు ఉద్యమమువందు పూర్తిగనూగ్రులు కాకవలె వనిరి. (అ. ప్రె.)

క్రొత్త వర్కింగుకమిటీ

14 పేర్లు ప్రకటింపబడెను

ఆంధ్రులకు ప్రాతినిధ్యము లేదు

మజారిపురి, మార్చి 20:—

కాంగ్రెసు అధ్యక్షుడు నేడు మధ్యాహ్నము ప్రకటించెను. సభ్యులు: సర్దారు వల్లభాయిపటేలు, పండిత జవహరలాలు నెహ్రూ, బాబు రాజేంద్రప్రసాదు, ఆచార్య కృపాలని, శ్రీమతి సరోజినీనాయుడు, నేటు జయ్ప్రకాశ్ నారాయణ్, సి. రాజగోపాలాచారి, భులాభాయి దేశాయి, భా. అబ్దులుగఫర్ ఖాను, శంకరరావుదేవు, డా॥ పి. సి. ఘోషు, అసఫాలి.

డా॥ సయ్యదు మహమ్మదుగారు కాంగ్రెసు అధ్యక్షుడు కమిటీ అధ్యక్షుడుగనుండును. 15 వ సభ్యుని పేరు తరువాత ప్రకటింపబడును.

ఈ 14 పేర్లు ప్రకటింపబడిన పిమ్మట నిదివరకున్న ఆచారము ప్రకారమే వర్కింగుకమిటీ సభలకు యితర నాయకులనుగూడ ఆహ్వానించుచుమనియు, ఇరువురు కార్యదర్శు లుండురనియు, వారు ఆచార్య కృపాలని, పండిత జవహరలాలు నెహ్రూగార్లనియు, నెహ్రూగారిని యీ బాధ్యత వహించవలసినదిగ కోరుచున్నానని యు అధ్యక్షుడు అ. భా. కాం. సంఘసభలో దెలిపెను. ఈ విషయమై తరువాత ప్రకటింతు ననిరి.

వచ్చేకాంగ్రెసుకు ఆహ్వానములు

వచ్చేకాంగ్రెసు స్థలనిర్ణయబాధ్యత వర్కింగు కమిటీవారికి విడిచి, 5 గంటలకు అ. భా. కాం. సంఘసభ ముగిసెను. పంజాబు, సరిహద్దురాష్ట్రము, తమిళనాడు ఆహ్వానించినవి.

మహాత్ముడు వెడలుట

మహాత్మగాంధిగారు తదితర నాయకులు నేడు సాయంకాలం వారి స్వస్థానములకు బోయిరి.

మహాత్ముడు తనపరివారంతో సూరత్ రాంఘరు స్టేషనుదగ్గర రైలెక్కెను. డా॥ రాజేంద్రప్రసాదుగారును మరికొందరు వారిని స్టేషనుదగ్గర సాగనంపిరి.

వాలంటీరులు గుంపులుగుంపులుగా నగరు నిండిరి.

అ. భా. కాంగ్రెసుసంఘ కార్యాలయం నేడు సాయంకాలం యిటుల ముగిసి, 22 వ తేదీ అహమ్మదాబాదులో తెరవబడును.

నీటినష్టై నిలిపివేయుట

మధ్యాహ్నమునకికి కాంగ్రెసుశిబిరము సగం ఖాళీఅయినది. రైల్వేఅధికారులు ఘంటకొకస్పెషలు రైలుజేసి జనసమ్మర్దమును తగ్గించుచున్నారు. రాంచిరోడు స్టేషనులో సంపు చాల జాస్తిగా నున్నది.

సాయంకాలమునుండి నీటిసప్లయి నిలిపివేయబడునని రాజేంద్రప్రసాదుగారు ప్రకటించుటచే ప్రతినిధులు వెడలిపోవుటకు మరీ తొందరపడుచున్నారు. దామోదరు నదీగర్భమున వాలుసు నూతులు త్రవ్వి పంపులు ఏర్పాటుచేయబడెను. అనియుపుడు వాలుగడుసుల నీటమునిగియున్నవి. వాటిలో నుండి పెట్టిన పంపులు వరదకు కొట్టుకొని పోకుండ ఇంజనీరు తన జనముతో రాత్రంతయు పాటుపడినను ఒక పంపు కొట్టుకపోయినది.

రూ 20000 వసూలు

నిన్నను కాంగ్రెసు గేట్లవద్ద రూ 20,000 వసూలయినది. వానవచ్చుటచే, 5గంటలకే టిక్కెట్ల విక్రయము నూని చేసిరి.

నేడు మధ్యాహ్నము 2 గంటలకు మరల పెద్దవాన పడెను.

ప్రసాదుగారి క్షమాపణలు

నిన్నటి వానవలన ఏర్పాటు లన్నియు చెడిపోవుటను గూర్చి డా॥ రాజేంద్రప్రసాదుగారు ఆహ్వానసంఘాధ్యక్షులు ఇట్లు ప్రకటించిరి:—

తన ఏర్పాటులు చేయుటకు మా ప్రచారకులు ఉద్యోగులు పెలల తరబడి కష్టపడిరి. రాష్ట్రములో అన్ని మూలల వారు ధన సహాయము చేసిరి. అనేక తరగతుల టిక్కెటులు గూడ పలువురు కొన్నారు. మార్చి 14 వ తేదీన గాంధీమహాత్ముడు రాకముందుగూడ వర్షములుపడినను పనులన్ని అప్పటికే ముగించితిమి. వానలు అప్పటికో అంతమొందుననుకొంటిమి. కాని, అట్లు జరుగక, మహాసభ ప్రారంభము కానుండగ, ప్రతినిధులందరు సుఖాసీనులై యుండ అధ్యక్షుని వైభవో పేతమగు వేదికాభ్యాగమము జరుగనున్నసమయమునకు కుంభవృష్టిగా వర్షించి ఏపనిజరుగకుండ అటంకపరచెను. సభ నిలిపివేయక తప్పినదికాదు.

సభలోనున్నవారందరు తడిసిపోయిరి. క్రింద పడదిన బాపలుకస్వలాసిరి. సభ జయప్రదముగ జరుపుటకు కృషిచేసిన వారందరును చాల ఆశాభంగ ముందిరి. ఈకాలంలో యింత ఎక్కువవానలుపడుట కడు దురదృష్టము. ఇది వరకెన్నడు యీకాలంలో వర్షించలేదు ప్రకృతిలోపమువలనై అతిథులందరికి కలిగిన యిబ్బందికై మేము క్షమాపణలు వేడుటతప్ప యేమిచేయగలము.

ప్రజలఓర్మి

కాని ఒక్క విషయము సంతోషింపదగియున్నది. అంత ఎక్కువగ వర్షించుచున్నను సభ నిలిపివేయబడినదని వెడలిపోవచ్చునని చెప్పేవరకు సభికు లెవ్వరు కదలనేలేదు. చాపలు తలలపైనే పెట్టుకొని అందరు మూర్ఛుండగా ఒక్కక్షణంలో ఒక గ్రామం సృష్టింపబడిన ట్లనుపడెను. చంటి బిడ్డలతోనున్న స్త్రీలుగూడ కదలలేదు. ప్రజలకు కాంగ్రెసంటే యెంత అభిమానమో, అందుపాల్గొనుట కెంత దీక్షో దీనినిబట్టి తెలియగలదు." అని ప్రసాదుగారు జెలిపిరి.

తిలకం, హారతి మాట అబద్ధం

కాంగ్రెసు అధ్యక్షుడు మజారుపురి రాగానే వారిని తిలకం, హారతి యిచ్చి సత్కరించిరను వార్త అసత్యము. అజదుగారు కారుదిగినతోడనే అక్కడనున్న జేళనేదికలు హారతితో సిద్ధముగ నుండగా, తాము వలదనగా వారు మానిరని డా॥ రాజేంద్రప్రసాదుగారు వేరొక ప్రకటన గావించిరి.

వెంటనేపోరు జరుగదు

రాజాజి ప్రకటన

మజారిపురి, మార్చి 20: —

రాంఘరు కాంగ్రెసు సమావేశఫలిత మేమని విలేఖరి అడుగ సి. రాజగోపాలాచారిగారు యిట్లు జెలిపిరి:—

"ప్రజలలో అన్ని తరగతులవారికి కీలయినంతవరకు సంతృప్తి పరచి శాంతంగా పరిపాలన చేసే ప్రభుత్వమును సృష్టించే అవసరమును భారతీయులు గుర్తించిరని యీసభ రుజువుపరచెను. ఈ పని ఒండొరులు సంపర్కము లేని నాయకుల సమావేశమువలన జరుగదు. ప్రజలందరిచే సక్రమముగ ఎన్నుకొనబడిన ప్రతినిధులవల్లనే జరుగునని కాంగ్రెసు గుర్తించెను.

"అధికారవేశ స్వాస్థ్యము యిచ్చుంచు అర్థంలేని మాటయని ప్రపంచ పరిస్థితులు గమనించుచున్న వారందరికి తెలియగలదు. అందుకనే కాంగ్రెసు స్వాతంత్ర్యము కోరుచున్నది. అది యింతవరకు మనమెరింగిన అధికారవేశ స్వాస్థ్యముకన్న తక్కువది కావచ్చును, లేదా యితర దేశాలపై నాధారపడుట కావచ్చును. ఇండియా ప్రభుత్వ విధానము సంతృప్తికరమయినది తయారు చేయగలసంస్థను, అప్పటివరకు మనం దున్న ప్రభుత్వమే నియమించవలెనని కాంగ్రెసు పట్టదలగ చెప్పుచున్నది. ఈ ప్రజాయుక్త సభానిర్మాణము, దేశసాటిగా కాక, పరిపాలన చేయుచున్న ప్రభుత్వము తనవిధిగానెంచి, చేయవలెను. సామ్రాజ్య కాంక్షానుకూలమను ఆలోచనలతో గాక, ప్రపంచ పరిస్థితులను గమనించి, దౌర్జన్యసంతోషధనువారింపదలచిన ప్రభుత్వము తన యీ విధిని తప్పక స్వీకరించగల్గును.

కాంగ్రెసు విజయము గాంధిగారో లేక యింకే పెద్దవ్యక్తియో విజయముకాదు. ఇంగితజ్ఞానముయొక్క విజయము.

ఇంక జరిగేపనిగూర్చి, వెంటనే ఇండియాలో పోరు ప్రారంభింపబడునని నేను అనుకోను ప్రస్తుత పరిస్థితులయొక్క నిజస్థితిని ఇంగ్లాండు త్వరలో అర్థముచేసికొన జాలకుండుటలోనే యిందుకు కారణము. (అ ప్రె)

మౌలానా అజదు

కలకత్తా చేరుట

కలకత్తా, మార్చి 21:—

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాంఅజదు యీ ఉదయము 9 గంటలకు కలకత్తా చేరిరి. రాంఘరులో నీశోష్ట స్థితి సాగాలేకపోయి నప్పటికి, పని యెక్కువైనా అధ్యక్షులు మామూలుగా ఆరోగ్యము గానే ఉన్నారు.

వర్కింగుకమిటీ సభ్యుడు డా॥ ప్రఫుల్లఘోషు గారు గూడా యీ ఉదయము కలకత్తా వచ్చిరి. వారికి కొంచె కాళ తగిలి నుస్తిగా ఉన్నారు. (యు. ప్రె.)

ఆంధ్ర ఫార్వర్డు బ్లాకు

25 వ తేదీ పళాసకు బోసుగారు వస్తారు

అన్నపూర్ణయ్యగారి ప్రకటన

రాంఘరు, మార్చి 20:—

మద్దూరి అన్నపూర్ణయ్యగారు యిట్లు తంతివార్త నంపుచున్నారు:—

ఆంధ్ర రాష్ట్ర ఫార్వర్డు బ్లాకు కార్యవర్గ సమావేశము 26, 26, 27 తేదులందు పళాసలో జరుగును. రాంఘరులో తీర్మానములు అమలు జరుపుటగూర్చి చర్చింపబడును. కార్యవర్గ సభ్యులందరు యిదే నోటీసుగానెంచి విచ్చేయ ప్రార్థితులు. సుభాషచంద్రబోసుగారుగూడ వస్తారు.

ఫ్రాన్సు మంత్రివర్గపు రాజీనామా

నూతనమంత్రివర్గ మేర్పరుప రేనాడు ప్రయత్నములు

డలాడియరు మంత్రివర్గమునందుండడు

పారిసు, మార్చి 20:—

ఫ్రాన్సు పార్లమెంటుసభలో చర్చనుగియగనే ఫ్రాన్సు మంత్రివర్గ సమావేశము జరిగినది. మంత్రివర్గము రాజీనామా ఇవ్వవలయునని ఈ సమావేశమున తీర్మానింపబడెను. వెంటనే డలాడియరుగారు అధ్యక్షుని సందర్శించి మంత్రివర్గపు రాజీనామాను వారికొసగిరి.

డలాడియరునిర్ణయము

డలాడియరుగారే మరల నూతనమంత్రివర్గము జేర్పరచెదరని పలువురు తలచిరిగాని మంత్రివర్గ మేర్పరుప తాను అంగీకరింపలేదని నేటిదినము జరిగిన కేడికలు సోషియలిస్టుపక్షపుసభలో డలాడియరుగారొక ప్రకటన గావించిరి.

పాలు రేనాడుగారు మంత్రివర్గ మేర్పరచెదరు

డలాడియరు మంత్రివర్గమున ఆర్థికమంత్రిగనున్న పాలురేనాడుగారిని నూతన మంత్రివర్గ మేర్పరుపవలయునని అధ్యక్షుడు కోరెను. ఇందులకు ప్రయత్నించి రేపు మధ్యాహ్నములోపుగ తన ప్రయత్నముల ఫలితమును అధ్యక్షునికి తెలుపరేనాడుగారు అంగీకరించిరి. రేనాడు మంత్రివర్గమున బ్లంగారు మంత్రిగ నుండెదరని ఊహింపబడుచున్నది. అన్నిపక్షముల ప్రతినిధులకు ఈ మంత్రివర్గమున స్థానముండునని తెలియుచున్నది. మంత్రివర్గము మారినను యుద్ధము సాగించునియయున ఫ్రాన్సు పట్టుదలయందెట్టి మార్పులుకలగదని ప్రముఖులు అభిప్రాయము తెలుపుచున్నారు.

పారిస్ ప్రజల ఆశ్చర్యము

పారిస్, మార్చి 20:—

డలాడియర్లు మంత్రివర్గము రాజీనామా ఇచ్చినదనునవార్త పారిస్ ప్రజలకు ఆశ్చర్యము కలుగజేసినది. పార్లమెంటు సభ రహస్య సమావేశమున విశ్వాసరాహిత్య తీర్మానముపై గావింపబడిన నిర్ణయము ఫలితముగ రాజీనామా ఇవ్వవలసినదిగారని ప్రజలు అభిప్రాయపడుచున్నారు.

లండను అభిప్రాయము

లండను, మార్చి 20:—

డలాడియరు మంత్రివర్గపు రాజీనామాసంబంధి బ్రిటిషు అధికారులు ఎట్టి అభిప్రాయము తెలుపుటలేదు. డలాడియరుగారే మరల నూతనమంత్రివర్గము జేర్పరచెదరని ఇచ్చటి ప్రముఖులు అభిప్రాయపడుచున్నారు. ఈ రాజీనామావల్ల బ్రిటను ఫ్రాన్సు సంబంధములు ఎంతమాత్రము మారవని అధికారులు తెలుపుచున్నారు.

బర్లిను అభిప్రాయము

బర్లిను, మార్చి 20:—

డలాడియరు మంత్రివర్గపు రాజీనామా అంత ముఖ్యమైనదిగ కొందని జర్మని అధికారులు చులకనచేయుచున్నారు. ఫ్రాన్సు మంత్రివర్గము మారుటవల్ల యుద్ధము సాగించు విషయమై హిట్లరు నిర్ణయము మారదని బర్లిను ప్రముఖులు సూచించుచున్నారు.

సంధికై ఇటలీ పరితపించుటలేదు

ఇటలీ అధికారుల ప్రకటన

లండను, మార్చి 20: —

ఏకోబరవిధమున సంధికుదుర్చవలయునని రోములో అధికారు లందరు ఎల్లవేళ సంధిపరతులసురించినియే ఆలోచించుచున్నారనియు విశేష పత్రికలలో ప్రకటింపబడుచున్న వార్తలు నిరాధారమైనవని సంధిమరతులసురించి ఆలోచించుటకన్న ముఖ్యమైన కార్యములు ఇటలీ అధికారుల కున్నవని రోము రేడియో ద్వారా ఒక అధికారప్రకటన గావింపబడినది.

మాల్టాపు బర్లిను పోవును?

ఐరోపా భవిష్యత్తును ఇటలీ జర్మని రష్యాలు నిర్ణయించును

అంస్టర్డాం, మార్చి 20:—

ఈస్టరుముందుగ గొప్పసంఘటనలు జరుగునని బర్లిను లో పదంతులు వ్యాపించియున్నవి. మాస్కోనగరమునందలి జర్మనిరాయబారి ఇటీవల బర్లినకు వచ్చి జర్మనిమంత్రులతో సంభాషణలుజరిపి నేడు మరల మాస్కోకుప్రయాణమై వెళ్లిరి. రష్యాగా జర్మనిప్రభుత్వముల ప్రముఖులు ఒకచోటకలసి సంభాషణలు సాగించుటకు తీరు ఏర్పాటులు చేయుదురని ఊహింపబడుచున్నది. త్వరలో నే గోరింగు, రిబ్బెంట్రాప్పుగార్లు మాస్కోకువెళ్లెదరని కొందరు, మాల్టావుగాను బర్లినకువచ్చెదరని కొందరు అభిప్రాయములు తెలుపుచున్నారు ఐరోపా భవిష్యత్తువిషయమై ఇటలీ రష్యా జర్మనిప్రభుత్వములకలసి సమగ్రమగు నిర్ణయములతో ఒక ప్రకటన గావింపదగునియు, ఈ మూడురాజ్యములు కలసి కొన్ని నిర్ణయములు అమలుజరుప ప్రయత్నించునట్లు పెల్మెగ్రాఫుపత్రిక రాజకీయవిశ్లేషణ తెలుపుచున్నారు.

రామఘురు కాంగ్రెసు మహాసభలో మహాత్ముని ప్రకటన

తొందరపడి కార్యాచరణకు దిగ తిరస్కరించుట

రాటము, సత్య అహింసల చిహ్నము

మహాత్ముని నాయకత్వమున సంపూర్ణ విశ్వాసము

ప్రధాన తీర్మానామోదము

రాష్ట్రపతి భారతైక్యమునకై విజ్ఞప్తిజేయుట

రామఘురు, మార్చి 20:—

ఈ వాళ మధ్యాహ్నం 12 గంటలకే 53 వ భారత కాంగ్రెసు మహాసభ సమావేశాలు రాంఘురులో మజహరుపూరు కాంగ్రెసునగరంలో పూర్తి అయినాయి.

ఈ వాళ ప్రొద్దుటి నుంచికూడా మబ్బులు విస్తారంగానే వున్నాయి. కాని తీరా సమయానికి బాగా యెండ వచ్చింది. అందువల్ల జెండాచౌకువద్ద బహిరంగ స్థలంలోనే మహాసభ జరిగింది.

గాంధిమహాత్ముడు మహాసభలో 20 నిమిషాలసేపు మాట్లాడాడు. "నేనే నాయకత్వంవహించి సత్యాగ్రహమును కొనసాగించవలెనని మీరు కోరేయెడల నా పద్ధతులమీద మీకు సంపూర్ణవిశ్వాసం వుండాలి. మీరందరూ నిర్మాణ కార్యక్రమమును కొనసాగిస్తూ వుండాలి. రాట్టం మీదను అహింస మీదను మీకు గట్టినమ్మకం వుండాలి." అని మహాత్ముడు చెప్పాడు.

"సన్మాన సంఘం వారున్నూ యీ సంఘానికి అధ్యక్షులైన డాక్టరు రాజేంద్రప్రసాదుగారున్నూ రాంఘురులో మజహరపూరు కాంగ్రెసు నగరమును కట్టించి యిక్కడకు వచ్చినవారికందరికీ సకలసౌకర్యములను సమకూర్చినందులకు నేను అందరిపక్షమునా సన్మానసంఘంవారి నందరినీ మనఃపూర్వకంగా అభినందిస్తున్నాను." అని శ్రీమతి సరోజినీ దేవిగారన్నారు.

ఈ సభ జయప్రదంగా జరిగేలాగు నాకు సర్వవిధములా సహాయం చేసినందులకు ప్రతినిధుల కందరికి నేను కృతజ్ఞతను తెలుపుతున్నాను." అని మహాసభాధ్యక్షుడు మౌలానా అబులుకలాం అజదుగారు చెప్పారు.

వందేమాతరం పాటను పాడడంతో నేడు మధ్యాహ్నం 12½ గంటలకు 53 వ భారత కాంగ్రెసు మహాసభా సమావేశాలు రాంఘురులో పూర్తి అయినాయి.

ప్రధాన తీర్మానము

జవహరలాలుగారు రూపొందించుట

ప్రధాన తీర్మానమును పండిత జవహరలాలుగారు ఉపపాదించారు. జవహరలాల్ గారు లేవగానే సభలో హర్షధ్వనులు చెలరేగినాయి.

"నిన్న సాయంకాలము మిక్కిలిగొప్ప వానకురియడంవల్ల కాంగ్రెసునగరులో అందరికీకూడ చాలా యిబ్బంది కలిగింది. కాని ఆసమయంలో కాంగ్రెసు నగరులో వున్నవారు యావన్మందినీ స్త్రీలూ పురుషులూ కూడా అత్యధిక శ్రద్ధనుమీరి కష్టములకు తాళుకోగల శక్తిని వెల్లడించారు. స్వరాజ్యంకోసం సత్యాగ్రహం చెయ్యవలసివస్తే అందువల్ల ఎన్నికష్టాలుకలిగినా దేశీయులు చలించరనే విషయం దీనివలన స్పష్టమయింది.

సంపూర్ణస్వరాజ్యం, ప్రజాప్రతినిధిసంఘం

భారతదేశానికి పూర్ణస్వరాజ్యమునే భారతీయులు కోరుచున్నారు. అధినివేశన స్వపరిపాలనానికి భారతీయులు లంగీకరించరు. (2) భారతదేశానికి తగిన రాజ్యాంగవిధానమును భారతీయులే సిద్ధపరచాలి. ఇందుకు వారికి స్వయంనిర్ణయాధికారం ఉండాలి. భారతీయులలో మైనారిటీవదిలిన స్త్రీలూ పురుషులూ యావన్మందినీ అన్నిమతాలవారున్నూ కూడా వోటింగుద్వారా ప్రజాప్రతినిధి సంఘసభ్యులను యెన్నుకోవాలి. ఈ ప్రజాప్రతినిధిసంఘంవారు భారతదేశానికి తనరాజ్యాంగవిధానమును సిద్ధపరచవలెను. అనే రెండువిషయాలున్నూ యీతీర్మానంలో మళ్ళీ స్పష్టంగా తెలుపబడ్డాయి.

అల్పసంఖ్యాకసంఘాలసమస్య

భారతీయుల పంచాయితీసంఘం

ప్రజాప్రతినిధిసంఘం అంటే భారతదేశీయుల పంచాయితీసంఘం అన్నమాటే. ప్రజాప్రతినిధిసంఘంవారు దేశంలో అన్నిఅల్పసంఖ్యాకసంఘాల యావత్తుహక్కులను పూర్తిగా కాపాడుతారు కాబట్టి యీవిషయంలో అత్యధికసంఖ్యాకసంఘంవారు తమ హక్కులను కాపాడరనే భయం యేఅల్పసంఖ్యాక సంఘానికీ వుండనవసరంలేదని తీర్మానంలో స్పష్టంగావుంది. ప్రజాప్రతినిధిసంఘం వారినిర్ణయం సంతృప్తికరంగాలేదని యేఅల్పసంఖ్యాకసంఘంవారైనా తలచేయడలవారు మధ్యవర్తుల ద్వారా యీ సమస్యను పరిష్కరించుకోవచ్చునని కూడా యీ తీర్మానంలో వుంది.

స్వయంనిర్ణయాధికారం

బ్రిటను దొరతనంవారు అల్పసంఖ్యాక సంఘాలసమస్యను యెన్నటికి పరిష్కరించలేరు గనుక అల్పసంఖ్యాక సంఘాలవారి విషయంలో దొరతనం వారిమీద ఆధారపడగూడదు. దీనిని దేశీయులు తమలోతామే పరిష్కరించుకోవాలి.

పూర్ణస్వరాజ్యంఅంటే యేదోపకమతం వారిరాజ్యంకాదు

దేశానికి పూర్ణస్వరాజ్యం తప్ప మరేదీపనికి రానిది యీ తీర్మానంలో స్పష్టంగావుంది. పూర్ణస్వరాజ్యమంటే యావన్మంది ప్రజలకు సంబంధించిన రాజ్యమేగాని క్రిస్టియనులరాజ్యమూ కాదు, హిందువులరాజ్యమూకాదు, ముస్లిముల రాజ్యమూకాదు. ఇది యేమతానికి పక్షమతంవారి రాజ్యం యెంతమాత్రంకాదు.

స్వరాజ్యంఅంటే సామాన్య ప్రజలరాజ్యమే

స్వరాజ్యంఅంటే సామాన్య ప్రజలరాజ్యమే గాని ధనవంతులరాజ్యం కాదు. కనుక వివిధ మతాలవారున్నూ సామాన్యప్రజలున్నూ కూడా ప్రజాప్రతినిధి సంఘం యేర్పడడానికి అంగీకరించవలెను. దీనివల్ల అందరికీ అధికమైన లాభం కలుగుతుందే గాని యెవరికీ లేశమైనా నష్టంకలుగదు.

సామ్రాజ్య కాంక్షవల్లనే యూరపులో యుద్ధం జరుగుచుండుట

తమ తమ సామ్రాజ్యాలను వృద్ధినొందించుకోవడం కోసం బ్రిటను ఫ్రాన్సు దేశాలవారు కలిసి జర్మనీదేశం వారితో యుద్ధం చేస్తున్నారు. యూరపులో గొప్పదేశాలవారి కందరికీ సామ్రాజ్యకాంక్ష చాలా హెచ్చుగానేవుంది. జర్మనులనాజీ తత్వం యెలాగు హానికరమైనదో అలాగే బ్రిటను వారి సామ్రాజ్యతత్వం కూడా హానికరమైనదే. కాబట్టి యీ యుద్ధం జర్మనీ వారికి జయం గలుగకూడదు. బ్రిటిషువారి సామ్రాజ్య కాంక్ష కూడా తొలగిపోవాలి.

స్వరాజ్యంకోసం సత్యాగ్రహం జరుగక తప్పదు

స్వరాజ్యంకోసం మన దేశంలో మళ్ళీ సత్యాగ్రహం జరుగక తప్పదు. అది ఎప్పుడు యెక్కడ ప్రారంభం కావలసిందీన్నీ గాంధి మహాత్ముడున్ను భారత కాంగ్రెసు కార్యసంఘంవారున్ను కలిసి ఆలోచించి నిర్ణయిస్తారు. కాబట్టి వారి ఉత్తరువు కాగానే సత్యాగ్రహములో పాల్గొనడానికి ప్రజలందరూ సిద్ధంగా వుండాలి. ప్రజలలో అయికమత్యం లేకపోతే మన ప్రయత్నం నెరవేరదు. విధేయత లేకపోతే మహాసర్థకం కూడా కలుగుతుంది." అని పండిత జవహరలాలుగారు చెప్పారు.

తీర్మానంమీద చర్చ-సవరణలు

ఈ తీర్మానములను ఆచార్య కృపాలనీ గారు వచించారు. కృపాలనీ గారు మాట్లాడిన తరువాత వల్లభాయి పటేలుగారు మాట్లాడారు.

(1) సత్యాగ్రహమును వెంటనే ప్రారంభించవలెను" అనే సవరణను కమ్యునిస్టు పార్టీవారి పక్షమున చిటేలుగారు రూపొందించారు.

(2) ఈలాటి సవరణనే మహమ్మదాలీ (పంజాబు) గారు కూడా ఉపపాదించారు. "దొరతనంవారు జాతీయవాదులను చాలామందిని అనవసరంగా అరెస్టుచేస్తున్నారు." అని మహమ్మదాలీగారన్నారు.

"సత్యాగ్రహం చెయ్యడానికి మీరంతా సిద్ధంగావున్నారా?" అని గోపాలసింగు కావీ (పంజాబు) గారడిగారు. "మేమంతా సిద్ధంగా వున్నాము" అని సభ్యులందరూ నాలుగయిదు సారులు అయిక కంఠ్యంగా చెప్పారు.

"పరిపాలనాధికారం సామాన్య ప్రజల అధీనంలో వుండాలి. బ్రిటిషువారితో భారతీయులకు యే విధమైన సంబంధమూ వుండగూడదు." అని కమ్యునిస్టుల పక్షమున రజనీ ముఖర్జీగారు సభలో చెప్పారు.

కాంగ్రెసువారు దొరతనంవారితో సమాధానపడగూడదు. "సత్యాగ్రహం చెయ్యడానికి భారత కాంగ్రెసు కార్యసంఘంవారు యేమి యేర్పాటులను చేస్తున్నారు?" అని నేను విషయ నిర్ణయసభలో అడిగాను. అటుతరువాత ఆ సభలో మాట్లాడిన నాయకులు నా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు." అని అమరపుగా రన్నారు

జవహరలాలుగారు రూపొందించిన తీర్మానమును బలపరుస్తూ ఆచార్య నరేంద్రదేవుగారు కూడా మాట్లాడారు. "ప్రజలలో అయికమత్యం ముఖ్యంగా వుండాలి. ఇటువైపైన జరుగవలసినవి కార్యాలుగాని కబుర్లుకావు." అని భారతకాంగ్రెసు సోషలిస్టుపార్టీ ముఖ్య నాయకులలో వకరైన ఆచార్య నరేంద్రదేవుగారు చెప్పారు.

జవహరలాలుగారు జవాబుచెప్పుట

సవరణలను ఉపపాదించినవారికన్నీ తీర్మానమును ఆక్షేపించినవారికన్నీ జవహరలాలుగారు సమాధానంచెప్పారు. "కాంగ్రెసు జీవితంలో మళ్ళీ వకగొప్ప విషమస్థితికలిగింది. 54 వ కాంగ్రెసుమహాసభ యెప్పుడు యెక్కడ జరుగుతుందో యిప్పుడు నిర్ధారణగా చెప్పడానికికూడా వీలులేకుండావుంది. ఇటువైపైన జరుగబోయే పనిని గురించి యీ తీర్మానంలో మిక్కిలి స్పష్టంగానే వుంది. దీనివల్ల అన్నిసంశయాలూ తొలగిపోతాయి.

ఉచితజ్ఞత లేని వెర్రిఆవేశంవల్ల నష్టమే కలుగుతుంది

ముందు వెనుకలు చూడకుండాను లాభనష్టాలనుగురించి ఆలోచించకుండాను కొద్దిమంది తిలతిక్కమనుష్యులు వీరాంగాలను వాయిస్తూవుంటారు. వీటివల్లనే కార్యశూరులైనవారిలో కలతలు కలుగుతూవుంటాయి. దేశంలో ఉచితజ్ఞత లేకుండా యీలాగు వెర్రికేకలువేసేవారందరూ కాంగ్రెసుకు శత్రువులే. దేశంలో ప్రజలందరూ కలిసి సత్యాగ్రహంచేస్తేనే అది సఫలమవుతుందిగాని యెవరో కొద్దిమందిమాత్రమే సత్యాగ్రహం చేస్తే అది సఫలంకాదు. ఈలాగు వస్తు తెలియకుండా నినాదాలుచేసేవారందరూ దౌర్జన్యపక్షంవారితోసమానులే. వీరు కేవలం స్వార్థపరులు. తమకు పేరురావాలనిమాత్రమే వీరు కోరుచారుకాని దేశానికి మేలుకలగాలని కోరరు. పెడబొబ్బలు పెట్టడంవల్లనూ చేతిగాని వ్యర్థులయిన బెదరింపులవల్లనూ మనకు స్వరాజ్యంరాదు. భారతీయులు చాలావివేకంకలవారని మనకు ప్రసిద్ధివుంది. మన దేశీయులలో యెవరో కొందరు బడాయికోసం యీలాటి ఉత్తర కుమార ప్రజ్ఞలు కొట్టడంవల్ల మన ప్రసిద్ధికి భంగంకలుగుతుంది. అని జవహరలాలుగారు చెప్పారు.

తీర్మానం ఆమోదించబడుట

అధ్యక్షుడు వక్కొక సవరణమీదా వోట్లు పుచ్చుకున్నాడు ప్రేక్షకులు కూడా వోటు చేయకుండా వుండేందుకు ప్రతినిధులు చేకులెత్తేటప్పుడు ప్రతినిధి కార్డును చేతితో పట్టుకోవాలని అధ్యక్షుడు కోరాడు. సవరణలన్నీ వోడిపోయాయి. ఒక్క సవరణకై మాకూడా అనుకూలంగా వోటువేసినవారి సంఖ్య 30 మంది కంటే హెచ్చుగా వుండలేదు. ప్రధాన తీర్మానం అత్యధిక సంఖ్యాకులచే ఆమోదించబడింది.

గాంధిమహాత్మునికి ఘనమైన స్వాగతం

మహాత్ముడు సభలో మాట్లాడుట

జవహరలాలుగారి మొదటి ఉపన్యాసం ముగిసేసమయంలో గాంధిమహాత్ముడు జండాచౌకు వద్దకు వచ్చాడు. మహాత్ముడు కనబడగానే మహాత్మాగాంధీకి జయి అనే కేకలు మిన్నుముట్టాయి. గత నాలుగేళ్లలోను మహాత్ముడు యేకాంగ్రెసు మహాసభకు వచ్చివుండలేదు. గాంధిమహాత్ముడు బద్ధాంజలియై జాతీయ పతాక స్థానానికి ప్రదక్షిణం చేశాడు. అయిదు నిమిషాలవరకు జయధ్వనులు తగ్గలేదు. తరువాత శాంతి యేర్పడింది. జవహరలాలుగారి తీర్మానం ఆమోదించబడిన తరువాత మహాత్ముడు సభలో మాట్లాడాడు.

సేవచేసినవారికిమాత్రమే భగవంతుని దర్శనము లభిస్తుంది

"ఈవాళ యీమహాసభలో జవహరలాలుగారు రూపొందించిన తీర్మానమునుగురించి జరిగినచర్చలన్నిటినీ నేనువిన్నాను. ఈసభలో మాట్లాడినవారందరూ సత్యాగ్రహంఅన్నమాటచెబుతూనే వచ్చారు. "ఓభగవంతుడా?" అని అందరూ కేకవేస్తూనే వుంటారుగాని తన సేవ చేసినవారికి మాత్రమే భగవంతుడు దర్శనం యిస్తాడుగాని ఓ భగవంతుడా అని అరిచినవారి కందరికీ దర్శనం యియ్యడు" అనే వాక్యం బైబిలులోవుంది.

సత్యాగ్రహం చెయ్యగలవా రెవరు?

మీ హృదయములూ మీ మనస్సులూ నాకు కావాలిగాని మీ కరతాళధ్వనులు నాకక్కర లేదు. సత్యాగ్రహంకోసం పనిచేసినవారు మాత్రమే సత్యాగ్రహమును జరపడానికి అర్హులు గాని సత్యాగ్రహం సత్యాగ్రహం అని వూరికే కేకలేస్తూవుండేవారందరూ సత్యాగ్రహం జరపడానికి అర్హులుకారు.

విధేయత ముఖ్యతమం

నేనానాయకుడు యే పనులను చేయవలెనని ఆజ్ఞాపిస్తాడో ఆ పనులను మాత్రమే సైనికులందరూ చేయాలి. అతడు చేయగూడదన్న పనులను వారెవ్వరూ చేయగూడదు. పరియైనరీతిని సత్యాగ్రహమును ప్రారంభించడం పరియైనరీతిని దానిని కొనసాగించడం జరిగిపట్టయితే అది తప్పకుండా సఫలమవుతుంది.

సత్యాగ్రహం జరుగక తప్పదు

బలవంతుడైన ఒక దొంగవచ్చి నన్ను నా యింట్లోనుంచి తరిమివేసి నాను నాయింటిని ఆక్రమించుకున్నాడు. నాయిల్లు మళ్లీ నాస్వాధీనం కావాలంటే నేనువానితో పోట్లాడకతప్పదు కాని నాకు తగినంత బలంవుంటేనేగాని నేను వానిని జయించలేను గనుక ముందుగా నేను నా బలమును వృద్ధినొందించుకొని తరువాత వానితో పోట్లాడితే నాకు జయమూ కలుగుతుంది, నా యిల్లుమళ్లీ నా స్వాధీనమవుతుంది అలాగు చెయ్యకుండా వంటనేవానితో నేను పోట్లాడితే యింటితోపాటు నా ప్రాణం కూడా పోతుంది. వెంటనే సత్యాగ్రహమును ప్రారంభించాలనే వారందరూ బలంసంపాదించుకోకుండా బలవంతుడైన దొంగతో పోట్లాడదలచినవాని వంటివారే.

భారతదేశమే మన యిల్లు

భారతదేశం మనయిల్లు. ఇప్పటిది యితరుల స్వాధీనంలోవుంది. వారు చాలా బలవంతులు. మనం మనదేశంలోనే వారికి బానిసలంగా వున్నాము. మనదేశం మనకు మళ్లీ స్వాధీనం కావాలి అంటే మనదేశంలో పూర్ణస్వరాజ్యం యేర్పడాలి. మనదేశమును వశపరుచుకొన్నవారితో మనం పోట్లాడితేగాని మనకు స్వరాజ్యం రాదు. అందుకు సత్యాగ్రహం చెయ్యడం తప్ప మరేసాధనమూ మనకు లేదు. వెంటనే సత్యాగ్రహమును ప్రారంభించవలెనని యీనాళ యీ సభలో బల్ల గుద్ది గర్జించినవారి నందరిని మీతోపాటు అభినందించవలెనని నాకు కూడా వుంది. అయితే అందుకు మీ రెవరూ సిద్ధంగా లేరని నాకు తెలుసు మీ రెవరూ నిజమైన యోధులుకారు. ఇటువంటి స్థితిలో మనం వెంటనే సత్యాగ్రహం జరిపితే అది విధిగా విఫలమవుతుంది. మన యింటితోపాటు మన ప్రాణాలు కూడా పోతాయి.

మొదట వెర్రిగంతువేసి అవతల నాలుక కరుచుకోవడానికి నే నంగీకరించను

ఇటువంటి స్థితిలో నేను నాయకత్వమును వహించి సత్యాగ్రహమును కొనసాగించే బాధ్యతను వహిస్తే అవతల నాకు పశ్చాత్తాపం తప్పదు. ఇప్పుడు సత్యాగ్రహమును ప్రారంభిస్తే అది విఫలమవుతుందని యెరిగి వుండికూడా నేను దానిని ప్రారంభించడం వెర్రిగంతులు వేయడంలాంటిది. అలాగు చేస్తే అది విఫలమైనప్పుడు తప్పని చేశానే అని నేను నాలుక కరుచుకోవడం కూడా తప్పని సరే అవుతుంది కనుక నేనాలాగు యిప్పుడు వెర్రిగంతులువేసి సత్యాగ్రహమును ప్రారంభించడానికికూడా అవతల అది విఫలమైతే పశ్చాత్తాపంతో నాలుక కరుచుకోవడానికికూడా యెంతమాత్రం అంగీకరించను. అది విఫలమైన తరువాత యేమనుకుంటే యేమి లాభం?

నాకిదివర కెన్నడూ పరాజయంకలుగలేదు

నా జీవితకాలంలో నాకిదివర కెన్నడూ వక్కసారైనా కూడా పరాజయంకలుగలేదు. రాజకోటలో నా ప్రయత్నం విఫలమయిందని కొందరంటున్నారు కాని అది పరాజయమని నేననుకోవడంలేదు. అదికూడ విజయమే అని క్రమక్రమంగా స్పష్టం కాకమానదు.

నేను తప్పకుండా సత్యాగ్రహమును ప్రారంభించి స్వరాజ్యమును సమకూరుస్తాను

మీరందరూ అర్హులుగా వున్నారన్న గట్టి నమ్మకం నాకు కలగగానే నేను తప్పకుండా సత్యాగ్రహమును ప్రారంభించి స్వరాజ్యమును సమకూరుస్తానని యీమహాసభలో వాగ్దానం చేస్తున్నాను. అప్పుడు నేను సత్యాగ్రహమును ప్రారంభిస్తే విధిగా నాకు విజయం కలుగుతుంది. ఈవిషయమే నేనునిన్న విషయనిర్ణయ సంఘసభలో కూడా చెప్పాను. ఇప్పుడు యీమహాసభలో కూడా చెబుతున్నాను. ముందుగా మీమనస్సులున్నూ మీహృదయాలున్నూ పరిశుద్ధంగావుండాలి.

రాట్టంమీద నూలువడకడం

సత్యాగ్రహం జరపడానికిన్నీ రాట్టంమీద నూలు వడకడానికిన్నీ యేమీ సంబంధంలేదని యీసభలో కొందరన్నారు. వారి కటువంటి గట్టి నమ్మకం వుండబట్టే ధైర్యంగా వారాలాగు చెప్పగలిగారని నేనుకూడా నమ్ముతున్నాను. కాని వారి మనసులలో కొంత బొర్బల్యం వున్నట్టు స్పష్టమవుతూనేవుంది. దేశీయులందరూ స్వయంగా ప్రతిరోజును రాట్టంమీద నూలువడికితే గాని సత్యాగ్రహమును ప్రారంభించడానికి వీల్లేదని 20 యేళ్లక్రిందటినీన్నీ నేను ఘోషిస్తూ నే వున్నాను. నీవు రాట్టం మీద నూలువడికితే నీఆరోగ్యం చెడిపోతుందని డాక్టరులుకూడా నాతో చెప్పారు. కాని సత్యాగ్రహం చెయ్యడానికి తగిన అర్హతను సంపాదించే నిమిత్తం నేను యిప్పటికి రాట్టంమీద నేను కటికంపేట యింకా యెక్కువసేపు కూడా నూలు వడుకుకున్నాను. రాట్టంమీద నమ్మకంలేనివాడు నేను నడిపించే సత్యాగ్రహసేనలో సైనికుడుగా వుండడానికి అర్హుడుకాడు. అతడు తన్నూ నన్నూ లోకాన్నికూడా వంచినవాడవుతాడు.

అహింస ముఖ్యతమం

సత్యాగ్రహమును ప్రారంభించడానికి అహింస ముఖ్యతమం. ప్రజలందరూ అహింసానిరతులుగా వుంటూరనే గట్టినమ్మకం నాకు కలిగితేగాని సత్యాగ్రహమును ప్రారంభించడానికి నేనెంతమాత్రమూ అంగీకరించను.

మరేదైనా పద్ధతివుంటే దానిని తెలుపగోరుతాను

"సత్యాగ్రహమును జరపకతప్పదు దానిని వెంటనే ప్రారంభించాలిగాని యేమాత్రం ఆలస్యం చెయ్యగూడదు. స్వరాజ్యం లభించడానికి మరివక మార్గంవుంది." అనే గట్టినమ్మకం మీకు వున్నట్టయితే ఆ మార్గమును నేను కూడా తెలుసుకొనగోరుతాను. మీరు వెంటనే దానిని ప్రారంభించే యత్నాల నేనే ముందుగా మిమ్మలను కొనియాడుతాను.

నీమాటవినం నిన్ను వదలిపెట్టం అనడం యేలాటి న్యాయం?

నీవు చెప్పినట్లు మేము చేసేదిలేదు. నిన్ను వదలి పెట్టేదీలేదు. అని మీరనడం యెంతమాత్రం న్యాయంకాదు. మీరు నా ఆజ్ఞలను నెరవేర్చనప్పుడు నా నేనానాయకత్వం పేరుకు మాత్రమే అన్న సంగతి నాకు బాగా తెలిసేవుంది.

జనసామాన్యానికి నామీద నమ్మకంవుంది గనుకనే మీరు నన్ను కోరుతున్నారు

నేనే సత్యాగ్రహమును ప్రారంభించవలెనని కొందరు నాయకులు పట్టుబట్టడం యెందువల్ల? దేశంలో కోట్లకొలది సామాన్య ప్రజలకు నాయందు గట్టినమ్మకంవుందని వారికి బాగా తెలిసివుండడంవల్లనే గాని నాయందు యీ నాయకుల కుండే గౌరవంవల్ల కాదు. ధనికులవల్లనూ అధికారుల వల్లనూ బాధించబడుతూ అన్న వస్త్రాలకు దారిలేక అనేక కష్టాలను అనుభవిస్తూవున్న పెక్కు కోట్లమంది భారతీయులందరును నాకు సన్నిహితబంధువులే. నేను వారి స్వజనంలో వాడనే. వారి కష్టాలను వారి దైన్యమును తొలగించడానికే నేను జీవిస్తున్నాను. ఇందుకోసం నా ప్రాణాలను వదలడానికి కూడా నేను సిద్ధంగావున్నాను. మీమాట వినలేదని మీరు నామీద రాళ్లు రువ్వినాకూడా నేను సామాన్య ప్రజలసేవను వదలను. స్వరాజ్యం రావడానికి మరి ఒక సులభమార్గం వుందన్న గట్టి నమ్మకం మీకు కలిగినట్టయితే నామీద దయవుంచి నన్ను వదలిపెట్టెయ్యండి.

నమ్మకమయిన సైనికులు కావాలి

రాట్టంమీద నమ్మకం లేనివారు సత్యాగ్రహంలో పనిచేయడానికి కర్హులుకారు. గనుక అటువంటి వారిమీద ఆధారపడి సత్యాగ్రహమును ప్రారంభించడానికి నేనంగీకరించను. రాట్టము, అహింస వీటియందు గట్టి నమ్మకం కలవారు తగినంతమంది వున్నారన్న గట్టినమ్మకం నాకెప్పుడు కలుగుతుందో అప్పుడే నేను సత్యాగ్రహమును ప్రారంభిస్తాను.

కోట్లకొలది ప్రజలకు ఘోరవిపత్తు

ఈ మహాసభవారు బాగా ఆలోచించకుండా సత్యాగ్రహమును వెంటనే ప్రారంభించడానికి యిప్పుడే తీర్మానించినట్టయితే దానివల్ల దేశంలో అనేక కోట్లమంది ప్రజలకు మిక్కిలి ఘోరమైన విపత్తును కలిగించినవారవుతారు దేశంలో అమాయకులైన వెర్రి కోట్లమంది ప్రజలు కాంగ్రెసు తమరి నందరిని వుద్ధరిస్తుందని గంపెడాశతో వున్నారు. కాంగ్రెసువారే తమకు రక్షకులని నమ్ముతున్నారు. వారందరూ మిమ్మలను కాంగ్రెసు మహాసభకు ప్రతినిధులుగా యెన్నుకొన్నారు. కనుక వారిపట్ల మీకు గల బాధ్యతను మీరు బాగా తెలుసుకోవాలి. నన్ను నాయకునిగా ప్రజలందరు యేర్పరిచారు.

నాయకుల బాధ్యతలు

అందువల్ల మీకుగల బాధ్యతలకంటే చాలా అధికమైన బాధ్యతలు నాకువున్నాయి. ఒక స్టీమరు కెప్తాను ముందు కలుగనున్న విపత్తును దుర్బిణితో చూసి నావికులకు తెలుపుతూ వుంటాడు. అలాగే స్వరాజ్యంకోసం మనం చేయదలచిన ప్రయత్నాలలో కలిగే విపత్తులను మీకు తెలుపుకు వుండడం నాకు ముఖ్యకర్తవ్యమై వుంది. కాబట్టి నేను తొందరపడి యేపనినీ చేయజాలను.

బ్రిటిషువారి సామ్రాజ్యతత్వం

బ్రిటిషువారి సామ్రాజ్యతత్వమును నిరసిస్తూ యీ సభలోచాలామందిమాట్లాడారు గనుకదానిని గురించి నేను హెచ్చుగా చెప్పవసరంలేదు. దానిని తొలగించడం మనకు ముఖ్యకర్తవ్యమై వుంది. దానికికూడా సత్యాగ్రహమే సాధనం.

వైద్యుడు చెప్పినపథ్యం చేయకుండా మందు పుచ్చుకుంటే రోగం కుదరదు

ఒక వైద్యునివద్ద మందు పుచ్చుకోవాలని వకరోగి కోరినట్టయితే ఆ వైద్యుడు చెప్పినప్రకారం పథ్యంచెయ్యాలి. ఆవైద్యుడు తనరోగం కుదురుతూడనే గట్టినమ్మకంకూడా రోగికివుండాలి. అలాటినమ్మకం లేకపోయినా సరిగా పథ్యం చెయ్యకపోయినా అజీర్ణుడుదరకు ఆవైద్యునిమీద నమ్మకంలేకపోతే ఆరోగి తనకు యేవైద్యునిమీద నమ్మకం వుందో ఆవైద్యునివద్దనే మందుపుచ్చుకోవాలి.

సత్యాగ్రహంచేసేవారికి కోపంవుండగూడదు

ఈవాళ యీసభలో చాలామంది బ్రిటిషువారి సామ్రాజ్యతత్వమును తీవ్రంగా నిరసించారు. ఈ ఉపన్యాసాలను వినడంవల్ల మీకు దానిమీద ఆగ్రహం అనగా కోపం మరింతఅధికమవుతుందే గాని సామ్రాజ్యతత్వంతొలగిపోదు. సత్యాగ్రహం చేయదలచినవారికి కోపంవుండగూడదు. బ్రిటిషు దేశం ప్రజలతో మనకువిరోధంలేదు. వారితో స్నేహంగావుండి వారిసద్భావమును పొందవలెననే మనం కోరుతున్నాము. ఇండియాలో బ్రిటిషువారి అధికారం తొలగిపోవాలిగాని వారీదేశంలోనుంచి వెళ్లిపోనక్కరలేదు. వారు మనతో సమానస్థాయిగా స్నేహభావంతో వుండాలనే మనం కోరుకున్నాము.

విశ్వమానవప్రేమ

భారతదేశానికి స్వరాజ్యంవచ్చిన తరువాత భారతీయులు ప్రపంచంలో అన్నిదేశాలవారినీ సోదరభావంతోనే చూస్తారు. ఇతరదేశాలవారి స్వాతంత్ర్యమును యెంతమాత్రము భంగపరచరు. అన్నిదేశాలవారు తమతోకలిసి పనిచేయవలెననే భారతీయులు కోరుతారు. భారతీయులు అన్నిదేశాలవారితోను కలిసిపనిచేస్తారు.

నీవుమాకు పనికిరావు అని మీరంటే నేను కోప్పడను

సత్యనిరతి సత్యాగ్రహానికిప్రాణం. సత్యంమీద నమ్మకంలేనివారు సత్యాగ్రహం చెయ్యడానికి అర్హులుకారు. నాపద్ధతులమీద నమ్మకంలేనివారు నన్ను వదలేస్తే నేను చాలా సంతోషిస్తాను. ఇటువైపైన నీవు మాకు పనికిరావు అని మీరంటే నేను కోప్పడను. ఈ సంగతులన్నీ యీసభలో యిప్పుడే నేను స్పష్టంగాచెప్పలేకపోతే నాకున్నూ దేశానికిన్నీ కూడా వినాశనంకలుగుతుంది.

సత్యం, అహింస, రాట్టం యివి సత్యాగ్రహులకు చిహ్నాలు

సత్యం, అహింస, యివి రెండూ సత్యాగ్రహానికి రెండుకళ్లు. రాట్టం దీనికి చిహ్నం. ఒక సైనికదళంలోవుండే సైనికులందరూ ఒకవిధమైన యూనిఫారములనే ధరించవలెనన్న నియమం ముఖ్యంగావుంటుంది. అలాగే సత్యాగ్రహసైనికులకుకూడా యూనిఫారం వుంది. దానిలో సత్యం, అహింస, రాట్టం యివి మూడు ముఖ్యచిహ్నాలు. వీటి మూడిటిమీదా గట్టినమ్మకంలేనివారు సత్యాగ్రహసైనికులుగా వుండడానికి అర్హులుకారు. వీటిమీదనమ్మకంలేనివారు నన్ను వదలేసి తమకు తోచినపద్ధతులను అవలంబించడం మంచిది" అని గాంధిమహాత్ముడు చెప్పాడు.

బర్మాప్రతినిధులరాక

బర్మానుంచి వచ్చిన ప్రతినిధుల నటుతరువాత మౌలానాఅజదుగారు సభ్యులకు పరిచయంచేశారు. వారి నాయకుడు బర్మాదేశీయుల అభినందనాలను కాంగ్రెసు వారికి విన్నవించాడు "ఇండియా, బర్మా, సింహళం యీ 3 దేశాలును కలిసేవుండాలి గాని విడిపోగూడదు. అని బర్మానాయకుడు చెప్పాడు.

రాజాలనివారు పంపిన తంతివార్తలను చదువుట

తాము సభకు రాజాలనందుకు విచారిస్తూ పండిత మదనమోహన మాలవ్యా, సేలం విజయరాఘవాచారిగార్లు మొదలైనవారు పంపిన తంతివార్తల నటుతరువాత సభలో చదివారు.

అధ్యక్షుని అంత్యోపన్యాసం

భారతదేశంలో అన్ని రాష్ట్రాలనుంచి అన్ని ప్రతినిధులుగాను, ప్రేక్షకులుగాను మీ రీ మహాసభకు వచ్చారు. మజహరుపూరు కాంగ్రెసు నగరమును యీ రాంఘురులో తాత్కాలికంగా మీ అందరి కోసమే కట్టించారు. మీరు వెళ్లిపోగానే యీ వారంలో కుటీరాలు పెండాలులు మొదలైన వాటినన్నిటిని తీసేస్తారు. మీ రిక్కడికి రావడంవల్ల మీ మనస్సులలో ఒక నూతన నగరనిర్మాణం జరిగింది. ఆనగరం యిప్పుడు భావప్రపంచంలోనే వుంది, గాని ప్రత్యక్షప్రపంచంలో లేదు. ఆనగరంలో ప్రవేశించాలంటే కష్టపడి పనిచెయ్యాలి. చెదరింపులు బూకరింపులు గర్జనలు మొదలైనవి అక్కడ పనిచెయ్యవు. ప్రస్తుతపరిస్థితులను మీరందరూ బాగా తెలుసుకోవాలి. ఇప్పుడు కాంగ్రెసువారిలో పరస్పరవిరుద్ధము లయిన భావాలు కలవుతున్నాయి. అయికమత్యం లేకపోతే యేపనీ కూడా జరగదు.

గాంధిమహాత్ముని నాయకత్వము

నాయకత్వమును గురించి చాలామంది మాట్లాడారు. గాంధిమహాత్ముడు ప్రధాన నాయకుడుగా ఉండవలెనని అత్యధికసంఖ్యాకులు నిశ్చయించారు. కొంతమందికి మహాత్ముని పద్ధతుల మీద నమ్మకంలేదు. అంతమాత్రంచేత మహాత్ముని పద్ధతులు సరియైనవిగావని అనడానికి వీలులేదు.

(6 వ పేజి చూడుడు)

సర్ ఎ. వరదాచారిగారు, ఫెడరలుకోర్టుజడ్జి పటమును చిత్రకారులు శ్రీ చేమకూరు సత్యనారాయణగారు చిత్రించిరి. వారు ప్రక్కన నిలిచియున్నారు. ఈ చిత్రము మదరాసు హైకోర్టులో 20 వ తేదిని గౌ॥ ప్రధానన్యాయమూర్తి గారు ప్రతిష్ఠించిరి.

ఏకభాష కాదగినది హిందూస్థానీయే

భారతశాసనసభలో ప్రభుత్వసభ్యునివివరణము

జియాయుద్దీనుగారి ప్రశ్నకు సమాధానం

క్రొత్తఢిల్లీ, మార్చి 20:—

భారతశాసనసభలో నేడు జియాయుద్దీనుగారు ప్రశ్నించిరి:—

"రేడియో ప్రసారణలలోగాని రేడియోలో చెప్పుటలోగాని, ఉర్దూ అనుమాటను వాడుట లేదు. 'హిందూస్థానీలో చెప్పబడును' అని మాత్రమే రేడియోలో ప్రకటించుచున్నారు. ఉర్దూ అను మాటకు హిందూస్థానీ అని వాడుచున్నారా?

ప్రభుత్వసభ్యులను క్లాగారు:—హిందూస్థానీ అని మామూలుగా పిలుచుచున్నంత మాత్రమున, ఉర్దూ అని పిలువుట నిషేధింపబడినట్లెంచరాదు.

ప్రశ్న:—హిందూస్థానీ అనేభాష ఒకటి ఉన్నదా?

జవాబు:—ఉన్నది.

ప్రశ్న:—ఉర్దూ హిందీకాకుండ వీటి మిశ్రమము హిందూస్థానీ భాషను తయారుచేసి ఈ భాషలను సంకరముచేయుట మీ రేడియోశాఖ వారి ఉద్దేశ్యమా?

జవాబు:—కాదు. రేడియో వినువారిలో అత్యధిక సంఖ్యాకుల కర్థమగుభాషను వాడుట రేడియోశాఖవారి ఉద్దేశ్యము.

ప్రశ్న:—ఉర్దూభాషకు ప్రతికూలంగా దేశంలో బ్రహ్మాండమగు ప్రచారము జరుగుచున్న సంగతి మీకు తెలియునా?

జవాబు:—నాకు తెలియదు.

ప్రశ్న:—రాజకీయ వివాదములలో భాషా సమస్య ఒకటిగా ఉన్నప్పుడు, అట్టి వివాదములలో ప్రభుత్వంవారు తటస్థముగా ఉండుట నీతికదా? ఉర్దూభాషను అపరూపమగు హిందీపదములతో పాడుచేయరాదని ఇకనైన ఉత్తర్వు చేసెదరా.

జవాబు:—భాషా సమస్యకు సంబంధించిన రాజకీయ వివాదముతో ప్రభుత్వం వారికి పని లేదు. ఉర్దూ భాష రేడియో మూలంగాపాడగుట లేదు. ఏ భాషలోనుండి పుట్టినను నలుగురికి తెలియని మాటలు వాడకుండుటే రేడియోశాఖ వారి పద్ధతి.

ప్రశ్న:— ఉర్దూ అనుమాటకు బదులు హిందూస్థానీ అను పదమునువాడగూడదని ఉత్తర్వు చేసెదరా?

జవాబు:—అట్లు చేయుట ఎందుకు పీలు కాదో ఇదివరకే కారణములు తెలిపితిని.

ప్రశ్న:—హిందీకిని ఉర్దూకును భేదమేమని మీ అభిప్రాయము?

జవాబు:—భాషలనుబట్టి ఈ దేశమును సర్వే చేయించి గ్రంథములను ప్రభుత్వంవారు తయారు చేయించిరి. ఆ గ్రంథములే మాకు ఆధారము. గంగా నదిని చుట్టుకొనియున్న విస్తృత ప్రదేశము యొక్క ఉత్తర భాగములు వాడు భాష హిందూస్థానీయని ఆ గ్రంథములలో నున్నది. పారసీక భాషలోని పదములు, సంస్కృత పదములు చాలా తక్కువ గనుకను, పారసీ కలిపిలోను సంస్కృత నిలిపిలోను, వాయుల కవకాశమున్నది గనుకను హిందూస్థానీ దేశమున కంటకు ఏకభాషగా వ్యవహారము నిమిత్తం నాడదగియున్నది. ఉర్దూలో పారసీక పదము లెక్కువ, హిందీలో సంస్కృత పదము లెక్కువ, ఇదియేమీటి అంటికి తేడాయు. (అ. ప్రే.)

(8 వ పేజి తరువాయి)

నికల్ల పెద్దగను కలకత్తా ఇంపీరియల్ లైబ్రరియందు బ్రిటిషు మ్యూజియమను లైబ్రరీలో నున్న గ్రంథములలో పదవవంతైనను లేవు. ప్రతి విజ్ఞాన కేంద్రమునందును యింతి గొప్ప గ్రంథభాండాగారముల నేర్పరుచుట వీలుకానిపని. కావున ఒక్కొక్క శాఖలో నొక్కొక్క కేంద్రమునందు అవిషయమై దొరకు గ్రంథములన్నియు నుండవలెను. ఇందుకు గాను కాపీలైటు ఆక్టు మార్చి ప్రతి ప్రచురణకర్త మన దేశమునందలి కేంద్ర గ్రంథాలయమునకు ఒకపుస్తకము పంపవలెనను నియమ మేర్పరుపవలెను.

ఆంగ్ల దేశమున నున్న పూర్వవస్తువులు

ప్రపంచప్రసిద్ధి గాంచిన విజ్ఞాన కేంద్రములనీ కేంద్రములనీ దేశమున నేర్పరుచుటకు మరియొక ప్రబల ప్రతిబంధకము కలదు. లిఖితగ్రంథములు, తామ్రశాసనములు, చిత్రములు, నాణెములు, చరిత్ర సంబంధములగు పత్రములు మన దేశములో నెక్కువగా లేవు. ఆస్ట్రేలియా, లండనులలో నవి యెక్కువగా నున్నవి. బెంగాలుకు క్రొత్తగా గవర్నరుగా వచ్చిన సర్ బారిజోర్టు గారు బ్రిటిషు మహాజయమునుండి ఒక తామ్రశాసనమును తెచ్చి బెంగాల్ రాయల్ ఏషియాటిక్ సొసైటీ వారికిచ్చెనని యిటీవల చదివినప్పుడు నాకు అపరిమితమైన ఆనందము కలిగెను. ఐనను, ఆంగ్ల దేశములో భారత విజ్ఞానమునకు సంబంధించిన లిఖిత గ్రంథములు, తామ్రశాసనములు, పత్రములు నున్నవనియు భారతదేశమునకు తిరిగి యిచ్చి వేయబడవలసిన సమయము వచ్చినదని యభిప్రాయము, అమూల్యములగు నీ వస్తువులను జాగ్రత్తగా రక్షించుటకు మనము ఆంగ్ల దేశమునకు కృతజ్ఞులము. కాని అవి మన దేశమునకు రెండినవి. ఈ దేశములో వానిని బాగుగా ప్రజలు ఉపయోగించుకొన గలుగుదురు. భారతదేశ మిప్పుడు భారతవిజ్ఞానమునకు నిజమయిన కేంద్రమయినది. ఆంగ్ల దేశములో వీనిని ఉపయోగించు వారికంటె యిచ్చట యెక్కువ మంది వాని నుపయోగించెదరు.

విజ్ఞాన ప్రచారము

వివిధ శాఖలలో జరిగిన పనిని ఆయా శాఖాధ్యక్షులు వివరింతురు. నాకు వ్యక్తిగాని, సామర్థ్యముగాని లేదు. కాని, పరిశోధనలు సాగవలసిన కొన్ని పద్ధతులను మాత్ర మిప్పుడు నేను వివరింతును. భారత విజ్ఞానము ఇన్సులిండియాకును, మధ్య ఆసియాకును యెట్లువ్యాపించియుండెనో పండితులదృష్టి నాకర్షింపదగును. ఈ విషయమున వంగదేశములో యెక్కువపని జరిగినది. ఈవిషయము నేటిప్రపంచసమస్యలకుగూడ సంబంధించి యుండగలదు. విజ్ఞానములో పటుత్వ మున్నచో కత్తిచేతను బాంబుచేతను గాక సౌమ్యమార్గమున విజ్ఞానము ఎట్లు వ్యాపింపగలదో దీనివలన తెలియగలదు. ఇతర దేశములలో హిందూ, బౌద్ధమతములవ్యాప్తి ప్రతిశాఖాశాలలోను, ప్రతిపాఠశాలలోను పఠనీయముగా నుండదగును. ఈ విషయము డచ్చి ఫ్రెంచి భాషలలో నుండుటచే అభిమాలు ఈదేశములో హెచ్చుగా పఠింపబడవలెను. మన పండితులు ఆ దేశములకు అధికసంఖ్యాకులుగాగాయి ఖర్చుపరిశోధనచేయవలెను. ఇంతవరకు ఈ విషయమున నితరులు మనకు మార్గదర్శకులైరి. వారికి మము కృతజ్ఞులము. కాని ఈపని మనది. ఈపని చేయుటకు మనము ముందుకు గావలెను. మన పూర్వికుల ఘనకార్యములను తెలుపుచరిత్ర మనము తీర్చుకొనవలెను. ఎరప్పు, కాలువల్ తోడుకొనుటలలో కనబడిన పూర్వవస్తువుల చరిత్రకొరకుగల కండ్లు తెరచినవి. చెక్కబడినవిల్లు ప్రతిపంచవర్షము కనబడుచున్నవి. అవి మనకు అర్థమగుటలేదు. కొలదిమంది వానిని విచారించుచున్నారు. వారిసంఖ్య హెచ్చవలెను. పూర్వకాలమున ఈజిప్టుసుమర్, ఎలామైట్ ఇరాన్, ఇండియా దేశముల విజ్ఞానములకు పరస్పర సంబంధ ముండెనని యిప్పుడు స్పష్టమైనది. కావున అతిప్రాచీనకాలమున మనదేశచరిత్రను మనము తెలిసికొనవలసిన ఈజిప్టు, అస్సీరియా దేశముల విజ్ఞానమును మనము పఠింపవలసి యున్నది. ఈ విషయమున పొత్సాహ్యులు ముందంజ వేసిరి. మనము యింకను ప్రారంభమైన గానింపలేదు. వీనిని మనము పఠించిన గాని, భారతదేశము భారత విజ్ఞానపరిశోధనకు కేంద్రము కాజాలదు.

పురాణములను ప్రకటింప వలెను

జన్మతః నేను పౌరాణికుడను. కావున మా విజ్ఞాన, సాంఘిక, తత్వశాస్త్రములు ఉపూర్వ మెట్లుండెనో తెలిసికొనుటకు వానిని మనము పఠింప వలెనని తలచుచున్నాను. ఇప్పుడు తగినంతగా వానిని మనము పఠించుటలేదు. వాని ప్రాముఖ్యమును మనము సరిగా గ్రహింపకుండుట శోచనీయము. పురాణములయందు నమ్మకము లేనివారు వాని విషయమై తెలుపు దానిని మీరు నమ్మరాదు. చదివి మీరు వానిపై అభిప్రాయ మొసంగుడు. హిందూమత, విజ్ఞానరత్నాకరు పురాణములు చాలతోడ్పడునని మీకు తెలియగలదు. పురాణములను చక్కగా ప్రకటింపవలసియున్నదిగనూడను.

దేశభాషలోని వాఙ్మయము

ప్రాచీన కాలమునుగూర్చి విచారించినంత మాత్రమున మనపని పూర్తికాదు. ఈనాటి విషయముగూడ మనము పరిశీలింపవలెను. సంస్కృత, ప్రాకృత, అరబ్బీ, పర్షియను భాషల పఠనము విషయమై సభవారు ప్రాముఖ్యమొసంగుట సహజము. కాని ఈ భాషలు వాడుకలో నుండి తొలగి యిప్పటికి 800 సంవత్సరములైనవి. ఈ కాలములో వాఙ్మయము వివిధ దేశభాషలలో నుండెను. కావున ఈ దేశభాషల పఠనమును మనము ప్రోత్సహింపవలెను. ఈ భాషల వ్యాకరణము మాత్రమేగాక, వాఙ్మయమునుగూడ చదువు టవసరము. అప్పుడు మనకు మధ్యయుగములనాటి సంఘస్థితి బాగుగా తెలియగలదు. మధ్యయుగములనాటి భక్తులు ప్రాచీన ఋషుల సందేశమును దేశభాషలలో మనోహరముగా గానము చేసియుండిరి. వారి పాటలు, పద్యములు మానవహృదయమును భక్తిరసమయము గావించునవై యున్నవి. ఈనాటి వాఙ్మయము వివిధదేశ భాషలయందుండుటచే మనము ప్రత్యేక సౌకర్యము లొసంగినగాని చాలమంది ఆభాషలను చదువలేకుండిరి. కావున ప్రతి దేశభాషయందియు కొన్ని భాగములను హిందీ ఆంగ్లానువాదములతో ప్రచురింపవలెను. ఇట్లు చేసినచో ఒకరి వాఙ్మయమును, ఒకరి దృక్పథమును మరియొకరు గ్రహించుటకు వీలుండును. అనర్ఘదాయకములను ప్రతేకరాష్ట్రీయ భిమానములను తొలగిపోవును. సంస్కృత జన్యభాషలకు హిందీతర్జుమా చేయునప్పుడు, దానిని దేవనాగరి లిపిలో వ్రాయవలెను. ఇతర లిపులన్నిటికంటె దేవనాగరి లిపి భారతదేశములో నెక్కువమందికి తెలియును. ఈ లిపి సమగ్రమును, శాస్త్రీయమును నగుటచే దీనిని ప్రోత్సహింపవలెను. ఈ భాషలకు చాల పోలికలు కలవు. తెలుగు, అరబము మున్నగు భాషలలోని భాషలు చాలవరకు సంస్కృతమునుండి గైకొనబడినవి. కావున దేవనాగరి భాషలో వ్రాయబడినప్పుడే అనేకభాషలను పండితులు తెలిసికొనుటకు అవకాశ ముండును. కావున సంస్కృతముపై నాధారపడు భాషలు మాట్లాడువారిలో దేవనాగరి లిపి తెలిసియుండుటయు, ఉపయోగింపబడుటయు అవసరము. పర్షియను, ఉర్దూభాషలు మాట్లాడువారు తమ లిపికంటె సమగ్రముగా లిపిని ఉపయోగింప నిశ్చయించువరకు పర్షో-అరబిక్ లిపిని వాడుచుండవచ్చును.

పూర్వవస్తు పరిశోధనశాస్త్రము

పూర్వవస్తు పరిశోధన శాస్త్రము, ఈవస్తువులకై భూగర్భమును త్రవ్వుట యనునవి, భారతవిజ్ఞానమునకు చాల సన్నిహితములైన విషయములు. ద్రవ్యాభావముచే భూగర్భమును త్రవ్వక్రొత్తపనులు ఆగిపోవలసివచ్చుట మన దౌర్భాగ్యము. ఈశాఖను ఎండగట్టుట కేవలము అనుచితమని ప్రభుత్వమువారిని, శాసనసభలను జ్ఞాపకము చేయుటవసరముకాగూడదు. కావున భూగర్భమును త్రవ్వి పూర్వవస్తువులను తీయు విషయములో ప్రభుత్వమువారొక సమగ్రమైన పాలసీ అవలంబింపవలెనని కోరుచున్నాను. వైదిక పౌరాణిక ప్రసిద్ధస్థలములను బయటికి తీయు పనులను వెంటనే ప్రారంభింపవలసి యున్నది. ఈ స్థలముల విషయమై యింతకాలము ఆశ్రద్ధవహించుట చింత. వానిని త్రవ్వించిన గాని మనప్రాచీనవిజ్ఞానము, చరిత్ర తెలియవు.

ధనవంతులు తోడ్పడవలెను

త్రవ్వవలసిన ప్రదేశము లనేకములుండుటచే ప్రభుత్వమువారొసంగకలద్రవ్యము చాలదు. కావున ధనవంతులు కీ॥ శే॥ సర్ రతన్ తాతాగారి మార్గమవలంబించి యిందుకై ద్రవ్య సహాయము గావింపవలెను. ఈ పని విదేశీయ సంస్థల యాజమాన్యమున ప్రారంభింపబడియుండుట దుఃఖకరమగు విషయము. అనేక సంస్థానములవారు ప్రత్యేకముగా పూర్వ వస్తుపరిశోధనశాఖల నేర్పరిచి మంచి పని చేయుచుండుట సంతోషదాయకము. ఇతరులుగూడ వారి నుదాహరించుట సంభావ్యము.

జిల్లాలలో చిత్రవస్తుప్రదర్శనశాలలు

ప్రతి ముఖ్య స్థలమునందును చిత్రవస్తుప్రదర్శనశాల ఏర్పడుటకు పరిశోధనకు చాల ఉపయోగముగా నుండును. ప్రతిజిల్లాలోర్డు మునిసిపాలిటీ తమ స్థలములలో దొరకు చిత్రవస్తువులను సేకరించి ప్రదర్శింప వలెను. భారతదేశములో లెక్కకు మిక్కిలి చిత్రములు, శాసనములు, లిఖితగ్రంథములు, పత్రములు, మున్నగునవికలవు. ఒకకేంద్ర చిత్రవస్తుప్రదర్శనశాలలో నివి పట్టవు. ఇవన్నియు ఖిలముగాకుండ నుండవలసినచో ప్రతిజిల్లాలోను చిత్రవస్తుప్రదర్శనశాలలుండు టవసరము.

నిజమయిన భారతదేశచరిత్ర

భారతీయులచే వ్రాయబడిన భారతదేశ సత్యచరిత్ర తయారు చేయబడవలె నని బరోడా ప్రాచ్యవిజ్ఞాన మహాసభలో కీ॥ శే॥ డా. జయస్వాల్ గారు కోరియుండిరి. స్కీమును ఆయనతో చర్చించి ఆమలులో నుంచబోవు చుండగ మృత్యువు ఆయనను కబళించుకొని పోయెను. ఈ సూచన పండితుల అభిమానమునకు పాత్రమైయుండుట నాకు సంతోషము కలిగించుచున్నది. కాని అనేకస్కీములు ఒండొంటితో పోటీచేయుచుండుట శోచనీయము. కావున నిట్టి చరిత్ర వ్రాయ సంకల్పించుచున్న పండితులందరు కలసి పనిచేయవలె నని కోరుచున్నాను. అప్పుడే సరియైన చరిత్రను మనము తయారుచేయగలుగుదుము.

విజ్ఞాన పునరుద్ధరణము

పరిశోధనయందలి మక్కువనే పరిశోధనను కొనసాగించుట ప్రశంసనీయమే. కాని ప్రస్తుత కాలమునకు, ముందుకు ప్రయోజనకరముగా నుండుటకు పూర్వవిషయములను మనము తెలిసికొనుచున్నామను విషయమును మరవరాదు. విజ్ఞానములుక్షీణదశకలు గొట్లు ఉత్పన్నమైనవి ఎట్లు వృద్ధినొందినవి, ఎట్లుపతించినవి- అను విషయములను ప్రజలు తెలిసికొన నిచ్ఛగింతురు. కావున హిందూ, బౌద్ధ జైనమత విజ్ఞానముల ప్రారంభ వ్యాప్తివినాశములను గూర్చి సమగ్రముగా వివరించి, తిరిగి వానిని పూర్వస్థితికి తెచ్చుట యెట్లో ఈసభవారు తెలుపదగుదురు. ఈవిచారణ చాల కష్టమైనది. నిష్పాక్షికముగా నున్నగాని యిట్టిదని చేయలేరుగారు. ఈసభ కంటె తగిన సంస్థ ఈ పనికి బూనుకొనవలెను. భారతదేశము తిరిగి ఏగజాతిగా ప్రసిద్ధిగాంచవలసినచో హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్సీలు, మహమ్మదీయులు, క్రైస్తవులు ఒకరి విజ్ఞానములయందును, చరిత్రల యందును అభిమానము కలిగియుండవలెను. ఇందర విషయమై ప్రమాణగ్రంథములను ఈ సభవారు తయారు చేయవచ్చును.

ఇతర దేశములలో విజ్ఞానవ్యాపన

ప్రాచ్య విజ్ఞానమును, తత్వశాస్త్రమును పఠించుటయు, పునర్నిర్మించుటయు మాత్రమే గాక వాని పందేశమును ఖండాంతరముల యందు వ్యాపింపజేయుటయు ఈసభయొక్క ఉద్దేశ్యమై యుండవలెను. ఇది చాల అవసరము, సమంజసముగూడను. ప్రపంచమును మహోత్సాహతమ అవరించిన సమయమున మనము సమూహదేశమును చూచినాము. మనమతమున కాధారభూతములు సూత్రములును, మనవేదాంతశాస్త్రమున కాధారభూతములైన సూత్రములును ప్రపంచప్రజలకు బోధకానంతకాలము యిట్టి ఘోరయుద్ధములు మాటిమాటికి కలుగుచునే యుండును. ఇప్పటి పోరాటముల అంతరార్థ మేమి? వివిధగతముల వారును వివిధ విజ్ఞానములు గలవారును శాంతముగా ఒకరినొకరు నాశముచేసికొనకుండ జీవింపవలెనా? లేక ఆధిక్యమునకై ఇతరులను నాశనము చేయుటకై ఒకరినొకరు పోరాడవలెనాయనునది ఈ పోరాటముల కాధారభూతమైనసమస్య. ప్రజలు శ్రేయమునువదలి శ్రేయములను చేపట్టుచుండుటచే, ఆత్మను వదలి, ఎండమావులవంటి భౌతికవస్తుసముదాయమును చేపట్టుటచే ప్రపంచమున కిట్టిఉత్పాతము కలుగుచున్నది. శ్రేయములను వదలి శ్రేయములను చేపట్టువరకు మానవకోటికి శాంతి యుండజాలదు. ప్రతివారికి తమ విజ్ఞానమును వృద్ధిచేసికొను అవకాశమొసంగవలెను. మనకు సమానభావ ముండవలెను. సమానభావము మాత్రమేగారు. యితరుల మతములు గూడ మంచివేనని గ్రహింప గలిగియుండవలెను. ఏ మతముల నవలంబించినను, ఏ దైవముల గొల్చినను, ఎట్టి ఉపాసనాలు చేసినను ముక్తి కలుగునని కృష్ణభగవానుడు గీతయందు చెప్పియున్నాడు. 2200 సంవత్సరములకు పూర్వము మత సహనము విషయమై అశోకుడొకశిలాశాసనము వేయించెను. ఈ సూత్రములు ప్రాచీన భారతదేశమునందు అవలంబింపబడుటచేహిందూ, బౌద్ధ, జైన, జోరాష్ట్రి, సిక్కు, క్రైస్తవ మతములన్నియు ఈదేశములో నభివృద్ధియం దుండెను. ఒక మతమువారు మరియొక మతమువారికి తమ విజ్ఞానధనము నొసంగుచువచ్చిరి. ప్రభువుల ఆశ్రయము లేని స్థలములలో ఇస్లామ్ మతము 9, 10 శతాబ్దములలో గొప్ప స్థితియందుండెడి. కావున ఈ సహనభావమును ఒక్క మన దేశములో మాత్రమేగాక ప్రపంచమందంతటి వ్యాపింపజేయుట మనము గూడవలెను. శ్రేయములను అనగా భౌతికవిషయములను వదలి శ్రేయములను చేపట్టు ప్రాచీన వేదాంతవాక్యములు ఆచరణయందుంచి యితరులకు బోధించినప్పుడే, అన్ని మతముల వారిని తమ మతమును, విజ్ఞానమును నిరంతరాయముగా అవలంబించినప్పుడే ప్రపంచములో శాంతి సౌఖ్యభావ ముండును. ఈభావమును ఖండాంతరములలో వ్యాపింపజేయుటకు ఈసభవారు పూనుకొనవలెను. ఈసభవారి ప్రయత్నము సఫలమై భారతవర్షమునకు ఘనత చేకూరుగాక యని కోరుచున్నాను.

(5 వ పేజి తరువాయి)

గాంధిమహాత్ముని పద్ధతులమీద నమ్మకంలేనివారు మరియొకవిధి నాయకునిగా ఈశ్వరునిలోవలా నికి ఏమీ అభ్యంతరం లేదు కాని గాంధిమహాత్ముడే నాయకుడుగా వుండాలని కోరేవారందరూ మహాత్ముని పద్ధతులప్రకారమే పనిచేస్తూవుండాలి. మహాత్ముడు విధించిన పరతులను మనం సరిగా నెరవేర్చితే గాని మహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభించడు. ఇది చాలా సులభమైన విషయం. దీని కిన్ని రాద్ధాంతసిద్ధాంతాలెందుకో నాకేమీ బోధపడడం లేదు.

కాంగ్రెససంఘాలు చురుకుగా పనిచేస్తూ వుండాలి

దేశంలో గ్రామ, పట్టణ, తాలూకా, జిల్లా, రాష్ట్రీయాది కాంగ్రెససంఘాలన్నీ నిరంతరం చాలా చురుకుగా పనిచేస్తూనే వుండాలి గాని నాంకేవాస్తే సంఘాలుగాను నిద్రపోను సంఘాలుగాను వుండగూడదు. ఈ విషయంలో నేను శ్రద్ధగా పనిచేస్తాను.

శాసనసభలు - అవిధేయత

కాంగ్రెసువారు శాసనసభలలో ప్రవేశించడం వల్ల కాంగ్రెసుకు బల మధికమైనమాట నిజమే గాని కొన్నిలోపాలు కూడా కలిగాయి. వీటిని తొలగించవలెను. దేశపోషే అభివృద్ధి కలగదు. మనం నిద్రపోకూడా స్వరాజ్యమునుగురించి కలలను కనడంవల్ల లాభం లేదు. మనం మేలుకొని కాంగ్రెసువారిలో అవిధేయతను పూర్తిగా తొలగించవలెను. ఇప్పుడు కాంగ్రెసుకు కఠినపరీక్ష జరుగుతోంది. ఈ పరీక్షలో మనం నిలబడనిగితేగాని యితరదేశాలవారికి మనమీద గౌరవం కలగదు." అని మౌలానా అబులుకలాం ఆజాదుగారు చెప్పారు.

శ్రీమతి సరోజినీ దేవిగారు

"సన్మాన సంఘంవారున్ను సంన్మానసంఘాధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదుగారున్ను రాంఘరు కాంగ్రెసుమహాసభల నిమిత్తం వచ్చిన వేలకొలది ప్రజలకందరికీ సకల సౌకర్యములను సమకూర్చినందుకు నేను మీ అందరిపక్షమున సన్మానసంఘంవారికి కృతజ్ఞతను తెలుపుతున్నాను. ఏసుక్రీస్తుకు సెయింటుజాను పడిభుజంగా వున్నట్టు గాంధిమహాత్మునకు రాజేంద్రప్రసాదుగారు పడిభుజంగావున్నారు. వలంటీరులు తమ విధులను సరిగా నెరవేర్చారు. ఈసారి గొప్ప వర్షాలు పడియడంవల్ల కాంగ్రెసువారు కష్టాలనుభవించడానికి వెనుదీయరనిన్నీ వారు తమ విధులను నెరవేర్చడంలో అవిధేయతను కనబరచరనిన్నీ బాగా వెల్లడిఅయింది." అని శ్రీమతి సరోజినీదేవిగారనన్నారు.

డాక్టరు రాజేంద్రప్రసాదుగారు

"సన్మానసంఘంవారిపక్షమున మీకు నేను స్వాగతం యియ్యాలనున్నా మిమ్ములను వీడ్కొల్పడమున్నూ కూడా ఒక్కరోజునే జరగవలసి వచ్చినందుకు నేను చాలా విచారిస్తున్నాను. వర్షాలవల్ల సన్మానసంఘంవారిపనులు సరిగా జరగలేదు. వీటివల్ల యిక్కడికి వచ్చినవారికందరికీ కూడా చాలా యిబ్బందులు కలిగాయి. ప్రేక్షకులుగా వచ్చినవారుకూడా యీలాగు కష్టపడవలసి వచ్చినందుకు నేను విచారించవలెనో లేక వారి కష్టాలను స్థైర్యంతో సహించినందుకు వారి వక్షనందించవలెనో నాకు తెలియడంలేదు. మహాసభకు రావడానికి విజిటర్ల టిక్కెట్లను కొన్నవారిలో చాలామంది వర్షంవల్ల మహాసభకు రాజాలకపోయినందుకు వారికి ముఖ్యంగా నేను సానుభూతిని తెలుపుతున్నాను. వర్షాలవల్ల దామోదరనదికి వరదవచ్చింది గనుక యిటుపైని యిక్కడ స్నానపానాలకు పరిశుద్ధమైన నీటిని సమకూర్చడానికి వీలు లేకుండా వుంది. నీటిపంపులన్నీ నీళ్లలో మునిగివున్నాయి గనుక యీ రాత్రే అందరూ యిక్కడినుంచి బయలుదేరవలెనని కోరుతున్నాను" అని రాజేంద్రప్రసాదుగారు చెప్పారు.

భారత కాంగ్రెసు సంఘసభ- వందేమాతరం

ఈ వార్త మధ్యాహ్నం కాంగ్రెసునగరులో భారత కాంగ్రెసు సంఘసభ జరుగుతుందని సభలో మౌలానా ఆజాదుగారు చెప్పారు. అటు తరువాత అందరూకలిసి వందేమాతరంపాట పాడారు. అంతటితో 53 వ భారత కాంగ్రెసు మహాసభ సమావేశాలు వీధారులో రాంఘరులో మజహరుపూరు కాంగ్రెసు నగరులో పూర్తి అయినాయి. (అ. ప్రే.)

సమ్మరువెల్సు అమెరికాకు ప్రయాణమగుట

జెనోవ, మార్చి 20:—

నేటిదినము సమ్మరు వెల్సుగారు జెనోవ రేవునుండి కొంటడి సావాయి స్టీమరులో అమెరికాకు ప్రయాణమైరి.

మసులోని ఇటలీ సేనానితో సంప్రదించుట

రోము, మార్చి 20:—

ఇటలీ సంరక్షణపు సేర్పాటులనుకొంని మసులోనిగారు నేటిదినము ఇటలీ సేనాని మార్షలు గ్రాజియానిగారితో సంభాషణ జరిపిరి.

బ్రిటను ఫ్రాన్సులకు ఒకటే పోస్టు బిళ్లలు

పారిస్, మార్చి 20:—

బ్రిటను ఫ్రాన్సు దేశముల సంతోషానికి ఒకటే పోస్టు బిళ్లల నుపయోగింప తీర్మానింపబడినదని యు రెండు దేశముల పోస్టులు అధికారులు వివరములనుగూడ నిర్ణయించుకొనిరనియు త్వరలోనే ఈ నిర్ణయము అమలు జరుపబడునని యు ఒక అధికారి ప్రకటన గావింపబడినది.

కేపుటౌను మునిసిపలుసంఘము

భారతీయుడు సభ్యుడుగ ఎన్నుకోబడుట

లండను, మార్చి 20:—

కేపు టౌను మునిసిపలు కాంగ్రెసుఅధ్యక్షులును అయిన మిస్టరు ఇస్మేలుగారు కేపు టౌను మునిసిపలు సంఘపు సభ్యులుగ ఎన్నుకోబడిరి. దక్షిణాఫ్రికాలో ఒక నగరపు మునిసిపలు సంఘ సభ్యుడుగ భారతీయుడు ఎన్నుకోబడుటకు ఇదియే మొదటి పర్యాయము.

శ్రీ॥ శే॥ కోకా సుబ్బారావుగారు

పిఠాపురం దివాను

మదరాసు, మార్చి 21:—

శ్రీ కె. వెంకట సుబ్బారావునాయుడుగారు పిఠాపురం దివాను, నేడుదయం 10-40 గంటలకు మైలాపూరు పిఠాపురనగరులో కాలధర్మము కొంగిరని తెలుపుట కెంతయువిచారమగుచున్నది. వీరికి 64 సం॥ వయస్సు. శిస్సరు కుమారులు వీరు కుమార్తెలు, మనుమలు గలరు. వీరు సర్ ఆర్. వెంకటరత్నంనాయుడుగారి శిష్యులు. రేపు పిఠాపురంలో అంత్యక్రియలు జరుగును.

ఎనీమియా

డాక్టరుగారి "ఫిల్లోసాన్" ప్రశంస

ఎనీమియా ముఖ్యంగా పసితనంలోనే స్త్రీత్వం సంభవించుటవల్ల కల్గుచుండును. ఇది వయస్సు ముదిరిన వెనుక చాల బాధాకరమగును. రోగిలోని ఉత్సాహము, శక్తి మున్నగునాని నపహరించి, వారి దైనిందికృత్యములు నిర్వర్తింపజాలనివారిగా చేసి క్రుంగజేయును. "ఫిల్లోసాన్" మాత్ర లట్టివారిపై అద్భుతంగా పనిచేసినవి. క్రిందివాటిని చదవండి.

"నేనొక సంవత్సరం క్రింద ఎనీమియాకు ఫిల్లోసాన్ వాడియాని చాల జయప్రదముగా పనిచేసినట్లు కన్గొంటిని".

ఎం. ఎస్సి, ఎల్. ఎమ్, ఎస్. ఎస్. ఏ.

"ఫిల్లోసాన్ వారు చాల మేలుచేసినది. ముఖ్యంగా ఎనీమియా, దడలను నివారించినది. అట్టి రోగులకు నే నెప్పుడు ఫిల్లోసాన్‌ను శిఫారసు చేయుదును".

ఎల్. ఎం.

ఫిల్లోసాన్ బిళ్లలు సహజమైన శాకాంగుల సారము. ఇందు అపాయకరమైన ఓషధులు చేరలేదు. మనకాలపు సమస్య కివి సమాధానములు. డాక్టర్లు, రోగులుకూడా దాన్ని ప్రపంచమంతటా పొగడుచున్నారు. అందరి మదుల విక్రేతలవద్ద లభించును. ఒకవేళ దొరకనిచో జె. ఎల్. మారిసన్ సన్ & జోన్సు (ఇండియా) లిమిటెడ్, Dept. (W. R) పో. బా. నెం. 258 బొంబాయికి వ్రాయుడు. ఇవేగాక "పునర్యౌవనము, పునశ్శక్తి" అనే పుస్తకం కూడా మీరు పొందగలరు.

క్వినైనుకు మారిటియస్ కృతజ్ఞత

హిందూ మహాసముద్రంలోని మారిటియస్ ద్వీపము మొదట్లో 16-వ శతాబ్దంలో పోర్చుగీసువారిచే కనుగొనబడినా, తరువాత డచ్చి, ఫ్రెంచి, ఇంగ్లీషు వారలచే నాక్రమింపబడి చివరికి ప్యారిస్ 1814-వ సంధి ప్రకారం బ్రిటనుచే సంక్రమించినది.

బ్రిటిష్ వ్యాపారస్థులు చెఱుపుతోటలు వేసిరి కాని సముద్రపు గాలి, తుఫానులవల్ల నవి నాశనమవడం మొదలుపెట్టినవి.

1860 వరకు మారిటియస్‌లో మలేరియా లేదు కాని, 1866 లో తీవ్రంగా వచ్చింది. మలేరియావల్ల గొప్ప పరివర్తనవచ్చి ధనవంతులంతా కొండలపైన ఇళ్లుకట్టుకొని వ్యాపారమున్నప్పుడే క్రిందికివచ్చుచుండెడివారు. అదృష్టవశాత్తు క్వినైను యొక్క ఫలితాలు మారిటియస్ దీవిలో కూడా తెలిసి నానాజాతిసమితి యొక్క మలేరియా కమిషన్ సలహాలు అచ్చట కూడ అమలుపరుపబడినవి.

జ్వరంవచ్చే ఋతువులో నిరోగకారిగా 6 గ్రైనులున్నూ, జ్వరం ఉన్నయెడల తగ్గుటకు 5 నుండి 7 రోజులవరకు రోజుకు 15 నుండి 20 గ్రైనులున్నూ సేవించవలెను.

మారిటియస్ సంపన్న సర్కార పరిశ్రమపై నాధారపడి యుండును. అక్కడి నాల్గులక్షల ప్రజల సౌభాగ్యం కేవలము సర్కారు ఫలితాలపై తగ్గలమీదే కాకుండా, సుపారీల వర్తకాదాయాలమీద కూడా ఆధారపడును. కాని ఏది ఎట్లున్నను క్వినైను సహాయంతో మలేరియాను నిర్మూలిస్తేనే గాని ఏదేశానికి సుఖపడరాదు.

M. No. 213

లండను మార్కెట్టు

(రూ. స్వ. కేబుల్)

లండన్, మార్చి 20.—

శెలవుమర్నాళ్ళలో లండనుగారి ఉపన్యాసము. సిల్వర్‌వీడుపై ప్రతిఘటనాడి చార్తలు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారమునకు ఉత్సాహము పుట్టింపలేదు. అన్నిటిధరలు హెచ్చెను. అయినను వ్యాపారము సామాన్యముగనే నుండెను. చాల్ స్ట్రీటువ్యాపారము స్థిరముగా ప్రారంభమయ్యెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

	లండను, మార్చి 20 కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	20 13/16	21/-
వాయిదా	20-13/16	21/-
టోస్టుబార్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను మార్చి 20.— కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	3½% పా 69½	69½
కాన్‌సోల్సు	2½% పా 72⅔	72⅝
కన్వర్షనులోను	2½% 1961 97¾	97¾
యుద్ధపత్రములు	3½ 1952 పా 98¾	98¾
ఫండింగులోన్	4% 1960/90 111⅜	111⅜
విక్టరీ బాండ్లు	4% పా 1 8⅞	108⅞
చార్టర్డుబ్యాంకి బి ఎ.అండ్ సి.	9-1/4	9-3/8
ఈస్టరన్ బ్యాంకు	పా 5/-	5/-
హాంగ్‌కాంగ్ స్యాంగేబ్యాంకు	పా 91½	92½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పా 29¾	30/-

లండను మారకము

	లండను, మార్చి 20 — కడపటిధర	నేటిధర
తంతెనూట		
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను - బ్యూరినుకు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	38.70	38 70
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్‌డమ్	7.58/7.58	7.58/7.58
,, బ్రస్సెల్సుకు	28.60/28.75	28.60/28.75
,, మిలాన్	78.75	78 75
,, బరకాకు	17.85/17.95	17.85/17.95
,, బొంబాయి (కా)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయికి (వి)	1/6 1/32	1/6-1/32

వేరుసెనగ

(రూటరు) లండను, మార్చి 20

కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
	15-2-6	15-2-6
	Quoted	Quoted
	15-2-6 ఏప్రిల్	15-2-6
	Quoted	Quoted

న్యూయార్కుడూది

న్యూయార్కు, మార్చి 20 —

	కడపటిధర	నేటిధర
మే	10.48	10.62
జూలై ,,	10.27	10.40
సుగ్గరకము హాజరు	10.73½	10.87½

(నామకము)

అవిసెనూనె

లండను, మార్చి 20

	కడపటిధర	నేటిధర
పోట్టుతీసినది లండన్-హండ్రెడ్ వైటు అవిశనూనె	42/6	42/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, మార్చి 20 —

టన్ను,	టోరియా	కడపటి	నేటిధర
రకాసీడు	ట	15 15 0	మార్చి-ఏప్రిల్ 15-15-0
		Quoted	Quoted
అముదపుగింజలు బొంబాయి టన్ను		పా॥ 20-2-6	మార్చి-ఏప్రిల్ 20-2-6
		Quoted	Quoted
త్రుట్టిగింజలు			
ఉత్తిష్టు నల్లనివి		8-11-8	మార్చి-ఏప్రిల్ 8 8 9
		Quoted	Quoted

కొలంబో రబ్బరు

కొలంబో, మార్చి 20:—

నేటి మధ్యాహ్నం 2-15 గం. రబ్బరుపెల ఈవిధముగా నుండెను. వాపా 54¼ క్రేప్ 54 సెంట్లు నిన్నటి ముగింపుధర వాపా 53¾ క్రేప్ 54 సెంట్లు. (నామకము)

సింహళపు పంటలు

కొబ్బెర కొబ్బరి 1-కి రూ. 40/50
కొబ్బెరనూనె. (యఫ్. ఓ. బి. టన్ను 1 కి) రూ. 250/00 (ధరలు జరిగెను) (అ. ప్రె.)

బొంబాయిపంటలు

బొంబాయి, మార్చి 20:—

గోధుమలు	(మే)	రూ. 4-1 0
అరిశెగింజలు	(మే)	6-15 3
వేరుసెనగలు	(మే)	38-8-6

(అ. ప్రె)

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 20:—

వారమరలనరలు నిలుకడతో నుండెను. కాని గిరాకి లేనందున వ్యాపారము చాలా చక్కవగా జరిగెను. తేయాకులు మందముగా నుండెను. స్టాక్యులేటివు యిష్యాలు నిలుకడతో నుండెను. రబ్బరు ఆర్డినరీ ధర మరింత పెరిగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మార్పులేక నిలుకడతో నుండెను. సత్యనారాయణ పూజకుగాను స్టాక్ ఎక్స్ఛేంజి మధ్యాహ్నము 2 గంటలకు మూయబడెను.

బొంబయిషేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 20.—

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారం కొంత స్థిరముగానుండి ధరలు గిరాకివల్ల పెరిగెను. జి. పి. నిలుకడతో నుండెను.

మారకము

లండ్రాద్వారా (తయారు)	పి 1/5-31/32
డిమాండు బ్యాంకిబిల్లు	పి 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	888

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 1¼%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 20:—

వెండి 100 తులములకు	తయారు	57 5 0
మొదటి వాయిదా (డ్యూటితో)		57 5-0
రెండవ వాయిదా	,,	57-9-0
టంకశాల బంగారు తయారు తు 1-కి		42 8-0
మొదటి వాయిదా (డ్యూటీతో)		42-8-6
రెండవ వాయిదా	,,	42-10-0
పసరను	1-కి	27-8-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 20:—

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:— రూ. అ. పై

ప్రోచ్	ఏప్రిల్-మే	(1940)	249 0-0
,,	జూలై-ఆగస్టు		259 12 0
ఉమ్రా	మే	,,	226-8-0
,,	జూలై	,,	231-0-0
కంగాల్	మే	,,	191-8-0
,,	జూలై	,,	193-0-0
ప్రోచ్	(ఏప్రిల్-మే)	అత్యధికధర	259-12-0
,,		అత్యల్పధర	254-0-0

వేరుసెనగలు

చెన్నపురి, మార్చి 21 —

కోరమాండల్ మెషీన్ పప్పు ఫ్రెంచి ఆఫీసు లిమిటెడ్ క్రొత్తది మెషీన్	31-0-0	31-11-0
గ్రామఫోనుగోలు	31-4-0	31-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు కలది 1-కి) పాండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు	రెడి 65-8-0	66-0-0
ఎప్పుపూరు	రెడి రు. 65-8-0	66-0-0
టెంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు కలది చిల కొలంబో		78-0-0
నువ్వులనూనె (89½ పౌనులు తూకం గల డబ్బా కరంగల్ రకము)		7-8-0
ఆముదము (బిల్ డిలివరీ) ఎప్పుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు కలది		103-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మార్చి 21. —

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
ప్యూరిస్ "యస్" షుగర్ బస్తా	84-0 9
జావా రెడి	86-0-9
స్వదేశీ కృష్టల్ పంచదార	84-6-9 85 12 9
కూండీయా ఇండియన్ షుగర్	
రిఫైండు బ్రిటిష్ చక్కెర	

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 21:—

పసరను 1-కి (టోకుధర)		27-9 0
పసరను 1-కి (చిల్లరధర)		27-9 6
పింటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)		42.5 6
,, ,,	(వా)	42-8 0
గోల్డుమోహరు తులము 1-కి		41-14 0
వీసువెండి తులము 100-కి	(రెడి)	58-0-0
వెండి ,,	(వాయి)	57-5 0
వెండితులము 1-కి		0-9-9

గురిజాల బ్యాంకి కేసు తీర్పు

మొదటి 4 ముద్దాయిలకు శిక్ష

గుంటూరు, మార్చి 20:—

గుంటూరుజిల్లా అడిషనలు సెషన్సుజడ్జి యం. కరమస్తుల్లాగారు నేటి సాయంకాలము గురిజాలా బ్యాంకి మోసపుకేసులో తీర్పుచెప్పిరి. వారు ఒకటినుండి నాల్గవ ముద్దాయిలను యం. యస్. గోపన్న ఆర్. రాజేశ్వరరావు డి. పాపయ్యా యం. సీతారామరావుగార్లను శిక్షించి తతిమ 16 మంది ముద్దాయిలను నిర్దోషులని వదలివేసిరి.

మొదటి ముద్దాయి గోపన్నకు ఇండియను పీనలుకోడు సెక్షను 120 బి, 420 క్రింద మూడేండ్లు కఠినశిక్షయు రూ 1000 జరిమానా, దానిని చెల్లించనియడల, 6 నెలల కఠినశిక్షయు, ఇండియన్ కంపెనీ చట్టము 282 క్రింద నేరమునకు మరి 6 నెలలు కఠినశిక్షయు విధింపబడెను.

రెండవ ముద్దాయి రాజేశ్వరరావుకు ఐ పి. సి. సెక్షను 120 (బి) 420 క్రింద రెండేండ్ల కఠిన శిక్ష 1000 రూ జరిమానా దానిని చెల్లించనియడల 6 నెలల కఠినశిక్ష రూ విధింపబడెను. మూడవ ముద్దాయి పాపయ్యకు కూడా రెండవ ముద్దాయివలె శిక్షవిధింపబడెను. నాల్గవ ముద్దాయి సీతారామరావుకు ఐ. పి. సి, 120 (బి) 420 సెక్షనులక్రింద ఒక సంవత్సరం కఠినశిక్ష రూ 500 జరిమానా దానిని చెల్లించనియడల 4 నెలల కఠిన శిక్ష విధింపబడెను. 1 వ ముద్దాయి శిక్షను వరుసగా ఒకటి తరువాత ఒకటి అనుభవించవలెను.

సంస్కృత కళాశాల డైమండు జూబిలీ

జయపురాధీశ్వర శ్రీ విక్రమదేవవర్మ మహారాజుగారి అధ్యక్షత

డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు విజయనగరు మహారాజావారి పటమును తెరచుట

విజయనగరం, మార్చి 20:—

1940 ఏప్రిలునెల ఆరవతేదీని శ్రీ విజయనగరం మహారాజావారి సంస్కృతకళాశాల డయిమండుజూబ్లీ వుత్సవం జయపురాధీశ్వరులున్నూ, ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు అయిన శ్రీ విక్రమదేవవర్మ మహారాజుగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం వైసుఛాన్సలరు డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆ సభలో స్వర్గీయ శ్రీ విజయనగరం మహారాజావారి పటమును, వెనుక విజయనగరం మహారాజావారి కళాశాలకు ప్రిన్సిపాలుగావుండిన స్వర్గీయ కే. రామానుజాచారిగారి పటమును వెల్లడి చేస్తారు. ఈ ఉత్సవం నిమిత్తం యితర గ్రామాలనుంచి వచ్చేవారికి కళాశాలాభవనంలో భోజనము నిమిత్తము బసల నిమిత్తము యేర్పాటులు చేయబడును. అని సంస్కృత కళాశాలాధికారులు మాకు వ్రాశారు.

మద్రాసు రేడియో

(22-3-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ: మరియు 31.35 మీటర్లు) ఉదయం. 7-30 గం. శ్రీమతులు కల్పకం సోదరీలు (గాత్రం), 8-0 గం. తెలుగువార్తలు. 8-5 గం. తమిళమున వార్తలు; 8-10 గం. గ్రామఫోను రికార్డులు 8-30 గం. ఏ. జె. పాండ్యన్ ఆర్చెస్ట్రా 8-50 గం. ఆంగ్లమునవార్తలు, 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీమతులు కల్పకం సోదరీలు (గాత్రం)) 1 30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. శ్రీమతి కే. లలితా (మురళి) 2-0 గం. శ్రీ యస్. పివకపాణి (గాత్రం) 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. శ్రీ యస్. పివకపాణి (గాత్రం), 4-30 గం. యూరోపియనుసంగీతపు రికార్డులు. 5-0 గం. వాద్యసంగీతం 5-10 గం. తెలుగు వార్తలు, 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ మన్నార్గుడి రాజగోపాలపిళ్ల (గాత్రం) 6-0 ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీమతి యల్. లక్ష్మి (వీణ) 6-30 గం. శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్ (గాత్రం). 7-0 గం. ప్రపంచవార్తలవిమర్శ (తమిళము) శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ గారు 7-15 గం. జలతరంగం 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. మన్నార్గుడి రాజగోపాలపిళ్ల (గాత్రం) 8-30 గం. శ్రీమతి కే. లలితా (మురళి) 9-0 గం. ప్రపంచవార్తల విమర్శ (ఆంగ్లము) 9-15 గం. సంగీతము. 9-20 గం. ఆంగ్లమునవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్ (గాత్రం) 10-30 గం. ఆంగ్లమునవార్తలు. ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం. 4 గం. నుండి 6-5 వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. గ్రామీణుల కార్యక్రమం 6-30 నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 నుండి 10-30 వరకు యూరోపియను సంగీతం 10-30 గం. ఆంగ్లమునవార్తలు, ముగింపు.

సర్ యస్. వరదాచారిగారి తైలచిత్రము

మద్రాసు ప్రధానన్యాయమూర్తి అవిష్కరించుట

ఆంధ్రచిత్రకారునికి బహుమానము

మద్రాసు, మార్చి 21:—

నిన్నసాయంత్రము మద్రాసు హైకోర్టు సెంట్రలుహాలులో పూర్వము మద్రాసులో న్యాయమూర్తిగనుండి, ఇప్పుడు ఫెడరలు కోర్టులో న్యాయమూర్తిగ పనిచేయుచున్న గౌ॥ సర్ శ్రీనివాసవరదాచార్యులవారి తైలచిత్రమును మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి సర్ లయొనెలులీచిగారు ఆవిష్కరించిరి. కోర్టు న్యాయమూర్తులందరును, అనేకమంది న్యాయవాదులును వచ్చియుండిరి. పూర్వము న్యాయమూర్తిగానుండిన సర్ వేపారామేశంగారుకూడా వచ్చియుండిరి.

అడ్వొకేటు జెనరలు సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారు ప్రధానన్యాయమూర్తిగారిని సర్ యస్. వరదాచారిగారి తైలచిత్రమును ఆవిష్కరించవలసినదని కోరుచూ, వరదాచార్యులవారు ఫెడరలుకోర్టుకు వెళ్లినప్పుడు వారిసుగుణములు తాము చెప్పియేయుంటిమనును, వారిని గౌరవించుటకు మద్రాసు న్యాయవాదులు ఈ చిత్రమును అక్కడనుంచుటకు నిర్ధారణచేసి రనియు, అది భవిష్యత్కాలపు న్యాయవాదులకు ఉత్తేజకారణముగ నుండగలదనియు తెల్పిరి.

ప్రధాన న్యాయమూర్తిగారి ఉపన్యాసము

చిత్రము నావిష్కరించుటకు పూర్వము ప్రధానన్యాయమూర్తి సర్ లయొనెలులీచిగారు సర్ యస్. వరదాచారి వశిష్టగుణములను ప్రశంసిస్తూ వారి ఆచరణను న్యాయవాదు లనుష్ఠించిన మేలనునని పల్కిరి. ధనము, పలుకుబడిలేక, కేవలం శక్తిసామర్థ్యములచే వరదాచారిగారు న్యాయవాదిగా పైకిరాగల్గిరి. కేసు న్యాయము విషయము వారికి తెలిసినంత. మరియెవరికి తెలియదు. న్యాయమునగాని, సంగతులలోని యోగ్యతలేని కేసును వారు నిరాకరించిరి. వారు అంగీకరించిన కేసులకంటె నిరాకరించిన కేసులెక్కువని వారిని తెలిసినవారు చెప్పిరి. ఇది నమ్మదగినది. సకాలంలో కేసు చదువుటకు అవకాశమిచ్చినచో వారు అంగీకరించేవారు. ఈ పద్ధతిని ఇంకా ఎక్కువగా ఆచరించాలని నేను కోరుచున్నాను. అట్లు జరిగినచో, న్యాయపరిపాలనయందు ఇప్పుడుజరుగుచున్న ఆలస్యము జరుగదు. ఎందుకు పనికిరాని కేసునుఅంగీకరించినచో న్యాయవాది తనకుగాని, తన కక్షిదారునికిగాని మేలు చేయజాలడు. కక్షిదారుని కేసు తెలుపుట న్యాయవాది కర్తవ్యమే గాని, ఆమాట యని కోర్టుకౌలమునుగాని, కక్షిదారుని సొమ్మును గాని వృథచేయుటను అతడు ఒప్పుకొనకూడదు. అట్లుచేసినచో న్యాయమూర్తులకు అతనిమీద గౌరవము ఉండదు. న్యాయమూర్తులు మానవమాత్రులేగాబట్టి తమకు గౌరవము గలవారి విషయమున ఎక్కువశ్రద్ధ చూపిస్తారు. న్యాయమూర్తుల విశ్వాసమునుపొందుట ముఖ్యమని గమనించవలెను. ఆలాంటిసమ్మకమును సర్ యస్. వరదాచారిగారు పొందియుండిరి. ఇప్పుడు కేసులపట్టీలో అనేక కేసులు దాఖలుచేయకుండిన బాగుండెడిది. ముఖ్యముగా పర్సియో రాయి దరఖాస్తులు ఇటీవల ఎక్కువగానున్నవి. వీటిని సంఖ్య బట్టిచూస్తే చట్టసంస్థలు, ఎన్నిక కమిషనరులు తమవిధిని నిర్వర్తించడంలేదు. ఇప్పుడిది తెలియనివారు లని పించును. యథార్థమున అదికాదనుకోండి ఈలాంటి కేసులలో అనేకములందు సర్ యస్. వరదాచారిగారు సలహాయిచ్చి యుండినచో, అది బాధలు అయి ఉండేవికావు. ఈసంగతి తెలుపుట వారియొక్క గొప్ప దృష్టాంతమును న్యాయవాదులు గమనించి, విస్తారముగా అనుసరిస్తారని కోరుటకే. ఈసోమవారమున ఈకోర్టులో 3263 సివిలు రివిజను పిటిషనులు, 2490 రెండవ అప్పీళ్లు నిలిచియుండినవి. వీటితో ఎక్కువ భాగం పత్తాలేనివని అనుభవముబట్టి చెప్పవచ్చును. న్యాయవాదవృత్తి గురించి మనము గర్వపడినా, కొంతమంది నిర్భాగ్యశాలైఖరిని గమనింపకుండుట అన్ని వృత్తులలోను గౌరవమైన ఈవృత్తికి అపకృతిచేసినవారమగుదుము. సర్ వరదాచారిగారు 1934 లో న్యాయమూర్తియైన తర్వాతకూడ న్యాయవాదులకక్షిదారులవిశ్వాసమును పూర్తిగా పొందిరి. వారిని ఫెడరలు కోర్టుకు నియమించుట ఈ కోర్టుకు సష్టము, కాని అందు పల్లవారి న్యాయసేవ పోడిగింపబడును. ఇప్పుడు ఫెడరలుకోర్టు కేవలం రాజ్యాంగ చట్ట సమస్యలనే పరిష్కరించును కాని, త్వరలో అది ఇండియాలో అన్ని కేసులకు అపీలు కోర్టుగా కొనల దనిపించుదున్నది. అప్పుడు అక్కడ సర్ యస్. వరదాచారిగారుండుట చాలాసంతోషముగానుండును. ఆయన తన అభిప్రాయములను అదురు బెదురు లేక, తెలిపేరు, ఎవరిని గురించి చెప్పుమాట చెప్పేవారుగారు. ఆయన నాకు చాలా నచ్చినారు. మీకు చాలా నచ్చినారు. న్యాయవాది, న్యాయమూర్తి సాంప్రదాయములను ఇంత గొప్పగా నిలబెట్టినవారి చిత్రమును నేను సంతోషముతో ఆవిష్కరిస్తున్నాను, అని ప్రధాన న్యాయమూర్తిగారు పలికిరి, ఆవిష్కరణోత్సవము జరిపిరి.

చిత్రకారునికి బహుమానము

అందరును చిత్రకారునకు, అసలు మూర్తికిగల గొప్ప సామ్యమును గమనించి ప్రశంసించిరి. ఈ చిత్రమును రచించినవారు చేమకూర సత్యనారాయణగారు, విఖ్యాత ఆంధ్రకారుడు. వారికి వెండికాస్కెటును న్యాయవాద సంఘము తరఫున ప్రధానన్యాయమూర్తి సర్ లయొనెలులీచిగారు బహుమానిస్తు, చిత్రము అసలు మూర్తిని అతి చక్కగా పోలియున్నదని ప్రశంసించిరి.

గవర్నమెంటు ప్లీడరు బి. సీతారామారావుగారి వందనార్పణతో కార్యక్రమము ముగిసినది.

భద్రాచలంలో శ్రీరామనవమి ఉత్సవములు

యాత్రికులకు హెచ్చరిక

భద్రాచలంలో జరుగు శ్రీరామనవమి ఉత్సవము 16-4-40 తేదికి చెల్లుయాత్రికులందరకు తెలియజేయడమేమనగా, వారు టికాలు వేయించుకొనవలయును. అందుకుగాను ప్రతి ఆసు పత్రిలోను టికాలు ఉచితముగా వేయుటకు యేర్పాట్లు చేయడమైనది. అని గోదావరి ఏజెన్సీ జిల్లా బోర్డు అధ్యక్షులగు హెచ్. సి. ఎం. మెక్లౌలిన్ గారు తెలుపుచున్నారు.

శ్రీరామకృష్ణ జాతీయబాలికాపాఠశాల

పై పాఠశాల వార్షికదినోత్సవ సభ ద్వితీయ వార్షికోత్సవ పండర్భమున పాఠశాల బాలికలు రేపు 21 వ తేదీ సాయం 6 గం. గోకలే హాలులో సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు అడ్వొకేటు జనరలుగారి సమక్షమునను ఆదరణక్రింద నూ 'సత్యవాన్ సావిత్రి' నాటకమున కొన్ని రంగములు తమిళమున ప్రదర్శింతురు.

మదరాసు పరిశ్రమల సంఘ కార్యదర్శి పర్యటనం

మదరాసు పరిశ్రమల సంఘ కార్యదర్శి యీ క్రింది కార్యక్రమ మనుసరించి పర్యటన మొనర్తురు. అనంతపూరు మార్చి 21, కర్నూలు మార్చి 22, బళ్లారి ఆదోని-మార్చి 23.

హిందీ పరీక్ష ఫలితాలు

హిందీ ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు మార్చి 23 వ తేదీ శనివారము ప్రచురింపబడును.

హనుమారెడ్డిగారి రాక

రాత్రి గ్రాండుట్రంకు ఎక్స్ ప్రెస్సు ట్రైయిన్‌లో శ్రీ గండవరపు హనుమారెడ్డిగారు మదరాసు రా॥ వ్యవసాయదారులసంఘ కార్యదర్శిగారు విచ్చేసిరి.

మద్రాసు సొల్టు రివిన్యూ కలెక్టరుగారితో ఉప్పుజేసికొని జీవించేవారి కుండుకుంటూవున్న కష్టములను గురించి మాట్లాడెదరు.

కోయంబత్తూరు మునిసిపల్ హైస్కూలు వార్షికోత్సవము

కోయంబత్తూరు, మార్చి 18:—

కోయంబత్తూరు మునిసిపల్ హైస్కూలు ద్వితీయ వార్షిక దినోత్సవము బహుమతుల ప్రదానోత్సవము, ఆడిషనలు జిల్లాజడ్జి రా॥ సా॥ సి. సత్యనారాయణచౌదురీగారి అధ్యక్షతను మార్చి 17 వ తేదీని జరిగెను. (ఒ. వి.)

జయకరుగారికి క్రొత్తఉద్యోగం

బొంబాయి, మార్చి 21:—

ఆనరబుల్ ఎం. ఆర్. జయకరుగారికి రాజకీయ కార్యనిర్వాహకోద్యోగమేదో యివ్వనలచి, సిద్ధంగా నుండవలదని ప్రస్తావించుగారు వారికి తెలియజేసరని బొంబాయి క్రానికలు లండను విలేఖరి దెల్పుచున్నాడు.

జయకరుగారు ప్రస్తుతం ప్రీవీకౌన్సిలు సభ్యులుగ నున్నారు. అది తప్పించుటను గూర్చి లండను—ఢిల్లీలమధ్య ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవి. క్రొత్త ఉద్యోగం లండనులోనో యితరచోటనో తెలియదు. (అ. ప్రె.)

స్థానికవార్తలు

శ్రీ సమర్థ సంప్రదాయ భజనసభ:—పై సభ యాజమాన్యమున మదరాసు గోవిందప్పనాయుని వీధిలోనుండు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానపు సత్రములో 1940 సం॥రం మార్చి నెల 22 తేది శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ జి. యస్. బాలసుబ్రహ్మణ్యం (బి. ఏ. హానర్సు) సంగీతము, పరుసూరు. ముత్తుస్వామి అయ్యర్ పిడిల్, కిన్నయం వెంకట్రామయ్యర్ మృదంగము, మదరాసు వేణు నాయకర్ కంజీర ప్రదర్శించెదరు.

మదరాసు ఆర్యసమాజము:—పై సమాజము కార్యదర్శిగానుండిన పండిత కే. జ్ఞానిగారు మదరాసు వదలి బర్మాకు ఉత్తర ఇండియాకు జెస్టులవలన వారిస్థానే శ్రీ ఇంద్రసేనుగారు కార్యదర్శిగా నియమింపబడిరి.

మదరాసునందు ఆరోగ్యము:—మార్చి 16-వ తేదీతో అంతమైనవారములో చెన్నపురియందు సంవత్సరము సగటున వెయ్యింటికి 29.9 చావులు సంభవించెను. అంతకుముందువారములో 29 3 మరణములు సంభవించెను. నిరుడు యిదేవారమున 47.8 చావులు సంభవించియుండెను.

మదరాసుఓటరుజాబితాలు తెలుగులో ప్రకటన

వలదని మేయరు, అవసరమని కమిషనరు

మదరాసు, మార్చి 2 :—

మదరాసు నగరమందు తెలుగువారి జనసంఖ్య అధికముగ నున్నందున ఓటరుల జాబితాలు తెలుగులో ప్రకటింప గోరుచు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘమువారు తీర్మానించగా, కార్పొరేషను కౌన్సిలువారు ఆ సూచన నంగీకరించుచు తీర్మానించియుండిరి.

ఈ తీర్మానమును ప్రభుత్వమువారికి పంపుచు, సూచన నిర్హేతుకమైనదికాదని కమిషనరుశిఫారసు చేసినట్లును, "సహేతుకమయినదిగా కనబడగు" అని మేయరు సత్యమూర్తిగారు వ్రాసినట్లు తెలియుచున్నది. ప్రభుత్వంవారి ఉత్తరువులకై అందరు ఎదురు చూచుచున్నారు.

కార్పొరేషనులో 45 డివిజనులకు ఆగస్టు సెప్టెంబరు మాసములలో ఎన్నికలు జరుగనున్నవి. ఇప్పుడు జాబితాలు తెలుగులో ముద్రించుటకు వ్యయధికమైనదను కారణమున మానివేయుదురేమో! (ఒ. వి.)

వారవారమునకు
యెదుగుచున్నది

Allenburys
FOODS FOR INFANTS
F10. i. 39

వారవారమునకు క్రమేపి శిశువులు తూకమునందు పెరుగుచుండవలెను. తల్లిపాలతో సరిపోలునట్లు శాస్త్రీయముగా తయారు చేయబడుటచే పసిబిడ్డలు అభివృద్ధిగ పెరుగుటకు అలెన్ బరీస్ ఆహారములు తోడ్పడును. సహజసిద్ధమైన పోషణ లేనప్పుడు బిడ్డలకు నొప్పగవలసినది అలెన్ బరీస్!

కూపన్
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇవ్వకొప్పరేటు కాబడినది.)
క్లయివ్ స్ట్రీటు, కలకత్తా.
శ్రీమతి.....
.....
చార్జీ లేకుండా. అలెన్ అండ్ హాన్‌బరీస్ శిశు పోషణ పుస్తకమును సంతోషముగ తీసికొనెదను.

రాంఘరు కాంగ్రెసులో
మహాత్ముని ఉపన్యాసం

ఆంధ్రపత్రిక

1940 సం॥ మార్చి 21 తేది గురువారము

ఫ్రెంచిమంత్రివర్గ
పునర్నిర్మాణం

ప్రాచ్య విజ్ఞాన సముద్ధరణ మార్గములు

పండిత మదనమోహనుని సూచనలు

అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన మహాసభలో ప్రసంగము

భారతవిజ్ఞానమును ప్రపంచమంతట వ్యాపింపజేయవలసిన ఆవశ్యకత

(మా ప్రత్యేక విలేఖరి)

తిరుపతి, మార్చి 21:—

అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన పరిషత్ పదవ సమావేశమునకు అన్నివేర్పాటులును ముగిసినవి. తిరుపతి సామాన్యముగ యాత్రాక్షేత్రమైనను, భారతదేశమందలి అన్నిప్రాంతములనుండి ప్రతినిధుల రాకలతో పట్టణము నూతనశోభ ఉత్సాహకాంతులతో వెలుస్తూరు చున్నది. ఇంతవరకు 250 మంది ప్రతినిధులు భారతీయులు, ఐరోపీయులు, పార్సీలు, మహమ్మదీయులు వచ్చియుండిరి. పరిమితమైన సౌకర్యములు సన్మానసంపూర్ణములు గావించిరి. నేడుమధ్యాహ్నము మూడు గంటలకు సభాప్రారంభము కానున్నది. మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యాయులు పథను ప్రారంభింతురు. ఉపన్యాసముల అవతరణము తీర్మానములు గావింపబడును. 21 వ తేదీవరకు తెరపి లేని కార్యక్రమము, ఉపన్యాసములు, ఏర్పరుపబడి యున్నవి.

శ్రీ రామలింగ చెట్టియారు స్వాగతోపన్యాసము

టి.ఎ. రామలింగ చెట్టియారు గారు తమ స్వాగతోపన్యాసమునం గిటుల తెలిపిరి:—

ఈ సమావేశమునకు విచ్చేసిన ఎల్లరకు స్వాగతమొసంగుటకు సంతసించుచున్నాను. మేము గావించిన ఏర్పాటులందు పెక్కులోటు లుండవచ్చును. వాటిని మన్నించి మమ్ముల క్షమింపప్రార్థించుచున్నాను. భారతదేశమందలి రమ్యతర ప్రాంతములలో మహాస్తరనగరమునం దితిరుపతి క్షేత్రము వెలయుచున్నది. ఉత్తరమున కాశీ, దక్షిణమున రామేశ్వరములవలెనే పాపక్షేత్రముగ నెంచబడి ఈ తిరుపతి వెంకటేశ్వరుడు గూడా ఉత్తరాదివారిచే బాలాజీయనియు దక్షిణాదివారిచే వెంకటేశ్వరుడని పిలువబడుచున్నాడు. భారతదేశమందలి అన్నిప్రాంతముల నుండి స్వామికి మ్రొక్కుబడులు చెల్లించుకొనుటకు వేలకువేలు యాత్రికులు వచ్చుచుండుటచే ఇది యావద్భారత ప్రఖ్యాతి గాంచిన మహాక్షేత్రమగుటచే ఈ పరిషత్ ఇచ్చట జరుపనిశ్చయించితిమి.

ప్రస్తుతము తిరుపతిలో వైష్ణవ వైదికులగు ప్రార్థనలు జరుపబడుచున్నవి, పూర్వపు ఆళ్వారులు, నయనారులు వెంకటేశ్వరుని శివకేశవుల స్వరూపముగ సంకీర్తన చేసియున్నారు. రామానుజుని కాలము నాటిదనుక ఈ శివ వైష్ణవ తగవు రాలేదు. అరుణగిరినాథర్ అను నొక భక్తుడు దేవుని సుబ్రహ్మణ్యేశ్వరునిగనూడా గీర్తించెను. ఇప్పటివరకు చాలవరకు దక్షిణాదిదేవాలయములందు, శివకేశవుల పట్టింపు యుండకూడెనిదిగాను, శైవులు అద్వైతులు, విశిష్టాద్వైతులు ఎల్లగు ఈదేవునికి మ్రొక్కుబడుల చెల్లించుకొందురు. క్రీస్తుశకము ముందర తొండమాన్ అను భక్తునికి స్వయంభువ మూర్తియగు వెంకటేశ్వరుడు ప్రత్యక్షమైనట్లును ఆతనికాయనకు దేవళము నిర్మించినటులును ఆపైవది ప్రబలచే హెచ్చుగ కలుపబడి ప్రఖ్యాతిలో నిలువచ్చెను.

ఇచ్చటకు దగ్గరలో 'జంద్రగుహల్' అను రమ్యమగుప్రదేశము చూడదగినది. ఇచ్చటనే బ్రిటిషువర్తలకు చంద్రగిరిరాజు మద్రాసుతో వర్తకముచేసుకొనుటకు, నివసించుటకు అనుమతి నిచ్చియుండెను.

ఇచటనుండి 20 మైళ్లదూరమున కాళహస్తిలో వాయులింగముగలదు. ఇచ్చట ఒకరాజు గుండెడివాడు. తిరుపతి ఏకాగ్రాజ్యాధిపతికి కేంద్రస్థానము గాలేదు. కాళహస్తి కాళ్వేటినగరము వెంకటగిరి రాజుల పలుకుబడి అధికారములలో హెచ్చుగ ఈ ప్రాంతము ఉండియున్నది.

పునాది

సంస్కృతాంధ్రభాషాక్షేత్రమైన మద్రాసు ప్రభుత్వమునందు ఆరేండ్లు ఆచిచ్చిన్నముగ ప్రధాన మంత్రిత్వము సాగించిన పానగల్లు రాజాగారు తిరుపతిలో ప్రాచ్యపరిషత్ కేంద్రము నెలకొలుపనిశ్చయించుకొనెను, అతి ప్రాంతవాసియే. గత సమావేశములిట్లు 1926 లో కాన్పులలో జరుగుచుండెగా తిరుపతి దేవస్థానమువారిచే ఈ ప్రాచ్యవిజ్ఞానసంస్థ నెలకొల్పుటకు సంస్థవారి అనుమతిని కోరెను 1927 దేవస్థానము చట్టములోనికి తిరుమల తిరుపతి దేవస్థానంగాడు. తిరుపతి 1933 లో గీని పరిపాలనకు గాను ప్రత్యేక శాసనముగా గింపబడెను. దేవస్థానమునకు వచ్చురాబడిలో మిగులలో హిందూమత, వేదాంత, శాస్త్రాభివృద్ధికి భారతకళలు శిల్పమునందు బోధన మొనర్చుటకు ఒక కళాశాల నెలకొల్పుటకును, సంస్కృత భారతదేశ భాషల అభ్యాసమును, పెంపొందించుటకునూ ఇంకు ఏర్పాటుగలదు. వెంకటేశ్వరమహిమవలన్ అను రంగనాథ మొదలాయారు ప్రోత్సాహమున కె. వి. రంగస్వామి అయ్యంగారి ఉత్సాహసహాయములతోనూ డా॥ రాజా గారాక్ సీక్రమును తయారుచేసిరి. 1939 మార్చి ఏప్రిల్ మాసములలో ఇందులకు యత్నములు ప్రారంభమాయెను. ఇంతలో పాతకమిటీ కమిషనర్లు మారి క్రొత్తకమిటీ క్రొత్తకమిషనర్లు అధికారములోనికి వచ్చిరి. పరియోచ్ప్రచారము లేకపోవుటచే ఈ పరిషత్తుమగుచ్చి హెచ్చుదురభిప్రాయములు వ్యాపించియున్నవి. స్థానికముగ గూడా ఇందులకు ప్రతిఘటన యుండెను. క్రొత్తసంఘమువారు పరిస్థితులు పునః పరిశీలింప వాగోలించిరి. పరుకమిటీవారి నివేదిక ననుసరించి ఒకతీర్మానము గావించిరి. ఈతురభిప్రాయముల తొలగించుటకు దేవస్థానంతరపున కొంత పాటు పడెదను.

సంస్థ ముఖ్యోద్దేశ్యము

ముఖ్యముగ దేవళములు పరియుపస్థితమం దుండునట్లుమాది, యాత్రికులకు తగిన సౌకర్యములు చేకూర్చి, ప్రార్థనాదికముల కనుకూలముగనుంచి పరిశుభ్రముగనుండునటుల చూచుట దేవస్థానమువారి విధి. ప్రాచ్య విజ్ఞాన పరిషత్తంతి ప్రధానమైనది గాను. దేవస్థానమిది ఆక్రమించును. హిందూమతము, వేదాంతము, భారతీయకళలు, శిల్పమునందు పరిశోధనలు గావించుట కేసంస్థ నెలకొలుపబడినది. వైష్ణవ ధర్మ సంస్థాగ్రగణ్యమగు నడుపబడున్న సంస్థ వైష్ణవ ప్రాబల్యము హెచ్చుగనుండినను, ముందు ముందు దృష్టిబట్టి ఇతర విధముల పరిశోధనలు అభ్యాసములు సాగింపబడును. పాశ్చాత్యభాషలలో అనుభవజ్ఞులగు నాయకు నియమింపబడిరి. ద్వైతవేదాంతాభ్యాసకు లొకరు త్వరలో నియమింపబడుదురు. సంస్కృతి బోధనకై ఇరువురు నెలకొలుపబడలేదు. ముందుముందు ఉత్తరాది భాషలంతే అభివృద్ధి దక్షిణాది భాషలు గాంచలేదు గావున తెలుగు తమిళభాషా పరిశోధనలు నూ గావింపబడగలవు. భాషా పరిశోధన, శిల్పకళల పరిశోధన, భారతవిజ్ఞానము, కళలు, ముఖ్యముగ, హైందవవిజ్ఞాన పరిశోధన జరింగింపబడును పూర్వకాలవిగ్రహములకు సంబంధించినశాఖ నొకటిస్థాపించి కంచు విగ్రహముల తయారు చేయగల నొక స్థపతి ఏర్పాటుచేయుబడును. ఇచ్చట స్త్రీ పురుష భేదము కులభేదములేక ఎల్లరకు ప్రవేశము లందు బోధన మొనర్పబడును. ముఖ్యవసరములన్నియు తీరినమీదనే దేవస్థాన పరిపాలనకు మిగులిన ధనమునే ఇందులకు వెచ్చించుచున్నారనుటా మరవరాదు. రంగస్వామి అయ్యంగారి కృషి ఉత్సాహ శక్తులచే ఈసంస్థ ఇటుల పనిచేయుచున్నది. భవనములు సాలు అంతమునకు చాలవరకు పూర్తి గాగలవు. పాఠశాల వసతిగృహము దాదాపు పూర్తియైనది. పుస్తకముల వ్రాతప్రతులు త్వరితముగ ప్రోగు చేయబడుచున్నవి

ఆర్య ప్రాబల్యమును చాటుచూ వారే తప్ప ఎల్లరును తమక్రింద అనాగరికులు యుండవలెనని జర్మనులు చేయుశంఖారావము లొకసారి యూహింపుడు. పండితులు చెప్పవచ్చెడివి వేదవాక్యముగ పరిగణించుటవలన ముప్పుగాగలదు. గత శతాబ్దపు శబ్దశాస్త్ర భాషాశాస్త్రవేత్తలు కొందరు భాషలను తెగలనుబట్టి, ఆర్య, ద్రవిడ, ఇతర జాతులుగ విడదీసిరి. గ్రా. పెర్జియస్ గారు వారి వాదమును ఖండించిరి. ఈశిపు, బాబిలోని యా అస్సీరియా బాల్టియా దేశములందు జరిగిన పరిశోధనల ఆర్య జాతి ప్రాబల్యమును కంపితమొనర్చెను. మహెంజదారో హరప్ప శిథిల పరిశోధనలు ఆర్య నాగరికతకు అర్వాచీనము నాగరికతకు పెక్కు మడుగులు మిన్నయైయుండెనని ప్రకటితమగుచున్నది. మెడిటరేనియన్ ప్రాంతములు, పశ్చిమ ఆసియా, ఉత్తర భారతదేశములందు అంతి మహత్తర నాగరికత యుండగా ఆర్యులనువా రెచ్చటనుండి వచ్చి నాగరికతను గొనివచ్చిరనవలయునా? దక్షిణమునుండి తూర్పునుండి పశ్చిమమునకు ఈ నాగరికత వ్యాపించియుండవచ్చును. పాతచరిత్రల చూచిన, ఆర్యులు మనదేశమునకు వచ్చినవారిలో చాల ఆలస్యముగ వచ్చినవారనవలసెను. దక్షిణదేశమందు గూఢార్థపరిశోధనలు గాని, భాషాపరిశోధనలు గాని ఎంతమాత్రము జరుపబడకపోవుట విచారకరము. ఆర్యుడే బోధకుడనియు, సంస్కృతమే సర్వప్రధానభాషయనియు తెలుపుట ఇతర భాషల ప్రాధాన్యమును గుర్తింప లేదనవచును. ఈ మగ్గకొలమువరకు ఆర్య, ద్రవిడ భాషల భేదము అంతగ గానరాలేదు.

భారతదేశప్రజలు వివిధ జాతులకు చెందినవారు, కులనిర్మాణమునుబట్టి అది ఆర్యవంశానుక్రమణమనియు సంస్కృతమే వారి నాగరికతను పెల్లగించు ఏకైకశాపమ యనియు తెలుపుటకలవ చాల ముప్పు వాటిల్లి అనేకవిశేషములు వచ్చుచున్నవి. బ్రిటిష్ పాలకులు వచ్చి, పరిపాలనయందు కోర్టుసంస్థలందుసంస్కృతశాస్త్రవేత్తలు అధికారులుగ రాకయుండిన పర్యంతము సంస్కృతస్మృతుల ప్రాధాన్యము మరుగుపడియుండెను. సామాన్యజీవితాంశములలో జీవిత నియమములు స్మృతుల ననుసరించి తీర్పుల నిచ్చుట. తిరువాతనే వచ్చెను. వారికి దురుద్దేశములు నాపాదించుటలేదు. సామాన్యజీవితవ్యవహారముల ఎరుగక వారీస్మృతుల ననుసరించి తీర్పుల నిచ్చునుండురు. వర్ణాశ్రమ ధర్మానుయాయత ముగ తీర్పులు జరుగుచున్నవి. కాని ఈ చాతుర్వర్ణాశ్రమ మిప్పటి ఎప్పుడును అమలు లేదని వారు మరచి పోవుచున్నారు. సంస్కృతవేత్తలగు తమిళ గ్రంథకర్తలు, ఈ వర్ణవిభేదమును నొక్కి వ్రాయదలచి నిష్ఫలులైరి. రాజులకు సంస్కృతిభాషా వేత్తలు సలహాదారులయినపుడు స్థానిక జాతులు యజ్ఞోపవీతములు ధరించి బ్రాహ్మణుల మనియు క్షత్రియుల మనియు వైశ్యుల మనియు చెప్పకొనగొడగిరి. సంస్కృతి విధానము నవలంబించువారు త్రోసి వేయబడిరి.

అప్పుడు వెంకు కతులుగ జాతు లేర్పడును ఒకటి అష్టాదశ వర్ణములు విశ్వకర్మలు, బ్రాహ్మణులుగను నాదర్శక్షత్రియులుగనూ వానియర్లు వైశ్యులుగను చెప్పకొనుచుండిరి. ఈ తెగలయుద్యమముగ తమిళతెగలు చాల నీచముగ చూడబడి దేవళములలోనికి ప్రవేశము అరుదుగ పరుపబడెను. నాటుకోటచెట్టియార్లు కొందరు భూవైశ్యులనియు, వెల్లాలు భూవైశ్యులనియును తెలుపుకొన బయలువెడలిరి. జాతిమత భేదము లింతగాధముగ పాతుకొనినిహోవుటకు కారణములను పరిశీలించి దక్షిణ భారత విజ్ఞాన పరిశోధన జరిపి, బహుముఖాభివృద్ధికి దేశాభివృద్ధికి పాటుపడదమను ఈసమస్యలు అతిత్వరితముగ పరిశోధింపదగినవి.



అధ్యక్షోపన్యాసము

నేడు తిరుపతిలో జరిగిన దశమ అఖిల భారత ప్రాచ్యవిజ్ఞాన మహాసభలందు శ్రీ పండిత మదనమోహనమాలవ్యాగారు ఈక్రింది అధ్యక్షోపన్యాస మొసంగిరి:—

మీ పండితపరిషత్తుకు స్వయముగా వచ్చి అధ్యక్షోపన్యాసము నొసంగ జాలనందులకు చింతిల్లుచున్నాను. రావుబహదూర్ రంగస్వామి అయ్యంగారు కాశీవచ్చి ఈసభకు అధ్యక్షునిగా నుండవలసినదని నన్ను కోరినప్పుడు నాఅశక్తతను తెలిపితిని. ఈముఖ్యోన్నత పదవిని సంతృప్తికరముగా నిర్వహించు వ్యవధిగాని ఓపికగాని నాకులేదని చెప్పితిని. సర్ ఆర్.జి.భండార్కారు, డా॥ శిల్వాలెవి, డా॥ కె పి జయస్వాల్ మున్నగు మహాపండితులు అలంకరించియుండిన ఈ పీఠమును నే నలంకరించుట తగని పనియంటిని. అదిగాక కాశీనుండి తిరుపతి వచ్చుటకు పెద్దవాడను నాకు వీలుండదేమో యని భయపడితిని. కాని ఆయనన్ను బలవంతపెట్టెను. ఈ లోపుగా ఆరోగ్యము బాగుపడునేమో యని తలచితిని కాని ఆయాశ నెరవేరలేదు. శ్రీవెంకటేశ్వరుని పాదపద్మిధిపచ్చి అర్చనలు గావించి మీ చర్చలలో పాల్గొను మహాభాగ్యము నాకు కలిగియుండలేదు. కావున స్వయముగా రాజాలని నన్ను మీరు క్షమించెదరని వేడుచున్నాను. మీ సభ జయప్రదముగా జరిగి ప్రాచ్య విజ్ఞానాభ్యాసమునకు తోడ్పడుగాక యని కోరుచున్నాను ఈ సభకు నన్ను అధ్యక్షునిగా నెన్నుకొనినందులకు నే నెంతకృతజ్ఞుడనో వీరుగా చెప్ప నవసరము లేదు.

భాషలు: సంస్కృతభాష

ప్రాచ్యవిజ్ఞాన మహాసభ ఈ సంవత్సరము దక్షిణదేశమునందు, శ్రీ తిరుపతి దేవస్థానము వారి యాజమాన్యమున సమావేశమగుచున్నది. ఇంతకంటె సభికసమక్షము చేకూరుటకు యుండబోదు. ద్రావిడులకు సంస్కృతి భాషాయోమ ఋణపడియున్నది. ఈ ఋణ మెన్నటికిని తీరజాలదు. సంస్కృతి భాషయు, విజ్ఞానము మనదేశపు ఋణ చ్ఛిన్నస్థితి ద్రావిడులు దాని నిరక్షించి పోషించిరి. మధ్యయుగములలో వారణాసియందు పైతము భారతవిజ్ఞాన జ్యోతి దాక్షిణాత్య పండిత ప్రకాండలచే ప్రకాశింపజేయబడినది. దాక్షిణాత్య పండితప్రకాండుల సంపర్కము నితర ప్రాంతముల యందలి పండితులు అనేక విషయములు నేర్చుకొని వెళ్లెదరని నేను నమ్ముచున్నాను.

దేవస్థానధర్మకర్తలకు అభినందనములు

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య విజ్ఞాన పీఠమును నెలకొల్ప, దాని యాజమాన్యమున నీసభను జరపుచున్నందులకు తిరుపతి దేవస్థాన ధర్మకర్తలెంతయు నభినందనీయులై యున్నారు. పూర్వము దేవాలయములు, మఠములు, మసీదులను అరవలించుగాక యని కోరుచున్నారు. ఇట్లు చేసినచో హిందూ మహమ్మదీయ భాషావిజ్ఞానములకు ప్రోత్సాహ మెంతేని కలుగును. ప్రాచ్యవిజ్ఞానమునకును తత్వశాస్త్రమునకును, వ్యాప్తి కలుగును.

పాశ్చాత్యులతో పోట్లాటు

ఈసభ 21 సంవత్సరములక్రిందట పూనాలో స్థాపింపబడెను. కావున యీస్వల్పకాలములో విజ్ఞానమునకు గలిగిన అభివృద్ధిని సింహావలోకనము గావించుట సముచితముగాదు. ఈ సభ ప్రారంభింపబడక పూర్వము ప్రాచ్యవిజ్ఞానము పరిశోధన సంపూర్ణముగా పాశ్చాత్య దేశములవారి చేతనే సాగింపబడుచుండెను. వారు తెలిపిన పద్ధతుల ప్రకారము మనదేశమునందలి కొలది సంస్కృత పండితులు పరిశోధనము సాగించుచుండిరి. (ఇండియన్ ఆంటిక్వేరీ—ఎపిగ్రాఫియా ఇండికా అను పత్రికలుండెనుట నిజమే. కాని యివి భారతీయులు కాని వారి సంపాదకత్వమున నడుపబడుచుండెను. ప్రాచ్యవిజ్ఞాన మహాసభ స్థాపింపబడిన తరువాత స్థితిగతులు చాల మారినవి. భారతదేశమునందలి విశ్వవిద్యాలయములలోను, పరిశోధనా స్థలములోను జరుగుచున్న పని చాల ఉత్తమముగానున్నది. ఉత్తమ పత్రికల సంఖ్య దినదిన ప్రవర్ధమాన మగుచున్నది. వానిలో ప్రకటింపబడు వ్యాసములవలన విదేశీయ పత్రికలలో లేని అనేక క్రొత్త విషయములు బయటబడుచున్నవి. ఈ విధముగా భారతదేశము తిరిగి భారత విజ్ఞాన పతనమునకును, పరిశోధనమునకును కేంద్రస్థల మగుచున్నది.

విదేశీయుల నాకర్షింపవలెను

ఇప్పటివరకు జరిగిన అభివృద్ధితో మనము సంతృప్తిచెందరాదు. భారతదేశము ప్రాచ్యవిజ్ఞానమునకు కేంద్రమగుట మాత్రమే గాక నలంద, విక్రమశిలగోజులలో దశదశలనుండియు పండితులు మనదేశమున కాకర్షింపబడినట్లు యిప్పుడుగూడ మనము చేయవలెను. ఇందుకుతగిన బాండిత్యము గాని, ఖ్యాతి గాని మనపండితులకు లేదని అంగీకరింపక తప్పదు. కాని మనవంతరము తీవ్రముగా ప్రయత్నించితిమేని మనస్థితిమను నెరవేరునటు నిశ్చయము.

పరిశోధనవిషయమై సూచన

పరిశోధనకు చాలద్రవ్యము కావలసియున్నది. దేశదేశములనుండి విద్యార్థుల నాకర్షించు విజ్ఞాన కేంద్రములను మనము నెలకొల్పవలసినచో మనము మహాప్రయత్నము గావింపదగియున్నది. ప్రతి విశ్వవిద్యాలయమునందును లేక పరిశోధనాగారమునందును అన్ని ప్రాచ్యవిజ్ఞాన విభాగములను నూరిచి పరిశోధనజరుపుటకు వీలుగాదు, ప్రయోజనకరమును గాదు. ఒక్కొక్క ప్రదేశములో నొక్కొక్క విషయమై పరిశోధన జరుగవలను. కొన్ని ప్రాత లిఖితగ్రంథములను సేకరించి, వానిలో ముఖ్యమైనవానిని ప్రకటింపవలెను. మన గ్రంథ భాండాగారములలోను, అఖిల పుస్తకభాండాగారములలో నింకను ప్రచురింపబడకుండ నున్నవానిలో ముఖ్యమైన వానినైనను ప్రచురించినచో ప్రాచ్య విజ్ఞానము విషయమై యనేకవిషయములు తెలియగలవని ఈ సందర్భమున చెప్పదగియున్నది. కొన్ని కేంద్రములు ఇస్లాము విజ్ఞానములో పరిశోధన చేయదమను, కొన్ని ప్రాచీనభారత ఇరానుదేశాల విజ్ఞానము విషయమై పరిశోధనలు చేయవచ్చును. కొన్ని స్థలములలో వాఙ్మయము, కొన్ని స్థలములలో తత్వశాస్త్రము, కొన్నింటిలో ప్రాచీన చరిత్ర, నాణెములు పూర్వ వస్తువులపై పరిశోధన జరుగదమను. విశ్వవిద్యాలయములు యం. ఏ. తరగతులలో ఈ విషయముల నన్నిటిని చెప్పరాదని నేనటంలేదు. చెప్పవలెను. కాని విభిన్నశాఖలలో పారంగతులనుచేయుటకు కొన్ని కేంద్రములలో మాత్రమే చెప్ప వీలగును.

గ్రంథభాండాగారము

వివిధవిజ్ఞానకేంద్రములలో నిప్పటికంటె పెద్ద గ్రంథ భాండాగారములను మన పేర్పరుపవలెను. మన దేశములో

(6 వ పేజి చూడుము)

రాంఘరు కాంగ్రెసు విషయ నిర్ణయ సభాదృశ్యములు



మౌలానా అబుల్ కలాం అజదుగారు, అధ్యక్షులు విషయ నిర్ణయసభలో ఉపన్యసించుట.



సభా ప్రారంభమున "వందేమాతరం" పాడుచున్నపుడు నాయకులు వేదికపై భక్తితో నిలుచుట



కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు, నాయకులు విషయనిర్ణయసభా వేదికపై కూర్చొయున్నారు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras